"SHOPPING GUIDE"
"హైదరాబాద్ బజార్"
in
ANDHRA PATRIKA
ON EVERY WEDNESDAY
Best Media for Local Traders within their Economical Budget

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసమాచారాలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శనివారం — 29-5-1982 — సంపుటం: 69 — సంచిక: 57 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

తక్షణం ప్రభుత్వం బర్తరఫ్‌కు 'తెలుగుదేశం' మహాసభ డిమాండ్

తిరుపతి, మే 28:

మా ఆక్రమణల కుంభకోణాన్ని వ్యవస్థీకరణమే ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని "తెలుగుదేశం" రాష్ట్ర మహాసభ ఒక తీర్మానం ద్వారా కోరింది. ఈ కుంభకోణంలో ఇరుక్కున్న కొందరు మంత్రులపై ధర్యాప్తుకు ప్రభుత్వం నిరాకరించినందువలన భంగం కలుగవచ్చని హెచ్చరించింది.

"తెలుగుదేశం" పార్టీ అధికారానికి వచ్చే స్వాతంత్ర్యం వచ్చినవన్నట్లుంచి పార్టీలోను ప్రభుత్వంలోను పదవులను అమ్మకానికి చేసుకుని బోలెడు సంపదను సమకూర్చుకున్న రాజకీయవేత్తల అస్తిపాస్తుల గురించి దర్యాప్తు చేయడం తొలి చర్యగా తీసుకుంటుందని పార్టీ వ్యవస్థాపకుడు శ్రీ ఎన్. టి. రామారావు ప్రకటించారు.

పార్టీ రజత మహోత్సవం ముగింపులో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రయోజనాలను ఇం. కాం. నాయకులు కేంద్రానికి తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఈ పరిస్థితి కొనసాగడానికి వీలు లేదన్నారు.

శాసనసభ సభ్యత్వం నుంచి విరమణచేసిన వారికి మంజూరు చేసిన పింఛను రద్దుచేయాలని తమ పార్టీ కోరుతోందన్నారు. యువకులు పార్టీ పనులలో పిమగ్నులవాలని కోరారు.

అంతకుముందు పట్టణంలో పెద్ద ఊరేగింపు జరిగింది.

రాయలసీమ ప్రజల మంచినీటి అవసరాలు తీర్చడంపట రాష్ట్ర ప్రభుత్వానికి శ్రద్ధలేదని తెలుగు దేశం అధ్యక్షులు శ్రీ ఎన్. టి. రామారావు ఆరోపించారు.

తుంగభద్ర, సోమశిల ప్రాజక్టులు ఉన్నప్పటికీ రాయలసీమ ప్రజలు నీటి కోసం కటకట పడటం దురదృష్టకరమని నిలేశరులు సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో జరిగే అవకతవకలను ఆయన తీవ్రంగా విమర్శించారు. బస్సు ఛార్జీలు పెరిగినా బస్సు ప్రయాణీకులు పరకం అసౌకర్యంచక తప్పడంలేదని పెరిగిన ఛార్జీలకు తగినట్లుగా ప్రయాణీకులకు సౌకర్యాలు పెరుగుతున్నాయా అని ఆయన ప్రశ్నించారు. పొరుగు రాష్ట్రమైన తమిళనాడుతో పోలిస్తే మన ఆర్. టి. సి. బస్సు ఛార్జీలు ఎక్కువ. అది కల్పించే సౌకర్యాలు తక్కువ అని ఆయన అన్నారు.

మంత్రులు చేసే ప్రకటనలకు చేతలకు పొంతన లేకుండా పోతోందని ఆయన అన్నారు. ఉదాహరణకు రాష్ట్రంలో విద్యుత్ తగినంతగా సరఫరా అవుతోందని విద్యుత్ శాఖమంత్రి అంటున్నారని, అయితే వినియోగదారులకు మాత్రం విద్యుత్ కొరత తప్పడం లేదని ఆయన అన్నారు.

దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) విధానాలకు అలవాటుపుట్టారని శ్రీ రామారావు ఆరోపించారు.

తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ ఎన్. టి. ఆర్. తమ పార్టీ రెండవ సదస్సులో ప్రసంగించడానికి ఇక్కడికి రాగా విమానాశ్రయంలో ఆయనకు ఆహ్వాన సంమార్యులు శ్రీ ఎన్. వి. వీరరాఘవులు, డా. రామసీత, శ్రీ వసంత నాగేశ్వరరావు, ఇతరులు స్వాగతం చెప్పారు. ఆయనకు స్వాగతం ఇవ్వడానికి సుమారు 2000 మంది పురుషులు, స్త్రీలు విమానాశ్రయానికి వచ్చారు.

తరువాత శ్రీ రామారావు, వారి కుటుంబ సభ్యులు, పార్టీ నాయకుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు, శ్రీ జి. రత్నయ్య (ఎం. ఎల్. ఎ) తో కలసి వెళ్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకున్నారు.

అంతకుముందు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, స్వాతంత్ర్యం వచ్చి 35 సంవత్సరాలయినా ప్రజలకు, అందునా రాయలసీమ ప్రజలకు కనీసావసరమైన మంచినీటిని కూడా ప్రభుత్వం సమకూర్చలేకపోయిందని ఆయన విమర్శించారు, అధికారంకోసం రాష్ట్రంలోని కాంగ్రెసు (ఐ)నాయకులు తమ ఆత్మలను, రాష్ట్ర సంప్రదాయాలను అమ్మేశారని ఆయన అన్నారు. ఆంధ్రప్రజలు తెలివైనవారుగా ఎందుకుప్రవర్తించాలనిప్రశ్నించారు. మనస్వాయత్తమైన కోర్కెలు, హక్కులు సాధించుకోడానికి మనకు హక్కు ఉందన్నారు. తమ స్వప్రయోజనాలు సాధించుకోడానికి ఇం. కాం. నాయకులు ప్రజాస్వామ్యాన్ని వీధిలో పడికేశారని ఆయన తమ విచారం వెల్లడించారు.

ఈ సమావేశంలో పలుగు తీర్మానాలను ఆమోదించారు. రాష్ట్రంలోని కేంద్ర రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలన్నింటిలో అధికారభాషగా తెలుగే వాడాలని ఒక తీర్మానంలో కోరారు.

ఎవరూ ఒక పార్టీనుంచి మరో పార్టీలోకి మారరాదని, అలా ఎవరైనా చేరదలిస్తే తమ పదవులు అన్నింటినీ పార్టీలో ఐదుకోలాలని మరో తీర్మానంలో కోరారు.

నిత్యావసర వస్తువులు సామాన్యుడికి అందే విధంగా పంపిణీ కావాలని, భూముల దురాక్రమణను తెలుగుదేశం వ్యతిరేకిస్తుందని మరో రెండు తీర్మానాలు చేశారు.

కార్యకర్తల సమావేశం జరిగిన త్యాగరాయ మండపం వద్ద జనం తొక్కిసలాట ఎక్కువయింది. సమావేశానికి ఏర్పాట్లు చేయడంలో ఏర్పాటుకులు పూర్తిగా విఫలురైనారు.

రాజకీయ పార్టీల వైఖరి: షకీధర్ విమర్శ

షిల్లాంగ్, మే 28:

ఎన్నికలు జరపడంలోనే కాకుండా కావలసినప్పుడు పోలీసులను, సైనికులను కూడా తెప్పించుకొనే ప్రత్యేకమైన హక్కు ఎన్నికల సంఘానికి ఉందని, ఈ విషయంలో ఏ విధమైన ప్రమేయం కల్పించుకున్నా దేశంలో విప్రజాస్వామ్య పరిరక్షణకే ముప్పు వాటిల్లుతుందని ఎన్నికల సంఘం ప్రధానాధికారి శ్రీ ఎస్. ఎల్. షకీధర్ ఇక్కడ ఎన్నికల అధికార్ల అఖిల భారత సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ అన్నారు.

ఎన్నికల సంఘంపై రాజకీయపార్టీలకు నిరి అయిన అవగాహనలేదని, వారు రంగులు మారుస్తూ కమీషన్ పని కష్టంచేస్తూ ఉంటారని, ఇది దేశానికి మంచిదికాదని ఆయన చెప్పారు.

ఎన్నికలలో ఏపార్టీకైనా అన్యాయం జరిగితే వారు సుప్రీంకోర్టుకు వెళ్ళే హక్కు ఉంది. కాని కేంద్ర, రాష్ట్ర మంత్రులు ఎన్నికల సంఘం గౌరవాన్ని అవమతిత్తపాలుచేసే ప్రకటనలు మాత్రం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టులేఅని ఆయన హెచ్చరించారు.

శాంతి భద్రతలను కాపాడటంలో వాస్తవిక విషయాలను ఎన్నికల సంఘం విన్నవించి నిర్ణయం తీసుకోదని, కాని ఎన్నికల సంఘానికి ఉండే స్వతంత్ర ప్రతిపత్తికి భంగం వాటిల్లి, ఆ సంస్థను ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా తయారుచేసే ప్రయత్నాలు మాత్రం దేశాభద్ర మూలకంగా ఉంటాయని ఆయన ఉద్ఘోషించారు.

ఎన్నికలకు విలువలే తమ అభ్యర్థులను ఎన్నికల సంఘం ఎక్కడ అర్హత లేనివారిగా చేస్తుందేమోనని కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్డినెన్సులు జారీ చేయటాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.

1979లో తయారుచేసిన ఓటర్ల జాబితా ఇకముందు ప్రమాణాధారంగా ఉంటుందని, 21 సంవత్సరాలు తన్నిన ఏ వ్యక్తి అయినా జాబితాలో తన పేరు లేకపోతే రిజిస్టరు చేసుకోవలసిన బాధ్యత ఆ వ్యక్తిపైనే ఆధారపడి ఉంటుందని ఆయన తెలియజేశారు.

ప్రపంచంలో భారతదేశం ఎన్నికల విధానం ప్రముఖ స్థానం ఆక్రమించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఇచ్చిన ప్రోత్సాహమే కారణమని, ఆమె ఎన్నికల సంఘం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన సహాయం అందించబట్టే ఎన్నికల సంఘం అభ్యుదయాన్ని సాధించగలిగిందని శ్రీ షకీధర్, ప్రధానిని అభినందించారు.

గౌహతి మే 28:

అస్సాం విద్యార్థి యూనియన్ గణతంత్ర పరిషత్ విధించిన 12 గంటల "ప్రశాంతిర్యాత్రా" కామరూప్ పట్టణంలో ప్రశాంతంగా గడచిపోయింది. దేశ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ లస్కర్ ఆగమనానికి నిరసనగా ఈ తిర్యాత్ర పాటించబడింది, దుకాణాలు మూసివేశారు. కాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.



బాంకు నుంచి రు. 4 లక్షలు దోపిడీ: కాషియర్ హస్తం నరికివేత

అమృతసర్, మే 28:

ఇక్కడికి 25 కిలోమీటర్ల దూరంలోని జండియాల గురు సమీపంలో తూంగా వద్ద ఐదుగురు సాయుధులు నేషనల్ బాంక్ ఆఫ్ ఇండియా వ్యవసాయాభివృద్ధి బ్రాంచి నుండి రు. 4 లక్షలు దోచుకున్నారు.

వీరు నిక్కు యువకులు. వీరి వయస్సు 20-25 ఏళ్ళమధ్య ఉంటుంది వారు ముఖాలు కనిపించకుండా మఫ్లరు కట్టుకున్నారని సీనియర్ పోలీసు సూపరింటెండెంటు తెల్పారు.

హెడ్ కేషియర్ శ్రీ రంజిత్ సింగ్ రాహి కేకలు పెట్టడంతో వారు అతని ఎడమచేతిని నరికివేశారు.

పత్రికా విలేకరులు బాంకును సందర్శించారు. బాంక్ అంతా రక్తసిక్తమై ఉన్నది. బాంకు ఆవరణలో ఒక బట్ట క్రింద నరికివేయబడిన హస్తం ఉంచబడింది.

కేషియర్‌ను ఇచటి గురు తేజ్ బహదూర్ ఆస్పత్రిలో చేర్చారు.

దొంగలు బాంకు ఖాతాదారు శ్రీ గురు బాక్స్‌సింగ్ వద్దనుండి రు 6500 బాంకు సిబ్బంది నుండి సుమారు నాలుగు రిస్ట్‌వాచీలు దోచుకున్నారు.

వీరు రెండు మోటారు సైకిళ్ళమీద వచ్చారని వారిలో నలుగురు తలపాగాలు చుట్టుకొని బాంకు ఆవరణలో ప్రవేశించారని, మరో వ్యక్తి జెడ్ కాపలా ఉన్నాడని ప్రత్యక్ష సాక్షులు తెల్పారు.

ఈ ముగ్గురు నాయకులు బాంకు సిబ్బందిని భయపెట్టడానికి పిస్తాలు కాల్చారు. సిబ్బందిని చేతులు పైకెత్తమని, ఇవ్వకపోతే ఇస్తుమని ఆదేశించారు. దొంగలు టెలిఫోను తీగలు కూడా కత్తిరించివేశారు.

ఆ భవనం స్వాతంత్ర్యదినం రూపకేటు తాళాలతో తలుపులు తెరిచి సిబ్బందిని కాపాడారు. పోలీసులకు ఈ విషయం తెల్పబడింది.

గౌహతి మే 28:

ముందు జాగ్రత్తకోసం గౌహతి సబ్‌డివిజన్‌లో విద్యార్థులు జారీ చేయబడ్డాయి.

విద్యుచ్ఛక్తి సప్లయి: ఆంధ్రకు బెంగాల్ అభ్యర్థన

కలకత్తా, మే 28:

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తికి సంబంధించి అధిగమించడానికి అత్యవసరంగా సప్లయిలు అందజేయాలని రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను మళ్ళీ అభ్యర్థించింది. అయితే ఇంతవరకు అనుకూల సమాధానం రాలేదని ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు.

దామోదర్ లోయ సంస్థకు చెందిన పాలుగు థర్మల్ యూనిటు పనిచేయడం లేదు. రిజర్వాయరు నీటిమట్టం పడిపోవడంతో జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. దానితో బెంగాలు-బీహారు ప్రాంతాలలో బొగ్గు ఉత్పత్తికి అవరోధం ఏర్పడిందని తెలిపారు.

సచివాలయం వద్ద సత్యాగ్రహం: విశాఖ మేయరు హెచ్చరిక

విశాఖపట్నం, మే 28:

వివిధ అభివృద్ధి పథకాలను నిర్వహించడానికి జూన్ 15లోగా ఓపెన్ మార్కెట్టులో సిమెంటు కొనుక్కోవడానికి ముఖ్యమంత్రి అనుమతించకపోతే హైదరాబాదులో సచివాలయం వద్ద తాను తన పార్టీ కార్పొరేటర్లతో కలిసి సత్యాగ్రహం జరపవలసివస్తుందని జి. వి. కి చెందిన విశాఖపట్నం మేయరు శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

కార్పొరేషను తన స్వంత డబ్బుతో ఓపెన్ మార్కెట్టులో సిమెంటుకొనడానికి ఒకతీర్మానం చేసినట్లు ఆయన తెల్పారు. ఈ విషయంలో కార్పొరేషన్‌ను నిరోధించడానికి ప్రభుత్వానికి ఏమి హక్కు ఉన్నదని ఆయన ప్రశ్నించారు.

శ్రీ భవనం వెంకట్రాం నాయకత్వంలోని కాంగ్రెస్ (ఐ) ప్రభుత్వం అనేక విషయాలలో తమతో సహకరించకుండా, జె. పి. పాలిస్తున్న విశాఖ కార్పొరేషన్‌కు అవరోధాలు కల్పించడానికి నిశ్చయించిందని ఆయన ఆరోపించారు.

శ్రీ వెంకట్రామ్ రేపు ఇక్కడికి వస్తారు. మునిసిపల్ కార్పొరేషన్ వ్యవహారాలలో ముఖ్యమంత్రి చూపిస్తున్న ఉదాసీనతపట్ల నిరసనగా తాను విమానాశ్రయం వద్దకాని సర్క్యూట్ హౌస్ వద్దకాని ముఖ్యమంత్రికి స్వాగతం ఇచ్చే కార్యక్రమాన్ని బహిష్కరించ నున్నట్లు శ్రీ రెడ్డి తెల్పారు.

ముఖ్యమంత్రి కార్యక్రమం ప్రకారం రేపు సాయంత్రం 4.40 గంటల నుండి 6 గంటలవరకు ఆయనతీరుబడిగా ఉంటారని, అయినప్పటికీ పౌర సన్మాన సభకు రావడానికి ఆయన ఒప్పుకోలేదని మేయర్ ఆరోపించారు.

ముఖ్యమంత్రి మిండి గ్రామంలో తమ పార్టీ సభ్యుల కార్యక్రమాలకు హాజరవడానికి ఒప్పుకున్నారని, ప్రతి వజేల కార్యక్రమాలను ఆయన నిరాకరించారని, ఆయనకు తన పార్టీ వ్యవహారాలలో మాత్రమే ఆసక్తి ఉన్నదని మేయరు తెల్పారు.

ముఖ్యమంత్రి ప్రాంతీయ కలెక్టర్ల సమావేశానికి అధ్యక్షత వహించడానికి మిండి గ్రామంలో జనప్రియ పథకానికి ప్రారంభోత్సవం జరపడానికి రేపు ఇక్కడికి వస్తున్నారు.

ఆసియా క్రీడలకు ఆంధ్రనుంచి నృత్య బృందాలు

హైదరాబాదు, మే 28:

వచ్చే నవంబరులో న్యూఢిల్లీలో జరుగనున్న ఆసియా క్రీడోత్సవాల సందర్భంలో నృత్య ప్రదర్శన నిమిత్తానికి 250 మంది అమ్మాయిలను ప్రభుత్వం పంపిస్తుంది, ఆ బృందం గిరిజనుల ఆట పాటలను ప్రదర్శిస్తారు.

సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ రామకృష్ణంరాజు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి ఈ అమ్మాయిలను ఎంపికచేసి రెండు మాసాలపాటు శిక్షణ నిస్తారు.

ఇందుకు రు. 4 లక్షలు ఖర్చవుతుంది.

పంజాబులో తీవ్రవాదుల కార్యకలాపాల అణచివేత: ప్రధాని

న్యూఢిల్లీ, మే 28:

పంజాబులో తీవ్రవాదుల కార్యకలాపాలను అణచివేయడానికి సకల చర్యలు తీసుకొంటామని ప్రధాని సార్వదేశిక అర్థ ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తీవ్ర వాదులు జరుపుతున్న హింసాత్మక చర్యల వల్ల ఆమె తీవ్ర ఆందోళనను వ్యక్తపరచారు.

అర్థ సమాజ్ ప్రతినిధులు పంజాబు రాష్ట్రంలో బలిసాన్ తీవ్రవాదుల హింసాత్మక చర్యల వలన ఉత్పన్నమయిన క్లిష్ట పరిస్థితులను ప్రధాన మంత్రికి వివరించారు. సార్వదేశిక అర్థ ప్రతినిధి సభ అధ్యక్షుడు శ్రీ రాంగోపాల్ శాస్త్రులే ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. ప్రతినిధి వర్గంలో శ్రీ యు. టి. ఖంజాశాస్త్రి, మహాశ్యాంపాల్ పంచేమాతరం రామచంద్రరావు మొదలగు వారు ఉన్నారు.

పంజాబ్ పోలీసు దళాలలో ఒక వర్గానికి చెందినవారు అధిక సంఖ్యలో ఉన్నారన్న విషయాన్ని శ్రీమతి గాంధీ అంగీకరించారని, బహుశా భవిష్యత్తు కార్యక్రమాలలో ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొంటారన్న హామీ కూడా ప్రధానమంత్రి ఇచ్చారని శ్రీ శాస్త్రులే తదుపరి పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

దేశంలోని పేర్పాటు శక్తుల కార్యకలాపాల గురించి ప్రధానమంత్రికి వివరించి ఇటువంటి విద్రోహశక్తులపట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రతినిధివర్గం డిమాండ్ చేసింది పంజాబు ప్రభుత్వం శాంతిభద్రతల పరిస్థితిని కాపాడటంలో విఫలం అయినందున ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలని కూడా వారు డిమాండ్ చేశారు.

త్వరలో మద్రాసుకు కలర్ టి. వి.

మద్రాసు, మే 28:

కలర్ టి. వి. ప్రవేశపెట్టినకొద్దిరోజులలోనే మద్రాసు చేర్పబడిందని రేడియో—సమాచార ఉపమంత్రి శ్రీ అబిద్ మహమ్మద్ ఖాన్ విలేకరులకు చెప్పారు. వచ్చే నవంబరులో ఆసియా క్రీడోత్సవాలు జరిగినగానే మద్రాసులో కలర్ టి. వి. ఏర్పాటుపుతుందని సూచించారు. క్రీడోత్సవాలలో ఢిల్లీ, బొంబాయి కేంద్రాలకు కలర్ టి. వి. పుంజం చేస్తారు.

కలర్ టి. వి. ప్రవేశపెట్టినా ఇప్పటికు తగిన సెట్లు ఒక సమస్యగా ఉన్నాయని చెప్పారు. దిగుమతి గురించి అలోచించాల్సి వుంటుందని తెలిపారు.

మద్రాసు దూరదర్శన్ వినితిరు గురించి విలాగులేదీ తమకు అందలేవని చెప్పారు.

'ఆలిండియా రేడియో' పేరును ఆకాశవాణిగా మార్చు చేయడాన్ని ఆయన సమర్థించారు. ఇది హిందీని ప్రజలపై రుద్దడం కాదని స్పష్టంచేశారు. అసలిది హిందీపదం కాదన్నారు. దీనికి మూలం సంస్కృతమని, దక్షిణాదిలో ఈ పదం వాడుకలో కలదని అన్నారు. దొరిదోవన హిందీని ప్రవేశపెట్టే ప్రశ్నేలేదన్నారు.

ఆకాశవాణి ఈ ఆకాశవాణి పదం చాలా ఎండుగా జరుగుతూనే వుందని, మెమూరులో మెమూరువాణి అని వ్యవహరిస్తారని, ఆంధ్రలో రేడియో కార్యక్రమాల పత్రికపేరు వాణి అని గుర్తుచేశారు ప్రభుత్వ సంస్థలకు భారతీయ పేర్లను పెట్టడం మన విధానంగా నిర్ణయించడం జరిగిందని చెప్పారు. మద్రాసు రాష్ట్రం బదులు తమిళనాడు అని వాడడం లేదా అని ప్రశ్నించారు. రోడ్లకు ఆంగ్లేయుల పేర్లు తొలగించడం కూడా జరిగిందన్నారు.

భాదీ పరిశ్రమ అభివృద్ధికి కృషి

న్యూఢిల్లీ, మే 28:

భాదీ, గ్రామోద్యోగ పరిశ్రమ అభివృద్ధికి గట్టిగా కృషిచేయాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చెప్పారు.

భాదీ, గ్రామోద్యోగ పరిశ్రమలను విస్తారంగా అభివృద్ధిపరచి గ్రామీణ ప్రాంతాలలోని బీదరికము, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని శ్రీమతి గాంధి నేడు తమను కలుసుకున్న భాదీ గ్రామోద్యోగ పరిశ్రమకు చెందిన 150 మంది ప్రతినిధులతో మాట్లాడుతూ సూచించారు. (పి. టి.)

ఆక్రమణల ఆరోపణకు గురైన మంత్రుల రాజీనామాకు హైకమాండ్ ఆదేశం?

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లి మే 28:

భూమి ఆక్రమణల ఆరోపణలు ఉన్న రాష్ట్రమంత్రుల చేత రాజీనామా చేయించాలని కాంగ్రెస్ (ఐ) అధిష్ఠాన వర్గం ఆలోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలోని ఆక్రమణలు ప్రతిరోజూ పత్రికలకు ఎక్కడం, మంత్రులు సయితం ఒకరొకరు నవాలి చేసుకొనే ప్రకటనలను అవలంబించడం పట్ల అధిష్ఠానవర్గం ఆందోళన చెందుతోంది. కొంతమంది దోషులే నిర్దోషులుగా కనిపించడానికి వ్యాయనిచారణ జరపాలని కోరుతున్నారన్న భావం కూడా అధిష్ఠానవర్గ సభ్యులలో కనిపిస్తోంది. మంత్రులుగా ఉన్న వారు, నిన్న మొన్నటివరకు అధికారాన్ని చెలాయించిన వారు ఆక్రమణలపై న్యాయ విచారణ కోరడం అధిష్ఠానవర్గానికి ఆశ్చర్యాన్ని కలుగజేస్తోంది. శ్రీ అంజయ్య ఇప్పుడు వ్యాయవిచారణ కోరుతున్నారే కాని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనే ఎందుకో పనిచేయలేదని అధిష్ఠానవర్గం సభ్యులు ఒకరు ప్రశ్నించారు. పైగా వీరు అధికారంలో ఉన్నది మరోపార్టీ అన్న ధోరణిలో మాట్లాడటం, చిటికి మాటికి ఈ వ్యవహారంపై పత్రికలకు ఎక్కడం అధిష్ఠానవర్గానికి తీవ్ర అసంతృప్తి కలిగిస్తోందని తెలుస్తోంది. భూఆక్రమణల ఆరోపణలు ఉన్నవారు అంతా కాంగ్రెస్ (ఐ) పార్టీ వారేనని, ఆ విషయాన్ని మరచి వారు మంత్రులనున్నారనీ అంటున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిని ఇరకాటంపెట్టడానికి వారు ప్రయత్నిస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోందనీ, ఈ పద్ధతి మంచిదికాదనీ హైకమాండ్ సభ్యులు ఒకరు అన్నారు.

ఆక్రమణల వ్యవహారం ముదిరిపోయిందనీ, యీ విషయంలో గట్టిగా వ్యవహరించవలసిన తరుణం వచ్చిందనీ అధిష్ఠానవర్గం భావిస్తోంది. దురాక్రమణల గురించి వివరిస్తూ ప్రధాన మంత్రికి ముఖ్యమంత్రి లేఖ వ్రాసినట్లుకూడా విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ లేఖను శ్రీమతి గాంధి జాగ్రత్తగా పరిశీలిస్తున్నారనీ, ఈ విషయంలో అనుసరించవలసిన విధానాన్ని గురించి ఆమె త్వరలో ముఖ్యమంత్రితో సంప్రదించే అవకాశాలు లేకపోలేదనీ కూడా తెలుస్తోంది.

ఆక్రమణల వ్యవహారం ఎలాగూ తీవ్ర పరిశీలనకు వచ్చింది కనుక, ఒక్క జంటనగరాలలోనే కాక, రాష్ట్రం మొత్తంమీద పరిస్థితిని సమీక్షించే బాగుంటుందన్న ఆలోచన కూడా అధిష్ఠానవర్గానికి ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ ఆక్రమణల వ్యవహారం ఒక పెద్ద కుంభకోణంగా మారి పరిణామాలు ఎలా ఉంటాయో అన్న అభిప్రాయం కూడా ఉంది. న్యాయ విచారణకు దిగితే జాప్యం కావడంతో పాటు పార్టీ ప్రతిష్ఠ కూడా దెబ్బమీద ఉన్నదని అంటున్నారు. ఈ వ్యవహారంపై ఎలాంటి విచారణ జరపడానికయినా ముఖ్యమంత్రి సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు భావించ బడుతోంది. న్యాయ విచారణ జరపడంలో ఉన్న ఇరకాటపు పరిస్థితిని దోషులు ఆసరాగా తీసుకుని, తమ తప్పులేదని ప్రజలను నమ్మించేందుకు ప్రకటనలు చేస్తున్నారని ఒకరు విమర్శించారు. అయితే ముఖ్యమంత్రి గాని, అధిష్ఠాన వర్గం కాని ప్రకటనలు చేసేవారు మాదిరిగా బాధ్యతా రహితంగా వ్యవహరించలేదనీ, ఈ పరిస్థితిని దోషులు తమకు అనుకూలంగా త్రిప్పుకొనడానికి ప్రయత్నించడం విచారకరమనీ ఆయన అన్నారు. న్యాయ విచారణను కోరేవారు మంత్రి పదవులనుంచి తప్పుకుంటే బాగుంటుందనీ, పైగా ఆరోపణలు ఎవరిపై వచ్చాయో వారు మంత్రులుగా ఉండగా న్యాయమైన విచారణ జరగకపోవచ్చునన్న అభిప్రాయం ప్రజలలో కలగడం సహజమేననీ అందువల్ల యీ ఆరోపణలకు సంబంధించిన వారు పదవుల నుంచి వెదొలగడం మంచిదనీ అధిష్ఠాన వరంలో కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఈ కారణం వల్ల ఆరోపణలు ఉన్న మంత్రులను వెదొలగాలని సలహా ఇవ్వాలని అధిష్ఠాన వర్గం నిర్ణయించుకోలేదు కాని యీ రకమైన ఆలోచన ఉన్నట్లు నమ్మకంగా తెలుస్తోంది.

ముఖ్యమంత్రి గాని, అధిష్ఠాన వర్గం కాని ప్రకటనలు చేసేవారు మాదిరిగా బాధ్యతా రహితంగా వ్యవహరించ లేరనీ, ఈ పరిస్థితిని దోషులు తమకు అనుకూలంగా త్రిప్పుకొనడానికి ప్రయత్నించడం విచారకరమనీ ఆయన అన్నారు. న్యాయ విచారణను కోరేవారు మంత్రి పదవులనుంచి తప్పుకుంటే బాగుంటుందనీ, పైగా ఆరోపణలు ఎవరిపై వచ్చాయో వారు మంత్రులుగా ఉండగా న్యాయమైన విచారణ జరగకపోవచ్చునన్న అభిప్రాయం ప్రజలలో కలగడం సహజమేననీ అందువల్ల యీ ఆరోపణలకు సంబంధించిన వారు పదవుల నుంచి వెదొలగడం మంచిదనీ అధిష్ఠాన వరంలో కొందరు అభిప్రాయ పడుతున్నారు. ఈ కారణం వల్ల ఆరోపణలు ఉన్న మంత్రులను వెదొలగాలని సలహా ఇవ్వాలని అధిష్ఠాన వర్గం నిర్ణయించుకోలేదు కాని యీ రకమైన ఆలోచన ఉన్నట్లు నమ్మకంగా తెలుస్తోంది.

★ పట్టాలేని డాక్టరు

డాక్టరుగా నటిస్తూ ప్రభుత్వ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సల్లో రెండు సార్లు శస్త్ర వైద్యుడుగా పాయపడిన ప్రబుద్ధుడొకాయన ఈ మధ్య కపులాంపూర్‌లో పట్టు బడ్డాడు 23 సంవత్సరాల ఈ యువకుడు తొమ్మిదొన్నలుగు చదువు మానివేశాడు. ఏదో దుకాణంలో పని చేసేవాడు. ఆయన వైద్యుడి హోదాలో తిరుగుతుండగా పొరుగున ఈ మధ్య కపులాంపూర్‌లో పట్టు బడ్డాడు 23 సంవత్సరాల ఈ యువకుడు తొమ్మిదొన్నలుగు చదువు మానివేశాడు. ఏదో దుకాణంలో పని చేసేవాడు. ఆయన వైద్యుడి హోదాలో తిరుగుతుండగా పొరుగున ఈ మధ్య కపులాంపూర్‌లో పట్టు బడ్డాడు ఆయన పేరు ఆ ఆస్పత్రి వైద్యుల జాబితాలో లేనట్లు బయటపడింది.

★ చర్చిల్లో దొంగలు

ఇటలీ అపహర్తలు ఒక పరి కొత్త పన్నుగడ సాగిస్తున్నారు. వారుచర్చిల్లో పురాతన వస్తువులు దొంగిలిస్తారు. పెద్ద సొమ్ము ముట్ట జెప్పితేవారను చేస్తారు.

వీరి బెదరను తట్టుకొనడానికిగాను చర్చి అధికారులు ఆ వస్తువులను యాపకి గుండుకు పగలని గాజు పెట్టెల్లోనుకాక కొట్టె తాళాల్లో పెట్టి ఉంచాలని నిర్ణయించారని బ్రిటిష్ అబ్జర్వర్ పత్రిక వ్రాసింది. ఈ వస్తువులు భద్రమేనని వారు నమ్మిస్తున్నారు.

★ క్రిస్మస్‌సంగీతము కరుణా కరమా?

క్రిస్మస్ సంగీతం విన్నవారు దయాళువులు తాలనేది నిజమా?

ఈ విషయంలో పరిశోధన జరపాలని ఆల్‌బెర్టా (కెనడా)విశ్వవిద్యాలయానికి చెందిన సైకాలజీ ఎంజల్ అనే మనస్తత్వ శాస్త్రజ్ఞుడికి అనిపించింది.

26 మందిని ప్రోగు చేసి వారిని సమానమగు రెండు బృందాలు చేశాడు. ఒక బృందానికి ఈ సంగీతం వినిపించాడు. రెండో బృందాన్ని కదలకుండా కూర్చోపెట్టాడు. ఆ తర్వాత ఉభయులకు ఒక ఘోర నేరస్తుణ్ణి గురించి వివరించి, అతడికి ఏమి శిక్ష వేయాలని అడిగాడు సంగీతం విని వాళ్ళు అతడికి బదేళ్ల జైలు శిక్ష విధించాలి అంటే సంగీతం విన్న వాళ్ళు 11 ఏళ్లు విధించాలన్నారు.

'పిటరు పార్టీ మారకూడదు' అని ప్రచారం చేస్తే గానీ, ఎన్నికల్లో మనం గెలిచేట్టు లేము!

ఆంధ్రపత్రిక చందాదార్లకు విజ్ఞప్తి

1-6-1982 తేదీనుంచి పోస్టల్ రేట్లు పెరిగిన కారణంగా "ఆంధ్రపత్రిక" దినపత్రిక చందాదారులకు పోస్టులో పంపించే చందారేట్లు ఈ క్రింది విధంగా వుంటాయి.

	ఏజెంటుద్వారా రు. పై.	పోస్టుద్వారా రు. పై.
1 నెలకు	15-40	17-30

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సూపరింటెండింగ్ ఇంజనీరు వారి కార్యాలయము
హైదరాబాదు (ఆర్ & బి) రూరల్ సర్కిల్, హైదరాబాదు

పి.టి.ఎన్. సవరణ నెం. TSR/RT 3/3129/82.5 తేది. 21 6 82

విషయం : ఈ ఆఫీసు యొక్క పి.టి.ఎన్. నెం. 20453/RT 4/81–5 తేది: 7–4–1982 నకు సవరణ.

పైన తెల్పిన పి.టి.ఎన్. నకు ఈ క్రింది సవరణ జరుపు చేయబడినది.

పని యొక్క వరుస నెం.	పని పేరు	టెండరు స్వీకార్యత అమ్మకపు తేదీ	టెండర్లు చేర వలసిన తేది
5.	ఎన్.హెచ్. 9 హైదరాబాదు–విజయవాడ రోడ్ కు సర్వీస్ రోడ్ వేయుట విగ్రహం నుండి నాంపల్లి వరకు కిమీ 0/0 నుండి 1/2 వరకు గల రోడ్డుకు (ప్రత్యేక మరమ్మతులు) (రోడ్స్ డివిజన్ హైదరాబాద్)	28–6–1982 నుండి 29–6–1982	3–7–1982

ఇతర షరతులలో ఎలాంటి మార్పులు లేవు.

కె. వెంకటనారాయణ
సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ & బి)

DIPR No. 966/Ad/C2/82

ఉస్మానియా కాలేజి, కర్నూలు

1982—83 : పునః ప్రారంభము

1982 జూన్ 21 సోమవారం నాడు కాలేజి పునః ప్రారంభించబడును. సిబ్బంది అందరూ పైన తెల్పిన పునః ప్రారంభం తేదీనాడు హాజరు కావలసినదిగా కోరబడుచున్నారు. సీనియర్ క్లాసులకు బోధనా కార్యక్రమం 1982 జూన్ 21 వ తేదీన ప్రారంభమగును.

ఇంటర్మీడియెట్ మొదటి సం॥రం మరియు
బి ఎ / బి ఎస్‌సి, బి కాం. మొదటి సం॥రంలో
ప్రవేశములు (తెలుగు & ఇంగ్లీషు మీడియం)

పూర్తి వివరాలు కాలేజి ప్రాస్పెక్టస్ నుండి పొందవచ్చును. ఇందుకై రు. 3/- లను బ్యాంక్ కౌంటర్ (కాలేజి చలానాలు) లో చెల్లించి లేదా ప్రిన్సిపాల్‌కు మనియార్డర్ ద్వారా చెల్లించి పొందవచ్చును పోస్టు ద్వారా పొందే విషయంలో అదనపు పోటు (11×24 సెం. మీ.) స్వంత చిరునామా గల, దానిపై 30 పైసల స్టాంపు అంటించిన కవరు జతపర్చి పంపవలెను.

అన్ని విధాలా భర్తీచేసిన దరఖాస్తులు ప్రిన్సిపాల్‌కు ఈ క్రింద తెల్పిన తేదీల నాడు లేదా అంతకు ముందుగా చేరవలెను.

i) ఇంటర్మీడియట్ మొదటి సం॥ప్రవేశమునకు: 1–7–82
ii) డిగ్రీ కోర్సులో ప్రవేశమునకు :– 15–7–82

ఎం. మహబూబ్ హుసేన్ — ఖాజా హుస్సేన్
కరస్పాండెంట్ & సెక్రటరీ. — ప్రిన్సిపాల్.

మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

No. 22/H2/82 – 83 తేది 26–5–82
No. 26/PRS/82.

టెండరు నోటీసు

విషయం :—ఎం. సి. హెచ్, సికింద్రాబాదు డివిజన్ (పబ్లిక్ హెల్త్ సెక్షన్) కన్వర్జెన్సీ పామ్రాగికొనుగోలు—టెండర్ల పిలుపుకు సంబంధించి.

పైన పేర్కొన్న పామ్రాగిని సరఫరా చేయుటకు సాధారణ నష్టంధారుల నుండి క్యాంపెస్లర్ పాటు పిలువబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ వారి చేంబర్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ వారికి తేది 15–6–1982 నాడు. 2 గం. లకు చేరవలయును. సదరు టెండర్లు అదేరోజు మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ వారిచే 3 సం. లకు పోజరయిన సమ్మతి దాగుల సమక్షములో తెరువబడును.

వివరములలో గల వస్తువుల జాబితా, కావలసిన నమూనాలు పరిమాణం మరియు టెండరు పరతులు, టెండరు ఫారమ్‌ల కొరకు రూ. 5 లకు (రూపాయలు ఐదు మాత్రమే) పైన తెలియజేయబడిన కార్యాలయపు మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి, మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్ వారి నుండి పని దినములు నందైన మ. 12.30 లోపల పొందవచ్చును.

ఏ కారణములు తెలియజేయకనే ఏ టెండరునైననూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారమును స్పెషల్ ఆఫీసర్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ వారు కల్గియున్నారు.

I/C అడిషనల్ కమీషనరు,
మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్,
సికింద్రాబాద్ డివిజన్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

ఆదిలాబాదు మండలము

కలప వేలము ప్రకటన

ఆర్.సి. నెంబర్ 3404/82 యం. 5 తేది 6.3.1982

ఇందు మూలముగా తెలియజేయునది దేనగా ఆదిలాబాద్ మండలములో ప్రభుత్వ యాజమాన్యమున నరకబడిన కలప టేకు మరియు మారిజాతి, ఈ క్రింద తూచబడిన ప్రభుత్వ కలుపడిపోలలో పెట్టబడి ఉన్నది. అట్టి కలప లాట్లు జూన్ 1982 నెలలో ఈ క్రింద వివరించబడిన తేదీలలో డివిజనల్ పారెస్టు ఆఫీసర్లచే బహిరంగముగ వేలము వేయబడును.

కావున ఫోట దారులందరు ఈ క్రింద వివరించబడిన తేదీలలో పాల్గొనగలరని కోరడమైనది.

క్రమ సంఖ్య	వేలము వేయు అధికారి	కలప లాట్లు పెట్టబడిన డిపోపేర్లు	అమ్మబడు కలప ఘనపు మీటర్లు టేకు	మారుజాతి	సైజులు	వేలము తేదీలు
1	2	3	4	5	6	7
1.	డి.ఎఫ్.వో.	1. నిర్మల్	100	200	—	14.6.1982
	లాగింగ్ నిర్మల్	2. భైంసాపూర్	1500	500	—	15.6.1982
2.	డి.ఎఫ్.వో.	1. బీర్‌సాయిపేట	—	250	—	16.6.1982
	సామిల్లు	2. కొత్తగూడ				
	జన్నారం	3. జన్నారం	1200	200	—	17.6.1982
		4. సామిల్లుడిపో జన్నారం.	—	—	350	18.6.1982
3.	డి.ఎఫ్.వో.	1. భీమారం	1000	500	—	19.6.1982
	లాగింగ్	2. బెల్లంపల్లి	600	100	—	20.6.1982
	మంచిర్యాల	3. కాగజ్‌నగర్	1200	500	—	21.6.1982
		మొత్తం	6500	2250	350	

సం) యం. సీతారాంరావు
అటవీ సంరక్షణాధికారి, ఆదిలాబాద్.

DIPR No. 980/Advt/C2/82

కోస్తాలో చమురు అన్వేషణ: శివశంకర్ ఆశాభావం

హైదరాబాద్, మే 28 :

కోస్తా ఆంధ్రలో చమురు బావుల కోసం జరిపే డ్రిల్లింగ్ వంటి ఫలితాల విస్తాయనే ఆశాభావాన్ని కేంద్ర పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ శివశంకర్ వెల్లడించారు.

రాజోలు దగ్గర తీరాన ఒకే చమురు బావిని గోదావరిలో మరొక చమురు బావిని కృష్ణాలో నిర్వహిస్తున్నారట. 4 వేల మీటర్ల లోతు డ్రిల్లింగ్ జరిగిందని. గ్యాసున్న సూచనలు కనిపించాయని. మరో 500 మీటర్లలోతు డ్రిల్లింగ్ చేసి ఎరీటిలు జరిపితే చమురువచ్చే లేచిదీ లేదు తెలుస్తుందని ఆయన అన్నారు

వచ్చేనెల తాము ఆ బావులను సందర్శిస్తామని, అప్పటికి మంచి ఫలితాల వార్తలు అందుతాయని ఆశిస్తామని, ఫలితాలనుబట్టి రాజమండ్రి, లేదా కాకినాడ, లేదా విజయవాడలో హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ ఆఫీసు పెడతారని శ్రీ శివశంకర్ విలేకరులకు చెప్పారు

1982–83 నాటికి 50 వేల అంతకు మించిన జనాభాగల పట్టణాలన్నిటికి, 1983–84 నాటికి 20 వేలు అంతకు మించిన అన్నిపట్టణాలకు గ్యాస్ సరఫరా చేయాలని తలపెట్టామని ఆయన చెప్పారు.

కాకినాడలో నాగార్జున ఎరువుల కర్మాగారం ప్రాజెక్టును చేపట్టేందుకు గతవారి సోవియట్ రుషులు ప్రతిపాదించిన పరతులను తిరస్కరించడమైందన్నారు. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ ముందుకు వచ్చినట్లు తెలుస్తోందని, అయితే రాష్ట్రప్రభుత్వం యీ విషయాన్ని కేంద్రానికి యింకా పరకు తెలపలేదని శ్రీ శివశంకర్ చెప్పారు.

జిల్లా పరిషత్ బోర్డుల ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, మే 28 :

హైదరాబాదు నగర జిల్లా మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో ప్రజాపరిషత్ బోర్డులను ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఈనెల 14 వ తేదీనుంచే ఇవి అమలులోకి వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్ చట్టంలోని 6వ సెక్షన్ లోని 2 వ సబ్-సెక్షన్ క్రింద (2,3,4 5,) క్లాజుల క్రింద నిర్దేశించిన జిల్లాపరిషత్ సభ్యులు, సంబంధిత జిల్లాపరిషత్ అధ్యక్షులు, జిల్లా కలెక్టరు ప్రభుత్వం నామినేట్ చేసిన విధంగా 15 మంది సభ్యులతో మించకుండా యితర వ్యక్తులు ఈ బోర్డులలో సభ్యులుగా ఉంటారు.

జిల్లాల ప్రజాపరిషత్ బోర్డుల అధ్యక్షులు గా గుర్తించి తెల్పిన మంత్రులను ముఖ్యమంత్రి నామినేట్ చేశారు.

శ్రీయుతులు అమరనాథ రెడ్డి (కోయిల్ కొండ) ఎం. ఎ. అజీజ్ (నల్గొండ గోదావరి). ఎం. బాగారెడ్డి (మెదక్). టి. బాలాగౌడ్ (నిజామాబాదు). పి.వి. చౌదరి (అనంతపురం). జి. హయగ్రీవాచారి (వరంగల్). కె. శేషవరావు (తూర్పు గోదావరి). వై ఎస్. రాజశేఖర రెడ్డి (కడప). వి. హెచ్. రామభూపాల్ రెడ్డి (మహబూబ్‌నగర్). పి. తులసీదాస్ (శ్రీకాకుళం). కోటేరు రంగారావు (కృష్ణా). వి. వెంకటేశ్వరరావు (కరీంనగర్), కోన ప్రభాకర్ రావు (గుంటూరు). ఎ. మదన్ మోహన్ (విశాఖపట్నం). జి. వెంకట స్వామి (ఖమ్మం), ఎ. వీరన్న (నల్గొండ). టి. రాందేవ్ (ఆదిలాబాద్). దేవుమోలు పెంకట్రావు (కర్నూలు). ఎం. మాణిక్ రావు (నల్గొండ), పాలడుగు వెంకట్రావు (విజయనగరం) ఎన్. జనార్దన్ రెడ్డి (నెల్లూరు), శ్రీమతి పరోజినీ పుల్లారెడ్డి (రంగారెడ్డి జిల్లా).

బారీ ఎత్తున చైనా అణుబాంబు శక్తి విస్తరణ

మాస్కో, మే 28: ప్రపంచంలో అతి పెద్దదైన సైన్యము, రెండవ పెద్దదయిన విమాన దళము, మూడవ పెద్దదయిన నౌకా దళము కల్గి ఉన్న చైనా ప్రస్తుతం వివిధ విభాగాలను ఆధునీకరించేందుకు, నౌకాదళాన్ని విస్తరించేందుకు, అణుశక్తి చోదిత అస్త్రాలను పెంపు జేసేందుకు కృషి చేస్తున్నదని సోవియట్ యూనియన్ అన్నది.

చైనా బడ్జెటులో మూడవవంతుకు పైగా చోదిత అస్త్రాల నిర్మాణానికి ప్రత్యేకించబడినట్లు ఎ.పి.ఎన్. వార్త సంస్థ తెలుపుతోంది.

ఈ రంగంలో తొలి మెట్టుగా చైనా 1966 లో 640 కి. మీ దూరం చేదించుకు పోగల చోదిత వాహనాన్ని రూపొందించినట్లు ఆ వార్త సంస్థ తెలిపింది. 1970లో మరికొన్ని ప్రబల అస్త్రాలను రూపొందించింది. ప్రస్తుతం చైనా 70 అణుశక్తి చోదిత అస్త్రాలను నిర్మిస్తోంది. అందులో అది శక్తి వంతమైన పి. ఎస్. ఎల్—4 అనేది ఒకటని, దాని ద్వారా 1280 కి. మీ దూరం 4 మెగా టన్నుల ఆయుధ శక్తిని సంధించవచ్చని తెలుప బడింది.

చైనాకు ఆయుధ సామగ్రి ప్రధానంగా ఫ్రాన్సు, జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్, ఇటలీ మున్నగు పాశ్చాత్య దేశాలనుండి అభిస్తున్నదని ఆ వార్త సంస్థ తెలిపింది అయితే సరికొత్త ఆయుధాల కోసం అది అమెరికా పై ప్రత్యేక ఆశలు పెట్టుకున్నట్లు కూడా తెలిపింది.

రష్యాలో కొత్త ఆహార పథకం

మాస్కో, మే 28 :

వచ్చే పంథరలోపు అనులు జరిగే నూతన ఆహార విధానాన్ని చేతధ్యక్షులు శ్రీ బ్రెజ్నెవ్ ప్రకటించారు. గ్రామీణ ప్రాంతాలలో పరిస్థితులు మెరుగుపరచడం దీని లక్ష్యం వేతనాల పెంపుదల ఇతర ప్రోత్సాహాలు ఈ పథకం మేరకు కల్పించబడుతాయి.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర సంఘం ప్లీనంలో మాట్లాడుతూ 1983 జనవరి 1 నుంచి పాలు, కూరగాయలు, పశువులు; పందులు ఇతర ఉత్పత్తుల పేకరణ ధరలు పెరుగుతాయని సూచించారు.

అధ్యాసనిలో పనిచేస్తున్న వ్యవసాయ క్షేత్రాల ఉత్పత్తులకు అదనపు ధర చెల్లించబడుతుంది. గృహనిర్మాణం ఇతర సాంఘిక కార్యకలాపాల నిమిత్తం వ్యయం పెరుగుతుంది. సమష్టి క్షేత్రాలు ఐకాంపదిన 97 బిలియన్ రూబుల్ల ఋణాలు రద్దు చేస్తారు. బాంకుల ద్వారా చెల్లించాల్సిన మొత్తాలను తాయిదా వేయవచ్చు

వ్యవసాయ పారిశ్రామిక సముదాయాలలో సమిష్టి పనికి వేతనంపద్ధతిలోనూ ప్రవేశపెట్ట బడుతున్నాయి.

నిర్వహణ కారులు, ప్రవేటు ఇతర క్షేత్ర సిబ్బంది వేతనాలు సగటున 30 శాతం పెరుగుతాయి. పల్లెలకు వచ్చే వంట కోతలకు సహాయ పడే వారికి అదనంగా కూలీలు. వందరూపాలలో ప్రోత్సాహం ఇవ్వబడుతుంది. 1986 నుంచి ప్రారంభమయే 12వ ప్రణాళికలో పెట్టుబడులలో మూడవ వంతు గ్రామీణ ప్రాంతాలకు మళ్ళించబడుతుందని శ్రీ బ్రెజ్నెవ్ కేంద్ర సంఘానికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో సాంఘికంగా మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ఈ పథకం తోడ్పడుతుంది. ఏటా సుమారు 25 కోట్ల ధాన్యాలు పండవచ్చని ఆశించబడుతున్నది. మాంసం ఉత్పత్తి 20 మిలియన్ల టన్నులు పెరుగుతుంది. పాలు, కూరగాయలు, పండ్ల ఉత్పత్తులు కూడా పెరుగుతాయి.

పాలకొల్లులో స్త్రీల కాలేజి కమిటీకి దాసరి అధ్యక్షత

పాలకొల్లు, మే 28 : పాలకొల్లులో స్త్రీల కళాశాల స్థాపించడానికి రెండు లక్షల రూపాయలు విరాళముగా ఇస్తానని ప్రముఖ సినీ దర్శకుడు రచయిత శ్రీ దాసరి నారాయణరావు మద్రాసులో తన జన్మ దినోత్సవ సందర్భంగా ప్రకటించారని కొంత మంది పురప్రముఖులతో ఏర్పాటుచేసిన సమావేశములు పాలకొల్లు పురపాలక సంఘాధ్యక్షుడు తెలియజేశారు.

శ్రీ దాసరి నారాయణరావు స్త్రీల కళాశాల స్థాపనకై విరాళం వాగ్దానం చేసినందుకు అభినందిస్తూ, ధన్యవాదాలు తెలుపుతూ ఈ సభవారు తీర్మానించారు.

శ్రీ దాసరి నారాయణరావు ప్రభుత్వ స్త్రీల కళాశాల స్థాపించడానికి ఎడ్యుకేషనల్ సొసైటీ అనే పేరున ఒక కమిటీ ఏర్పాటు చేశారు.

ఈ సందర్భముగా కమిటీవారు ఈ స్త్రీల కళాశాలకు శ్రీ దాసరినారాయణరావును అధ్యక్షుడుగాను, పాలకొల్లు శాసనసభ్యులైన శ్రీ వర్ధిపేడి సత్యనారాయణమూర్తిని గౌరవాధ్యక్షుడుగాను, పురపాలక అధ్యక్షుడు శ్రీ వాడేశిట్టి మూర్యారావును వర్కింగ్ ప్రెసిడెంటుగాను నిర్ణయించారు. ఉపాధ్యక్షుడుగా శ్రీ రావూరి సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ బోనం వరసింహారావు, కోశాధికారిగా శ్రీ మూడిది నాగేశ్వరరావును ఎన్నిక చేశారు.

(కం)

టీవీలో ఈరోజు

'పియా మిలన్‌కి ఆస్'

హిందీ చిత్రం నటీనటులు: మనోజ్ కుమార్. అమిత తదితరులు.



గార్డెన్ రీచ్ (కలకత్తా) లో నెహ్రూ స్మారక ఉచిత తెలుగు ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి ఆగ్నేయ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఆర్.పి. సింగ్ ఇటీవల శంకుస్థాపన చేశారు.

కృశించిన పార్శిలు

కొవ్వూరు, మే 28 : కొవ్వూరునుండి శ్రీ ఎం. డి. రంగారావు అనే వ్యక్తి బొంబాయిలో ఉంటున్న తన కుమారుడు శ్రీ సోమయాజులు పేరున ఏప్రిల్ 3వ వారంలో ఒక రిజిష్టరుపార్శిలును పంపగా ఆ పార్శిలు తిరిగి మే 5వతేదీన శ్రీ రంగారావుకు తిరిగివచ్చింది. బొంబాయిలోని శ్రీ సోమయాజులు దీనిని తీసికొనుటకు నిరాకరించారు. తిరిగివచ్చిన పార్శిల్ ఆకారం పూర్తిగా మారిపోయి, పార్శిలు నన్నబడి, బరువునుకూడా కోల్పోయింది. పార్శిలులోని వస్తువులు తారుమారయ్యాయి.

శ్రీ ఎం. డి. రంగారావు బొంబాయిలోని తన కుమారునికి ఈ పార్శిలును పంపారు. కాని ఆ పార్శిలును ఎవరో తారుమారు చేశారనే అనుమానంపై శ్రీ సోమయాజులు తిరస్కరించిన కారణంగా అది తిరిగి శ్రీ రంగారావుకి పంపారు.

ఈ పార్శిలు శ్రీ రంగారావు నుమారు రెండువేల రూపాయల విలువచేసే పెర్ఫ్యూమ్ చొక్కాలు, స్కార్ఫులు పెట్టి పంపారు. కాని అది తిరిగివచ్చినప్పుడు విప్పి చూస్తే అందులో ఎంబ్రాయిడరీ చేసిన తలగడ గలీబులున్నాయి! కొవ్వూరునుండి పంపినప్పుడు దాని బరువు 1240 గ్రాములు. 8.75 రూ.లు విలువైన స్టాంపులు అంటించారు. కాని తిరిగివచ్చిన పార్శిలు బరువు 240 గ్రాములు ఉంది.

శ్రీ రంగారావు స్కార్ఫులు, చొక్కాలు ఒక అట్టపెట్టెలోపెట్టి, దానిచుట్టూ వస్త్రం చుట్టి పంపారు. కాని తిరిగి వచ్చినపార్శిలు తపాలాశాఖ ఉపయోగించే గోనె సంచిలో చుట్టి ఉంది. స్థానిక పోస్టాఫీసులో శ్రీ రంగారావుఫిర్యాదుచేశారు.

జంట నగరాలలో సినిమాలు

తెలుగు :

జస్టిస్ చౌదరి — తారకరామా, రాజేశ్వర్, మీరా, శ్రీదేవి, శ్రీదేవి, శోభన, సత్యం.
శ్రీ లక్ష్మీ విలయం — సుభాష్, స్వారధేష్, తిరుమల
కలహాల కాపురం — సుదర్శన్ 35.
రంగూన్ రాజా — పద్మావతి
వేటగాడు — పద్మిని
శ్రీ కృష్ణావతారం — జనన్
టక్ టక్ టక్ — సంధ్య 35
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య — శాంతి, ప్రేమమూర్తులు — వెంకటేశ్
పవనపుత్రుడు — సంధ్య 70.
మిస్సమ్మ — శ్రీ లక్ష్మి టాకీస్
కొండవీటి సింహం — స్వామి
అడవిదొంగ — సంగం
ఏడంతస్తుల మేడ — కల్పన
బందిపోటుసింహం — సుదర్శన్ 70.
ఇద్దరు మిత్రులు — చిత్రాజ

హిందీ :

వకీల్ కి సవాల్ — జయశ్రీ
మెరా బోల్ మేరా హాథీ — గోకుల్
షాకీన్ — నటీహీన్ 70
కర్తవ్య — మనోహర్
పఠాన్ — రామకృష్ణ 35. అల్కా, అనంద్.
అంగూర్ — సవ్‌రంగ్
బజార్ — ఆషా
షోలే — రామకృష్ణ 70
బాక్సర్ — సన్ని 35
సపన్ కా హత్యారీ — మహేశ్వరి.
మంజు సురాజ్ మీరా దీలక్ష్మి, విమల, అంజు, సైకి లెన్, కొణార్క్, శామ, రాజా దీలక్ష్మి
దేశ్ ప్రేమీ — వెంకటరమణ — 70
పనమ్ తేరా కసమ్ — రాయల్, షామ్, ప్రభాత్, సుధా దీలక్ష్మి
త్రిసీ-బే — ప్రభాత్ 35
దుష్మనీ — విక్రాంతి
దాన — ప్రభాత్ 70
ఖూన్ ఖరాబా — వ్యాస్
పంజాబ్ కా — అశోక్
ఏక్ హీబాల్ — కమల
నాగిన — సుధా 35
ఉమ్రాన్ జాన్ — దిలీప్
అనిదాత్ — లత
ఇన్ కార్ — మిథిపాలిస్

ఇంగ్లీషు :

గోల్ ఫింగర్ — ప్లెంగ్ 35
అరేబియన్ అడ్వెంచర్ — వనమేశ్వరి. నటరాజ్
బాండ్ ఆఫ్ మ్యూజిక్ - అమరావతి 70
లివ్ అండ్ లెట్ డై — అమరావతి (ప్రతిరాత్రి 8–30 గం.)
నైట్ వింగ్ — షహీన్ 35
మూవరీ మాన్ 11 — సంతోష్ 70
దారీ దాన — టివోలి
మూడ్ మూక్ — శ్రీనివాస 35
ఎ హెల్ ఆఫ్ అఫ్రికా — పాలా
పే అప్టు పెస్టు — లిబర్టీ
ఎయిర్ బోర్ 8(— సాగర్
ఫిస్ట్ ఆఫ్ ఫ్యూరీ — సంగీత్ 70
ది పెడ్యూలర్స్ — ప్రిన్సిలాండ్

మలయాళం :

దంద్రపింబం — టిటి హౌస్

ఉదయం సినిమాలు

తెలుగు :

వజ్రపుమొగుడు ఎక్షటూరా పెళ్ళాం — సుదర్శన్ 70
రాధా మై డార్లింగ్ — సుధా దీలక్ష్మి, మినర్వా.
జీవన జ్యోతి — కోణార్క్ 70
అలా ఉదీన్ అద్భుతదీపం. మనోహర్
అపూర్వుడు — తిరుమల
బాగ్దాది గజదొంగ — సంధ్య 35
పాతాళభైరవి — సత్యం 70
మంచి చెడ్డ — గోకుల్
వంశగౌరవం — విక్రాంతి.
నమ్మకద్రోహులు — మీరా
రంగూన్ రాజా — దేవి 70, చిత్రాజి
మాదాలు — వెంకటేశ్ 70
బందిపోటుసింహం — పారధేష్
పెళుగు పీడలు — శ్రీనివాస 35
మునలోడికి దనరా పండుగ — కిశోర్
సీతాకోక చిలుక — వెంకటరమణ
టిక్ టక్ టక్ — రాజేశ్వర్
ఇంటో రామయ్యా-వీధిలో కృష్ణయ్య — లత
గృహప్రవేశం — సంగం.

చార్మినార్ నుండి సవత్‌నగర్‌కి మినీ బస్సులు

హైదరాబాదు, మే 28 :

జూన్ మొదటి తేదీ నుండి ఆర్.టి.సి. చార్మినార్ నుండి సవత్‌నగర్ వరకు మినీబస్సులు నడుపుతారు. వీటిలో కండక్టరు ఉండడు. టిక్కెట్లు ముందుగానే కొనుక్కోవాలి. టిక్కెట్లు కౌంటర్లు బస్టాండు వద్దతీలో ఉంటుంది. ఈ బస్సుల మధ్యలో ఎక్కడ ఆగవు. 20 నిముషాల వ్యవధిలో బస్సులు నడుస్తాయి. ఈ బస్సులు వేరుగా వెళ్ళే ప్రయాణీకులకు మాత్రం విశ్రాంతి బస్సులు.

ఏజెంట్లు కావలెను

1983 బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. 50% కమీషను. 500 కొత్త డిజైన్లు ఆకర్షణీయమైన బోనస్ వివరాలు వ్రాయగలరు.

Ganesh Picture Palace
Post Box No. 247, Sivakasi.

ది ఆంధ్రా బ్యాంక్ లిమి.

రిజిస్టర్డ్ ఆఫీసు :
మొదటి అంతస్తు, సోమాజీగూడా
1–10–60/3, బేగంపేట,
హైదరాబాదు—16.

వార్షిక సర్వప్రతినిధి సమావేశం గురించిన నోటీసులో తెల్పివున్న సాధారణ వ్యాపార వ్యవహారములను చర్చించుటకు గాను ఈ కంపెనీ 58 వ వార్షిక సర్వప్రతినిధి సమావేశం 1982 వ జూన్ 24 గురువారం నాడు ఉ 10.30 గం.కు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ ఆఫీసులో జరుగునని ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది. ఈ సమావేశం నోటీసు సభ్యులకు విడివిడిగా పంపడమైనది. సమావేశానికు హాజరు కావటానికి వారియొక్క నోటు పేపరుదానికి అర్హతైన మెంబరు ఎవరికి బదులుగా హాజరై వోటు వేసేందుకు ప్రాక్సీలు నియమించుకోవచ్చును. ప్రాక్సీ మెంబరై వుండనవసరం లేదు.

కంపెనీ మెంబర్ రిజిస్టరు వారిదినం షెడ్ (బ్రూస్ హౌస్ బుక్) 1982 జూన్ 17 నుండి 1982 జూన్ 24 వరకు (రెండు రోజులు చేరి) మూసి వుంచబడును.

కోర్టు ఉత్తర్వులతో
ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ జరపున
కె. ఎల్. ఎన్ ప్రసాదు
డైరెక్టర్
స్థలం : హైదరాబాదు—500016.
తేది : 15–5–1982.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటి పారుదల మరియు విద్యుత్ శాఖ విభాగము
నీటి పారుదల శాఖ.
సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయము, చిత్తూరు.

టెండరు నోటీసు నెం. 2/82–83 ని పొడిగించుట

పని పేరు : చిత్తూరు జిల్లా, మదనపల్లి తాలూకా, పెద్దేరు రిజర్వాయరు—కొట్టాల గ్రామసమీపమ్ద కట్టుట.

పని పరిమాణం : డ్రైనేజి గ్యాలరీలో రంధ్రములు వేసి కర్టన్ గ్రౌటింగ్ చేయుట మరియు డ్రైనేజి రంధ్రములు వేయుట - Ch. 150 మీ. నుండి 500 మీ. వరకు.

1) టెండరు ఫారమ్‌లకొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరు తేది : 14–6–82 (సా. 5 గం. వరకు)
2) టెండరు ఫారమ్‌లు అభ్యసించగల తేదీలు : 16–6–82 నుండి 18–6–82 వరకు. (పని చేయు దినములలో, వేళలలో)
3) టెండర్లు తీసికొనే తేది : 2–7–82 (సా. 3 గం. వరకు)

గమనిక :— ఇతర నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు.

(సం) కె వి. రామమోహన్
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఇరిగేషన్ సర్కిల్, చిత్తూరు.

DIPR No. 975/C2/Adv II/82

Andhra Pradesh State Electricity Board

టెండరు నోటీసు

ఈ క్రింద వాహనములను 'ఉన్నవి ఉన్నట్లే' అనే పద్ధతిపై అమ్ముటకు సీలు వేసిన టెండర్లు ఈ క్రింది సంతకం దారునికి ది. 30–6–1982 వాడు లేదా అంతకు ముందుగా మ 1 గం. వరకు అందుకొనబడి అదేరోజు సా 4 గం కు తెరువబడును.

APX- 9668 వాంగార్డ్ Car (Vanguard Car)
APU—2316 డీజిల్ ఇంపాలా.

వాహనములను ఆఫీసు వేళలలో పనికి చేసుకోవచ్చును, అనక్తి గల టెండరుదారులు టెండరు స్పెసిఫికేషన్‌లకు గాను వాటి ఖరీదు క్రింద రు.15 లు పే ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఇ. బోర్డు పేర్న హైదరాబాదులో, ఏదేని షెడ్యూల్డ్ బ్యాంకుపై పొందిన డిమాండు డ్రాఫ్టునకు దఖలుపర్చి డిప్యూటీ మేనేజర్ (జనరల్ సర్వీసెస్—II) విద్యుత్ సౌధ, హైదరాబాదు నుండి ది. 15–6–1982 నుండి పొందవచ్చును. టెండరు స్పెసిఫికేషన్‌లు పోస్టు ద్వారా పంపవలసినచో అదనంగా రు 7 చెల్లించవలెను. ఏదేని పోస్టల్ ఆలస్యములకు ఈ క్రింది సంతకం దారు ఎట్టి బాధ్యత వహించరు. టెండరుదారు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద ఒకమారు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు చేయబడదు.

ఏ కారణములు తెలుపకుండగనే ఏదేని లేక అన్ని అభ్యర్థనలు అంగీకరించు లేదా తిరస్కరించు అధికారం ఎ.పి.ఎస్.ఇ.బి కు గలదు.

పోను : 30506
ఎక్స్‌టెన్షన్ : 240

(సం) జి. నరసింహదాస్
మేనేజర్ (జనరల్ సర్వీసెస్)

DIPR No. 321/C3/Advt-II/82.

వారసత్వంగావచ్చిన దీర్ఘాయుర్దాయం

బెల్గ్రేడ్ (యుగోస్లావియా) మే 28: కిరాణాలాగా అమ్మేవాడు ఆయుర్దాయంగా ఆయుర్దాయం అనేది ఆయుర్దాయం కాదు.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ శు. సప్తమి : శనివారం

1982 వ సం. మే 29, శనివారం, శు. సప్తమి : ప. 2 08, మఘ: రా. 11.31, వర్జ్యం : ప. 11.46 మొదలు 1.20 వరకు.

1982 వ సం. మే 30, ఆదివారం, శు. అష్టమి : ప. 1.14 పుబ్బ : రా. 11.36, వర్జ్యం : ఉ. 7.32 మొదలు 9.08 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ శు. సప్తమి : శనివారం

కలుషిత వాతావరణం

పార్టీ ఫిరాయింపుదారుల రాష్ట్రంగా పేరుమోసిన హర్యానా ఇప్పుడు ఆ పేరు నిల్పుకొనడమే కాక, ఇనుమడింపజేసుకుంటోంది. స్వప్రయోజనాల సాధనకు భయపెట్టి, అసహరించి, ఆశ చూపి శాసనసభ్యులను తమవైపు తిప్పుకొనడంలో ఆ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయపక్షాల నాయకులు ఆరితేరారు. 90 స్థానాలు కల శాసనసభలో కాంగ్రెసు(ఐ) 34 స్థానాలు మాత్రమే గెలుచుకో గలిగింది. అయినప్పటికి ఎక్కువ స్థానాలు గెలుచుకున్న ఏకైక పార్టీ అన్న మిషతో గవర్నర్ శ్రీ తపసే ఆ పార్టీ నాయకుడు శ్రీ భజన్ లాల్ చేత ముఖ్యమంత్రిగా పదవిస్వీకారం చేయించారు. అంతకు ముందు లోక్‌దళ్ నాయకుడు శ్రీ దేవీలాల్‌ను తన బలాన్ని నిరూ పించవలసిందని గవర్నర్ సూచించారు. ఆయన ఆ పని చేసే లోగానే ఏ కారణం చేతనో గవర్నర్ తమ మనస్సు మార్చుకుని శ్రీ భజన్‌లాల్‌కి ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టారు. బల నిరూపణకు శ్రీ దేవీలాల్‌కి ఇచ్చిన గడువును కూడా ఉపసంహరించుకున్న శ్రీ తపసే శాసనసభలో మెజారిటీని నిరూపించుకునేందుకు శ్రీ భజన్ లాల్‌కు నెలరోజులు పైగా గడువు ఇచ్చారు. గవర్నర్ చర్య అనుచి తంగా ఉన్నదనటంలో ఎలాంటి సందేహం లేకపోయినా, ఆ తరు వాత శ్రీ దేవీలాల్ ప్రభృతులు ఆయనపట్ల ప్రవర్తించిన తీరు వారి కీర్తిని పెంచేట్లుగా లేదు. ప్రతిపక్షాలవారు ఆ తరువాత రాష్ట్ర పతిని కలుసుకుని గవర్నరని బర్తరఫ్ చెయ్యాలని కోరటంలోనూ, రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరపాలని నిర్ణయించు కొనటంలోనూ వింత ఏమీలేదు. ఇది ఇలా ఉండగా సభ్యులను తమవైపు తిప్పుకొనడానికి ఇరుపక్షాల వారు అవాంఛనీయమైన పద్ధతులు అనుసరిస్తున్నట్లు వార్తలను బట్టి తెలుస్తోంది. కలుషితమైన ఈ వాతావరణంలో ఎత్తుకుపైఎత్తుగా శ్రీ భజన్‌లాల్ కొంతమంది ఫిరాయింపుదారులను కలుపుకుని 18మంది సభ్యులతో తమ ఏకసభ్య మంత్రివర్గాన్ని విస్తరించారు. ఇది ప్రతిపక్షాలవారికి పుండుమీద కారం చల్లినట్లుగా ఉంటుందనటంలో సందేహంలేదు. ఈ పరిస్థితు లలో వారు నిర్వహించదలచిన నిరసనప్రదర్శనలు దౌర్జన్య కాండకు దారితీసే ప్రమాదం లేకపోలేదు. రాజకీయాలు ఏ స్థాయికి దిగజా రినా, శాంతిభద్రతలను రక్షించడం ప్రభుత్వ కనీస కర్తవ్యం.

ఎగుమతుల తగ్గుదల

విదేశాలతో జరిపే వ్యాపారంలో భారతదేశం పరిస్థితి నానాటికి క్షీణిస్తోంది. 1978–79లో విదేశీ వాణిజ్యంలో భారత దేశానికి రు 1058కోట్ల 4లక్షలు లోటురాగా, 1979-80లో ఆ లోటు రు 2562 కోట్ల 99 లక్షలకు, 1980-81లో రు 5807.72 కోట్లకు పెరిగింది. 1981-82 సంవత్సరం మొదటి పదిమాసాలలో దాదాపు రు 4500కోట్ల మేరకు లోటు వచ్చినట్లు అంచనా వెయబడింది. దిగుమతుల విలువ పెరుగుతూండటం, ఎగుమతుల విలువ తగ్గు తూండటంతో ఈ పరిస్థితి ఏర్పడింది. గత రెండు సంవత్సరాలుగా భారతదేశం ఎగుమతులకు నిర్ణయించుకున్న లక్ష్యాలను సాధించ లేకపోతోంది 1981-82 సంవత్సరంలో రు 7100కోట్లు విలువ చేసే ఎగుమతులు చెయ్యాలని లక్ష్య నిర్ణయం చేసుకోగా, రు 6710కోట్ల విలువచేసే సరుకులు మాత్రమే ఎగుమతి చేయబడినట్లు వెల్లడి అయింది. అలాగే 1981-82 సంవత్సరంలో రు 8400 కోట్లు ఖరీదు చేసే సరుకులు ఎగుమతి చెయ్యాలని నిర్ణయించుకోగా, సంవత్స రంలో మొదటి పదిమాసాలకు సంబంధించి అందిన వివరాలనుబట్టి రు 5964 కోట్ల 90 లక్షలు విలువ అయిన సరుకులు మాత్రమే ఎగుమతి అయినట్లు తేలింది. నిర్ణీతలక్ష్యం నెరవేరాలంటే సంవత్స రంలో మిగిలిన రెండు మాసాలలో నెలకు రు 1400కోట్లు విలువగల సరుకులు ఎగుమతిచేసిఉండాలన్నమాట. ఈ ఏడాదిలోనే అత్యధి కంగా ఎగుమతులు జరిగిన 1981 ఏప్రిల్‌మాసంలోనే రు 676 కోట్ల సరుకుల ఎగుమతి కావడాన్నిబట్టి, సంవత్సరం ఆఖరులోని మిగతా రెండు మాసాలలో అంతకు రెట్టింపు విలువచేసే సరుకులు ఎగుమతి అయిఉంటాయని ఊహించటం కష్టం. ఎగుమతులు ఆశించిన మేరకు జరుగకపోవడానికి దేశంలో పరిస్థితులు, విదేశాలలో ఎదుర్కొనవలసి వచ్చే పరిస్థితులు కారణమని వేరే చెప్పనక్కరలేదు. దేశంలో వస్తూ త్పత్తి తగినంతగా పెంచటంతోపాటు విదేశీ పోటీకి తట్టుకుని వాటిని ఎగుమతి చేయగలగాలి. ప్రత్యామ్నాయంగా వినియోగించుకొన దగు వస్తువులను దేశంలోనే కనుగొని, ఉత్పత్తి చేసి దిగుమతులు తగ్గించుకోవాలి. ఎగుమతులు పెరిగి, విదేశీ వాణిజ్యంలో అసమాన స్థితిని తొలగించుకొనినంతవరకు అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి ఎంత సహాయం పొందినా ప్రయోజనం ఏమీ ఉండదు.

రసాయనిక ఎరువుల నిల్వలు ఎక్కువైపోతున్నాయా ?

"దేశంలో రసాయనికఎరువుల వాడకం సగటున సంతృప్తికరంగా లేదు" అన్న విషయం నిర్వివాదాంశం. కేంద్రమంత్రిత్వశాఖ దేశంలోని రాష్ట్రాలన్నింటికి ప్రతి సంవత్సరానికి ఎరువులవాడకం పెంచే విషయమై లక్ష్యాలను స్థిరీకరించి ఆయారాష్ట్రాలకు ఎరువులపంపిణీ జరుపుతుంది. అయితే తమలక్ష్యాలను చేరుకోవటంలో దాదాపు అన్ని రాష్ట్రప్రభుత్వాలు విఫలమైనట్లు కన్పిస్తుంది. దీనితో ఎరువులపరిశ్రమ సంకటస్థితిలో పడినది మార్కెట్టులో ఉన్న నిల్వలను కదిలించేందుకు ఉత్ప త్తిని తగ్గించుకోవటంతప్ప ప్రత్యా మ్నాయమార్గం కనబడటంలేదు

రాబోయేఖరీఫ్ సీజనుకు 8మిలియన్ టన్నుల ఎరువులు అవసరమైతే 8మిలి యన్‌టన్నుల దాకా అందుబాటులో ఉన్నాయి. ఎరువులపంపిణీ ఏజన్సీలు చాలావరకు అధికనిల్వలు కల్గిఉండ టంతో మార్చినుంచి కేటాయించిన సరు కును తీసుకోలేకపోతున్నాయి. ఈ సంవత్సరం దిగుమతులను తగ్గించినప్ప టికి దేశంలో తయారయ్యే ఎరువులే రైతుల పొలాలలోకి చేరే పరిస్థితులు కనపడటంలేదు. అదనంగా లభ్యమౌ తున్న 2మిలియన్‌టన్నుల రసాయనిక ఎరువులను ఎక్కడికి ఏ విధంగా పంపాలో తెలియని అయోమయస్థితిలో ఎరువుల తయారీదారులు ఉన్నారు. నిల్వచేయటానికి అవసరపు గోదాముల సౌకర్యంలేదు. రవాణాచేసేపద్ధతి, పంపిణీవిధానం ఎరువులరంగాన్ని మరీ సంక్లిష్టస్థితిలో పడవేస్తున్నాయి. కాని ప్రభుత్వం ఈ పరిస్థితిగురించి ఏమీ తెలియనట్లుగానే ఉంటున్నది.

1980–81 వ సంవత్సరంలో ఎరు వుల వాడకం పెరుగుదల 18 శాతం వరకు ఉండాలని నిర్ణయించగా అది 5 శాతానికి మించలేదు. గత సంవత్స రంలో ఎరువుల వాడకం పెరుగుదల 2.7 శాతం వరకు ఉన్నది. గత సంవత్సరపు ఫలితాల దృష్ట్యా అధైర్య పడవద్దని ఈ సంవత్సరానికి ఎరువుల వాడకం పెరుగుదలరేటు లక్ష్యాన్ని 22 శాతం వరకు ఉండాలని కేంద్ర మంత్రిత్వశాఖ నిర్ణయించింది. కాని ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మాత్రం ఈ సంవత్సరం కూడా పెరుగుదల రేటు 7 శాతానికి మించి ఉండబోదని అభిప్రాయపడు తున్నది.

ఎరువుల వాడకం పెరుగుదల రేటును వ్యవసాయాభివృద్ధికి ప్రమా ణంగా తీసికొని అధిక కోటాల కోసం కేంద్రాన్ని అడగటం రాష్ట్రాలకు అల వాటు అయిపోయింది. కాని రాష్ట్ర ప్రభుత్వాలవద్ద యిప్పటికి 80 శాతం నిల్వలున్నట్లు తెలుస్తున్నది. అయితే ఆ యా రాష్ట్రాలకు కేటాయించిన వంతును తీసుకోమని కేంద్రం రాష్ట్రా లను ఆదేశిస్తుంది.

ఉత్తరప్రదేశ్‌లో ఈ సంవత్సరం మార్చి నెలాఖరుకు 25,000 టన్నుల ఎరువులు ఉండగలవని చెప్పింది ఆ రాష్ట్ర ప్రభుత్వం. అయితే ఎరువులు అమ్మడంలో విఫలమైనట్లుగా ప్రస్తుతం ఆ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేస్తున్నది. యింకా 1,62,000 టన్నుల ఎరువులు నిల్వఉన్నట్లు చూపి స్తున్నది. జమ్ము–కాశ్మీర్ వ్యవసాయ శాఖ డైరెక్టరు చేసిన తనిఖీల ద్వారా యింకా ఆ రాష్ట్ర సహకార సంస్థలలో రాబోయే సీజన్‌కు చాలినన్ని ఎరువులు ఉన్నట్లు తెలుస్తున్నది. పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో కూడా పరిస్థితి యిదే విధంగా ఉన్నది. పంజాబ్ మార్క్‌ఫెడ్ సంస్థ మార్చి నెలాఖరుకు 9,000 టన్నులవరకు నిల్వలు వుండ గలవని తెలియచేసింది. అయితే ప్రస్తు తం 39,000 టన్నులవరకు నిల్వలు చూపిస్తున్నది. హర్యానాలో కూడా 4,000 టన్నులవరకు నిల్వలు ఉండ గలవని భావిస్తే ప్రస్తుతం 21,000 టన్నులవరకు ఉన్నట్లు తెలుస్తున్నది.

రాష్ట్ర ప్రభుత్వాలు తమ నిల్వలు తక్కువస్థాయిలో ఉండగలవని అంచ నాలు వేసి చెప్పటంతో రాష్ట్రప్రభుత్వాల మీద కేంద్రప్రభుత్వం సత్యదూరమైన లక్ష్యాలను చేరుకొమ్మని ఒత్తిడి తీసుకు వస్తుంది. అంతేకాకుండా ఆయా రాష్ట్రా లకు కేటాయించే కోటాలు అవసర మైన పరిమాణాన్ని బట్టి కాకుండా యిష్టంవచ్చినట్లుగా యిస్తడం జరుగు తున్నది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ లక్ష్యాలను ఎందుకు చేరుకోలేక పోయాయి అనే ప్రశ్న ఉదయించ వచ్చు. బహుశా ఎరువుల ధరలు విప రీతంగా పెరగడం ఒక ముఖ్య కార ణంగా కనిపిస్తున్నది. 15నెలల కాలం లోనే 62 శాతంవరకు ఎరువుల ధరలు పెరిగాయి.

వ్యవసాయ మంత్రిత్వశాఖ, పెట్రోలియం రసాయనాల మంత్రిత్వ శాఖలతో ఎరువుల పరిశ్రమ ముడిపడి ఉన్నది. ఈ రెండు మంత్రిత్వశాఖలు ఈ విషయమై అంతగా పట్టించు కోవటంలేదు. ఎరువుల లెవీని తరచూ మారుస్తుండటంతో పరిశ్రమదారులకు ఇబ్బందిగా ఉంటున్నది. అనేకరకాల ఎరువులకు 71 నుండి 94 శాతంవరకు రైల్వే సర్ ఛార్జీలు పెరగడంతో దాని ప్రభావం ఎరువుల అమ్మకపు ధరమీద పడుతున్నది. ఎరువులను ఎందుకు నిత్యావసర వస్తు వుల కూటమిలోకి చేర్చలేదో అర్థం కావడంలేదు. ఆహారవస్తువులకు లాగే రైల్వేఛార్జీలు ఉగ్గింపు అమ్మకపు పన్ను ఖనిజాయింపు ఉండాలి.

కేంద్రం మరియు రాష్ట్రప్రభుత్వాలు ఎరువులవాడకపు పెరుగుదల విష యమై తర్జనభర్జనలు చేసుకుంటూఉంటే పరిశ్రమదారులు ఉత్పత్తిస్థాయిని తగ్గించడం ప్రారంభిస్తున్నారు. ఎరు వుల వాడకం పెరగకపోయినచో ఉత్పత్తి, ప్రస్తుతం ఉన్నవిధంగా ఉన్న నిల్వలు పెరిగిపోతాయని భయపడు తున్నారు. సరియైనవిధానాలు అవలం బించకపోతే సగటుఎరువుల వాడకపు రేటు బాగా తగ్గిపోయే ప్రమాదంఉంది. కాబట్టి ప్రభుత్వం ఎరువులవినియోగం పెంచుటకు తగుచర్యలు తీసుకోగల దని ఆశిద్దాం.

—కరెడ్ల వేణుకృష్ణ.

రోడ్డు రవాణా చార్జీలు పెంపుదల న్యాయమా ? - 2

(గత సంచిక తరువాయి)

గతంలో అంటే 1980 లో బస్సు చార్జీలను పెంచేటప్పుడు కూడా పెరుగుదల నష్టాలను భర్తీ చేయ గానికి అని అన్నారు. మరి బస్సు ఛార్జీలు పెంచిన తరువాత ఆదాయం పెరిగి వుండ లేదా ? లేక పెరిగిన ఆదాయాన్ని ఆర్. టి. సి. గాలి క్రింది వందికొక్కులు తినేశాయా ? కేవలం చార్జీలవల్ల పెరుగుదలవల్లనే ఆదాయం పెరిగి నష్టాలు పూడతాయనుకుంటె అసలు ఈ సారిపెంపుదల అవసరమే లేదు. ఇదివరకటి పెంపుదలే చాలు. ఆర్. టి. సి.కి నష్టాలు నష్టాలు అని బాకా ఊదటంకంటె ఆర్. టి. సి. యాజమాన్యం మరియు దానిని నడిపే ఆం. ప్ర. ప్రభుత్వము కొన్ని నిర్దిష్ట మైన చర్యలు చిత్త శుద్ధితో తీసు కోవాలి. ఈ విషయంలో మనము ఒక తెలుగు సామెతను గుర్తు చేసు కోవాలి. "మనస్సున్నంటె మనవు ఉంటుంది."

అసలు కార్పొరేషన్ ఏర్పడ్డ ఆశ యాన్ని మనం చూచినట్లయితే ప్రజలకు చౌకగా ఒక సమన్వయమైన సరిపోయే అంత రవాణా సౌకర్యాన్ని కలుగజేయ టం కార్పొరేషన్‌విధి అని అది ఏ చట్టం ద్వారా అయితే ఏర్పడ్డదో రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ యాక్టు 1950 అదేచట్టం నిర్దేశిస్తుంది.

ప్రజలకు చౌకగా రవాణాసౌకర్యా లను కలుగ జేయకపోగా వారినడ్డి విరగకొట్టడానికి ప్రభుత్వం పూను కోవటం ప్రజల యెడల ఈ ప్రభుత్వా నికివున్న ప్రేమకు నిదర్శనం. ఎ. పి. యస్. ఆర్. టి. సి. గతంలో అనగా 1980 రవాణ చార్జీలను పెంచ లన్నపుడు (పెంచిందికూడా) సంస్థలో పనిచేసే కార్మిక సంఘాలు వామ పక్షాల ఇంకా ఇతరరాజకీయ పార్టీలు సంస్థ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి అనేక నిర్దిష్టమైన ప్రతిపాదనలు చేశాయి. విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. అయితే నిర్దిష్ట మైన సూచనలన్నియు చెవిటివాని చెవిలో శంఖంవూదినట్లు అయ్యాయి. చిత్తశుద్ధితో కనుక ప్రభుత్వం కార్మిక సంఘాల రాజకీయ పార్టీల నిర్దిష్ట మైన సూచనలు అమలు జరపడానికి పూనుకొని ఉండినట్లయితే ఈ పాటికి కార్పొరేషన్ నష్టాలతో కాకుండా లాభాలతో నడిచేది.

అయితే నష్టాలు కేవలం ఒక్క ఎ.పి.ఎస్ ఆర్.టి.సి.కే వస్తున్నాయా ?

ఈ దేశంలో ఉన్న రవాణా కార్పొ రేషన్ లన్నియు నష్టాలలోనే నడుస్తు న్నాయి. ఈ మాటలు చెప్పేది ప్రతి పక్ష రాజకీయ పార్టీలుకాదు. సాక్షాత్తు దేశం మొత్తం మీద కల సుమారు 50 రోడ్డు రవాణాసంస్థల జనరల్ మేనేజరు, రవాణా మంత్రులు81 లో ఢిల్లీలో సమావేశమై పాపం అక్కడ వాపోయారు. 1981 నాటి కదేశం మొత్తం మీద ఉన్న 50 ప్రభుత్వ రవాణా సంస్థలకు వారసి 650 కోట్ల నష్టంవచ్చాయని చెప్పారు. అంటే నష్టాలు కేవలం ఎ. పి. యస్. ఆర్. టి. సి. కాదు. మిగతా అన్ని రాష్ట్రాలన్నీ ఇంతే. ఉదా : ఢిల్లీ 158 కోట్ల రూపాయలు, కలకత్తా రు. 109 కోట్లు ఈ విషయాన్ని కొస్తే 1981 వరకు మన ఆర్. టి. సి. కేవలం 40 కోట్లు మాత్రమే నష్టం వచ్చింది. ఇదికూడ అంకెల గారడీ అని గతంలో పాత జనరల్ మేనేజర్‌గారు శ్రీ పి. జగన్మోహన్ గారు బహిరంగంగానే చెప్పారు. సందర్భం : గౌ. గోకారామస్వామిగారు రవాణామంత్రి గారు వచ్చినపుడు కార్పొరేషన్ నష్టం నష్టం అని అంటున్నాము. ఎ. పి. యస్. ఆర్. టి. సి. తాంటె పెద్ద సంస్థలు లెక్కలలోఅలాగే చూపుతాయి. గాని వాస్తవానికి అంత నష్టం ఉండ దని చెప్పారు. ఇంకా అనేక సందర్భా లలో శ్రీ పరకాల శేషావతారంగారు ఇప్పటి జనరల్ మేనేజర్ శ్రీ పి. యస్. రామమోహన్‌రావుగారు ఆర్థిక పరిస్థితి మెరుగు పడిందని పత్రికాముఖంగా సెలవిచ్చారు. ఏది ఏమైనా ఆర్. టి. సి. కి స్వల్పంగానైనా నష్టాలు వస్తు న్నాయనేది నిర్వివాదాంశం.

ఎ. పి. యస్. ఆర్. టి. సి. కి నష్టాలు రావటానికి గల కారణాలు

1. ఆర్. టి. సి. రూట్లలో ప్రయ వేటు ఆపరేటర్ల చొరబాటు.
2. అధికంగా ఉన్న మోటారు వెహి కల్ పన్నులు.
3. గ్రామ గ్రామానికి బస్సుపథకం.
4. సిటీ సర్వీసులో కలెక్షనుల వల్ల నష్టాలు.
5. ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థు లకు ఇస్తున్న రాయితీలు.
6. వాహనాల భాగాల ధరల పెంపు దలలు
7. స్టార్పు కొనుగోలు నిర్వహణ లలో జరిగే అవకతవకలు.
8. యాజమాన్యపు దుబారా ఖర్చులు
9. పాత బస్సులను రోడ్డుమీద తిప్పటం, రోడ్లు సరిగా లేకపోవటం

ఆయిల్ ధరలు ప్రభుత్వం తనకు యిష్టం వచ్చినపుడల్లా పెంచటం వలన ఆర్.టి.సి. పై అధికంగా భారం పడుతుంది. క్రితం సంవత్సరం ఒపెక్ దేశాలు ఆయిల్ ధరలు తగ్గించటం వలన కేంద్రప్రభుత్వానికి కనీసం రూ. 1000 కోట్లులాభంఅవుతుందని అధికార్లు అంచనా. నిజంగా ప్రభుత్వం కనుక జాతీయం చేయబడిన రవాణా సంస్థల ఆర్థిక స్థితి గతులను మెరుగుపరచ దలచితే తనకు అదా అయిన 1000 కోట్ల రూపాయలలో కొంతతో కొంత భాగాన్నయినా ప్రభుత్వ రవాణా సంస్థ లకు బదలాయించ వలసి ఉండేది. రవాణా సంస్థలకు సరఫరాచేసే ఆయిల్ మీద ఎక్సయిజు సుంకాన్ని తగ్గించినా కొరతమేరకు ఉపశమనం కలిగి ఉంతిది ఆయిల్ పంపిణీల కనీసం రవాణా సంస్థలకు హోల్‌సేల్ డీలర్ల హోదా కల్పించినా ఆర్. టి. సి. కి ఆయిల్ మీద ఖర్చు తగ్గుతుంది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సేల్స్ టాక్స్‌మీద రాయితీ యిచ్చిన మాదిరిగా మన ఆర్. టి. సి. కి యిచ్చిన కొంత ఉపశ మనం కలిగి ఉండేది.

ప్రభుత్వ రంగంలో ఛాసీసులు గముకు తయారు చేసినట్లయితే అధిక ధర లకు టాటా, బిర్లాల దగ్గర ఛాసీసులు కొనుగోలుచేసే అవసరము ఉండదు. దానివలన కొంత ఆదాయం తగ్గుతుంది. టయిరు, ట్యూబుల విషయం కూడ అంతే. అసలు ఎ.పి. యస్. ఆర్. టి. సి. భాగస్వామిగా మంగళగిరిలో ఒక టంబరుల ఫ్యాక్టరీని పెట్టాలని తలంపు ప్రభుత్వానికి ఉండేది. అయితే అది ఆచరణలోకి రాకపోవట వలన అధిక ధరలకు టయిరులు ట్యూబు లను బయట కొనవలసి వస్తుంది. ఆర్. టి. సి. అనుబంధంగా చిన్న పరిశ్ర మలను ప్రోత్సహించినట్లయితే స్పేర్ పార్టు విషయంలోకూడ కొంత ఆదా చేయవచ్చు.

—ఇంకా వుంది—

—దుట్టా అప్పారావు
కోశాధికారి
(ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్)

కలకత్తా కబుర్లు

1910 దాకా కలకత్తా భారతదేశానికి రాజధానిగా ఉండటంచేత అన్ని రంగాలలోను బెంగాలీలది పై చెయ్యిగా ఉండేది. "నేటి బెంగాలీల ఆలోచనలు రేపు ఇతర ప్రాంతాలలో తలెత్తుతాయి" అన్నారు గోపాలకృష్ణ గోఖలే. గట్టిగా మాట్లాడేవాళ్లను సురేంద్రనాథ్ బెనర్జీ లేక బి. పి. ఎ. చంద్రపాలుతో పోల్చటం మామూలు విజ్ఞాన సమర్పణకు: అచట ఇంపీరియల్ లైబ్రరీ (నేడుదానిని జాతీయ గ్రంథాలయమంటున్నారు) ఉంది. బ్రిటిషు వర్తకులకు ప్రధాన కేంద్రము, విప్లవ కారులకు కార్యరంగము కూడాను. అంటి విశ్వ విద్యాలయం బ్రిటిషు సామ్రాజ్యంలో పెద్దది.

లోగడ నేను హైదరాబాదు సంస్థాన మందు ఆంధ్రుల ఆగచాట్లను గురించి ఢిల్లీలో రంగయ్యరు సంపాద కత్వాన వెలువడుతున్న "రాయస్ వీక్లీ"కి వ్రాసిన సుదీర్ఘ వ్యాసాన్ని రామానంద చటర్జీ తమ "మాడరన్ రివ్యూ"లో సమీక్షించుటచేత ఆయనను చూడటానికి వెళ్లాను. ఆయన బ్రహ్మ సమాజస్థుడ వటంచేత రఘుపతి వెంకటరత్నంనాయుడు కందుకూరి వీరేశలింగంగార్లంటే గౌరవం. నాకు బ్రహ్మసమాజం అంటే అభిమానం లేదు. నా వ్యాసాలను మాత్రం తమ పత్రికలో తరుచు ప్రచురిస్తూ ప్రోత్స హించారు. తత్రాపి శాంతినికేతన మందు రవీంద్ర కవీంద్రుడు ప్రచురించే "విశ్వ భారతి క్వార్టర్లీ"లోకూడ నా వ్యాసాలు చోటు చేసుకున్నాయి. కోటలోపాగా వేసి నట్లయింది.

ఆచార్య ప్రఫుల్లచంద్రరాయిని తొలుత మా తండ్రిగారితో కాకినాడ కాంగ్రెసుకు వెళ్లినపుడు చూచాను. కలకత్తాలో సన్ని హితుడనయ్యాను. ప్రతిరోజూ సాయంకాలం ఎస్సనేడుకు వదిమంది యువకులు వెంట రాగా షికారు వచ్చేవారు. నేనూ వారితో కలసేవాడిని. కుర్రవాళ్లు పెద్దలతోను పెద్దవాళ్లు కుర్రవాళ్లతోను కలసి కాల క్షేపం చేస్తే ఉభయతారకమని చెప్పేవారు. ఆజన్మ బ్రహ్మచారి అవుటచేత చరమ దశలో శకుంతలారావుశాస్త్రి సేవ చేశారు.

కుమారి శకుంతల సాక్షాత్తు చదువుల సరస్వతి. ఆమె తండ్రిగారి స్వస్థలం పశ్చిమ గోదావరిజిల్లా పాలకొల్లుసమీపానగల కార్ల మూడి. ఆయన ప్రాథమిక పాఠశాలలను తనిఖీచేస్తే సూవరు వైజరుగా పనిచేస్తూ వీరేశలింగంగారి ప్రోత్సాహంతో వితంతు వివా హం చేసుకున్నారు. కృష్ణమూర్తి, శకుం తల, జన్మించగానే భార్యభర్త లిద్దరు స్వల్ప వ్యవధిలోచనిపోయారు. శ్రీ హేమచంద్ర సర్కారు అనే బ్రహ్మ సమాజికుడు ఈ ఉభయులకు విద్యాబుద్ధులు చెప్పించారు. కృష్ణమూర్తి లండన్ విశ్వవిద్యాలయంలో డి. ఎస్. సి.(రసాయన శాస్త్రము)పట్టా తీసుకుని నాగపూరునందు సైన్సు కాలేజి ప్రిన్సిపాలుగా ఉండేవారు. శకుంతల గొప్ప సంస్కృత విద్వాంసురాలై కలకత్తా విశ్వ విద్యాలయంనుంచి 'శాస్త్రి' బిరుదాన్ని స్వీకరించిన తొలి మహిళ. తర్వాత ఆక్సు ఫర్డులో రీసెర్చిచేసి డాక్టరేటు తీసుకుని జపాను, అమెరికాలో సంస్కృత ప్రచారం చేస్తూ పుస్తకాలు రచించి 1961లో పరమపదించారు.

ప్రాంతీయాభిమానం పెచ్చరిల్లుతున్న రోజులవి. సుప్రసిద్ధ పదార్థ విజ్ఞానవేత్త నోబెల్ బహుమతి గ్రహిత అగు శ్రీ సి.వి. రామన్ తమ రీసెర్చి సంస్థలో బెంగాలీలకు కాక దాక్షిణాత్యులకే ప్రాధాన్యమిస్తున్నా రని పత్రికలలో విమర్శలు వచ్చేవి. రామ న్‌కు తెలుగువారి యెడ ప్రత్యేకాభిమానం. సూరి భగవంతంగారు కుడిభుజంలా ఉండే వారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో రామను తమ ఆచార్య పదవికి రాజీనామా యిచ్చి బెంగుళూరు సైన్సు ఇన్‌స్టిట్యూటు డైరెక్టరుగా వెళ్లి పోయారు. సర్వేపల్లి రాధాకృష్ణగారంటే కూడ బెంగాలీలకు కిట్టేదికాదు.

కలకత్తా విశ్వవిద్యాలయమందు అర్థ శాస్త్రంలో ఆచార్య బి. రామచంద్ర రావు అనే ఆంధ్రుని పేరు మారు మ్రోగేది. ఆయనను సర్ సంతోషు ముఖర్జీ ఉపాధ్య క్షులుగా ఉండగా ఎంపిక చేశారు. శ్రీ మాల ఆదిశేషయ్యస్కాటిష్ చర్చి కాలేజీలో ఆర్థిక శాస్త్రోపన్యాసకులుగా ఉండేవారు. వీరి తల్లితండ్రులు క్రైస్తవం స్వీకరించిన ఆంధ్ర బ్రాహ్మణులు. ఇటీవల ఆదిశేషయ్యగారు న్యుఢిల్లీ విశ్వవిద్యాలయోపాధ్యక్షులుగా పని చేసి రాజ్యసభ సభ్యులుగా నియమితు లయ్యారు.

సర్ సి. పి. రామస్వామి అయ్యరు న్యాయశాస్త్రమందు "టాగూరు స్మారక ఉపన్యాసాలు" ఇవ్వటానికి వచ్చారు. ఆయ నను చూడగానే "అకార పద్మశ ప్రజ్ఞ ప్రజ్ఞయా సద్భశగమ," అనే కాళి దాసు సూక్తి గుర్తు వచ్చింది. నింత కాలకు చుట్టుముట్టిన విద్యార్థులమాటి "మీ పున్నాలు నా కార్యదర్శి చిదంబరాకివ్వండి, వాటి మీద నేను సావుకారుగా సంతకాలుచేసి రిజిస్ట్రారు కార్యాలయా నికి రేపు పంపుతాను, మీరు అచటినుంచి తీసుకోవచ్చు" అని నన్ను తమ కారులో బసకు తీసుకుని వెళ్లారు. కాఫీ త్రాగా ఘష్టాగోష్ఠిలో దిగారు. "దొరలమెప్పును పొందిన మీరు జాతీయ దుస్తులు ధరిం చటం బాగుంది" అన్నాను" అవును నేను తొలుత దొరలను అనుకరించి వేషానికి వేలు తగలేశాను. అవమానం వేషాన్ని మారటంచేత నేను వేషకు పడేవాడిని. చివరకు విసుగువచ్చి జాతీయ దుస్తు లు ధరించటం మొదలు పెట్టాను. ఇప్పుడు ప్రాణం హాయిగా ఉంది." అన్నారు.

(ఇంకా ఉంది)

-పండ్రంగి రాజేశ్వరరావు

దినఫలం

29-5-1982 శనివారం
శక సం. 1904 జ్యేష్ఠం– 8

* మేషం : సుఖశాంతులు లోపిం చటం. ఆలోచనలుసాగకపోవటం చేతి తందవలసిన ద్రవ్యం అందకపోవటం చికాకులకు నెలవైనదినం, జాగ్రత్త అవసరం.
* వృషభం : మీకు ముఖ్యరంగాలలో మరీ చెప్పాలంటే, రాజకీయ సాంఘిక రంగాలలో అనుకొననివిధంగా మేలు చేకూరగలదినం, శ్రమకుదగ్గ ఫలిత మున్నది.
* మిథునం : ఏ ప్రయత్నమైనా సఫ లమే. ఎక్కడికివెళ్లినా లాభదాయకమే ఏ రంగంలో అనుభవంఉన్నా శ్రమిస్తే మేలు చేకూరుతుంది.
* కర్కాటకం శ్రద్ధతో పనులకు దిగండి. ఒకటి రెండు తప్పక పూర్తి కాగలవు. కనీసం రాకనిలచిన డబ్బు అయినా చేతికందే మార్గమున్నది.
* సింహం మీవలన మేలుపొందిన ఒకానొకమిత్రుడు సహాయం చేయ నున్నాడు, గ్రహించి అందుకోండి, వ్యాపారం యథాతథం. కుటుంబానందం సంభవం.
* కన్య : దాలదినాలుగా చేయాలను కొన్న ప్రయాణం ఈదినం నెరవేరు తుంది. వ్యాపారవిస్తరణ ఈదినం నెర వేరుతుంది. వ్యాపారవిస్తరణ కార్య క్రమమందు మీకు విజయమే.
* తుల : సామాన్య విషయంకూడా, జరుగక తలనొప్పిపుట్టిస్తుంది శ్రద్ధతో కాలక్షేపం చేయాలిసినదినం. అధిక వ్యయ సూచకదినంకూడా.
* వృశ్చికం వస్తుసేకరణకు అను కూలమే. అలా అనికొన్నవి పోగొట్టు కోకండి. ఏదోవిధంగా యిబ్బందికలిగే మార్గం కనిపిస్తున్నది. జాగ్రత్త.
* ధనుస్సు వస్తువాహనాలు కొను గోలుచేయాలని ఆలోచిస్తారు, ఒకానొక మిత్రునిసాయంతో మీకు ద్రవ్యాదాయం ఉంటుందని చెప్పవచ్చు.
* మకరం మీరు వ్యాపారస్థులయితే చిక్కుల్లోపడకుండా చూచుకోవాలి. వ్యవహారం ఎడైనా ముగియకఉంటే సానుకూలంచేసికోండి. ముగుస్తుంది.
* కుంభం సర్వతో దిగ్విజయం, వ్యాపారంలో సత్ఫలితం అందిపుచ్చు కొన్నట్లు లభ్యం లాభదాయకదినమే, ఒకానొకవిషయంలో మిత్రులేకబాంధవ సహాయం సభ్యం.
* మీనం ఎవరికో సహాయం చేయ బోయి యిబ్బందులకు గురికాగలరు. మీతో స్నేహంగాఉండే యిబ్బందుల పాలు చేయాలనిచూస్తారు. గ్రహించాలి రాజకీయవాదులకు మేలు చేకూరేదినమే.

విద్వాన్ కోటనత్యరింగయ్యశాస్త్రి

మా ఊరిసమస్య

రాజులతురంగి

జనాభా 5000 కాని మా ఊరిలో గ్రంథాలయంలేదు.

[నిన్నటి సంచిక తరువాయి]

66

కావిళ్ళలోనికి సాగిపోయాయి. పారాచాకీల కడ నెలవుపుచ్చుకుని మదారి కూడా వాటిని అనుసరించాడు.

ఈ తంతు నెలరోజులుగా జరుగుతోంది. జబ్బుపడినశివాజీ గ్రహశాంతికై పూజా పునస్కారాలుచేసి బ్రాహ్మణులకు పండ్లూ, మిఠాయిలు పంచడానికి ఔరంగజేబ్ సమ్మతించాడు. అర్చులకై అరవై వేల రూపాయ రాజా శివాజీకి అప్పుగా ఇచ్చిఉన్నాడు రామ్‌సింగ్. దానికి నైవేద్యంగా అర్పించిన పండ్లూ మిఠాయిలూ మళ్ళీ వెలుపలికి తీసుకువెళ్ళి బ్రాహ్మణ వాడిలో పంచిపెట్టడం రివాజు.

మొదట్లో లోపలికి వచ్చేటప్పుడు వెలుపలికి పోయేటప్పుడు ద్వారంవద్ద జల్లెల్ని తలక్రిందులుగా సోదాచేశారు మొగల్ సిపాయీలు. ఇటీవల నాలుగైదు రోజుల్నుంచి అసలు సంగతే పట్టించుకోవడం మానివేశారు. కాకపోతే తక్కినంత బొక్కడం మాత్రం అలవాటు చేసుకున్నారు.

మోతగాళ్ళు గదిలోవల జల్లలు దించారు.

"ఈరోజు ముగిసేసరికి ప్రొద్దుక్రుంకుతుంది. కనుక మీరు చీకటి పడ్డాకనే తిరిగిరండి" అన్నాడు మదారి.

"చిత్తం" అంటూ కావడివాళ్ళు వెళ్ళిపోయారు.

కాప్పేపు గదిలో భయంకర నిశ్శబ్దం ఆవరించింది.

మదారి మొహతర్ గది అంతా కలియజూశాడు.

శివాజీ శయ్యపై కూచుని భవానీ విగ్రహం వైపు ఏకాగ్రంగా దృష్టి సారిస్తున్నాడు. శంభాజీ తండ్రి ముఖం వైపూ, భవానీ విగ్రహం వైపూ మార్చి మార్చి చూస్తున్నాడు. హీరాజీ ఫర్జంద్ శివాజీ పాదాలపైనే దృష్టి కేంద్రీకరించి వున్నాడు.

నిరాజ్, రఘునాథ్ త్రియంబక్ నిన్న సెలవుతీసుకుని వెళ్ళిపోయారు.

ఇప్పుడు గదిలోని వ్యక్తుల్లో ఒక మదారి వదనం మాత్రమే ప్రశాంతంగా అంతులేని విశ్వాసంతో తొణికిసలాడుతోంది. తక్కిన ముగ్గురూ గాంభీర్యం మూర్తీభవించినట్లు కనిపిస్తున్నారు.

మదారి చూపులు హీరాజీ ఆకృతిమీదనే ఉన్నాయి.

హీరాజీ పోలికన్నీ శివాజీవే. వెనక నుండి చూస్తే అచ్చు శివాజీయే అనుకూనేట్లు ఉంటాడు. ఎంతైనా అతడూ షాజీ కుమారుడేగదా!

"ఇన షా అల్లా!" అంటూ చేతులు జోడించాడు మదారి.

తక్కిన ముగ్గురూ చివాలున అతనివైపు తలలు త్రిప్పారు

"ఏమిటి మదార్?" అన్నాడు శివాజీ

"అల్ హమ్దులిల్లాహి రబ్బుల్ ఆలమీన్! అంతా దేవుని దయ ప్రభూ!" అన్నాడు మదారి ఆనందంతో పరవశించిపోతూ.

"ఏమిటి విషయం చెప్పు మదార్

"ఇంతకింతై ఏముంటుంది ప్రభూ? తమరిని ఆగ్రా తీసుకువచ్చి బందించిన ఆ దైవమే తప్పించడానికి కూడా ఇంత వక్రమైన మార్గం ఏర్పాటు చేశాడు గదా

"మార్గమా?

"అవే ప్రభూ తమరు పన్నిన పథకం గురించే పలుకుతున్నాను. హీరాజీగారి ఆకారం.....అన్నాడు మదారి సాభిప్రాయంగా.

"అదా?...." శివాజీ వదనంపై చిరునవ్వు దోబూచులాడింది.

'అదంతా దైవేచ్ఛ. ప్రభువుకి విధంగా ఉపయోగపడటం నా అదృష్టం" అన్నాడు హీరాజీ. కాని అంతలోనే అతని ముఖంపై దిగులు క్రమ్ముకుంది.

"అప్పుడే సంబరపడిపడ్డు మదార్! శివరాయుడు సురక్షితంగా స్వరాజ్యం చేరాకనే మన సంబరం!"

"ఏమీ భయపడకు హీరాజీ! తుల్జాపూర్ భవాని మన వెన్నంటి కాచుకుని ఉంది. మనమందరం సురక్షితంగా బయటపడతాం" అన్నాడు శివాజీ. అతని స్వరంలో ఆత్మవిశ్వాసం గూడుకట్టుకుని ఉండటం చూసి మదారి మెహతర్ ఉప్పొంగాడు.

ఆ తరువాత హీరాజీకి, మదారికి ఎన్నెన్నో జాగ్రత్తలు చెప్పాడు శివాజీ; అన్ని మార్గాలు వివరించాడు.

ప్రొద్దు వాలారేదాకా అలా చెబుతూనే ఉన్నాడు.

"మీకు ఇన్ని జాగ్రత్తలు చెప్పారు మరి మీరు...." అన్నాడు హీరాజీ గద్గద స్వరంతో.

"చెప్పానుగా. అన్నిటికీ లోకమాతే ఉంది" అంటూ భవానీ విగ్రహం ఎదుట కూచుని ధ్యానంలో మునిగిపోయాడు శివాజీ

చీకట్లు క్రమ్ముకోగానే దీపాలు వెలిగించాడు మదారి. రెండు జల్లల్లోని పండ్లు, మిఠాయిలు ముప్పాతికవంతు తీసి లోపలి గదిలో దాచేశాడు.

శంభాజీ మదారి కృత్యాలన్నీ వింతగా చూస్తూ అతని వెంటనే తిరిగాడు.

శివాజీ ధ్యానం నుండి ఈ లోకంలోకి వచ్చిపడ్డాడు. దేవీ ప్రసాదం కొద్దిగా పుచ్చుకున్నారు. చిన్న పాత్రలో పాలు సేవించాడు.

"మళ్ళీ కలుసుకుందాం" అన్నాడు అనుచరులను చూసి.

హీరాజీ మదారి ఇరువురూ శివాజీ పాదాలను తమ కన్నీటితో అభిషేకించారు.

శివాజీ వారిద్దర్నీ గట్టిగా కౌగిలించుకున్నాడు. అప్పటిదాకా ధైర్యంగా ఉన్న మదారి విహ్వలుడైనాడు.

శివాజీ వారువురి భుజాలు తట్టాడు.

"జై భవానీ!" అంటూ ఓ జల్లలో కూచున్నాడు.

శంభాజీ మరో జల్లలో కూచున్నాడు. హీరాజీ శంభాజీ తలను ఆప్యాయంగా నిమిరాడు.

ఆ రెండు జల్లల పైభాగం వూలు పండ్లతో నింపివేశారు. నింపినంత సేపూ వాటిని అక్షుభారలతో ముంచి తేల్చుతూనే ఉన్నారు వారిద్దరి గుండెలూ విపరీతంగా బరువెక్కాయి. జల్లలపై మూతలుంచి త్రాళ్ళతో కట్టారు. అంతా సరిచూసి జల్లల్ని బండెలతో సహా ఓ వరసలా పెట్టారు.

హీరాజీ ఒక్క ఉదుటన శయ్యపైకేదేరి ద్వారంవైపు త్రిప్పి ముసుగుతన్నాడు.

మదారి వెలుపలికి వచ్చి మోతగాళ్ళను కేకవేశాడు.

వాళ్ళు పరుగున వచ్చారు.

"ఈ జల్లలు సగరం వెలుపల పాడుబడ్డ దేవళం దగ్గరకు తీసుకు వెళ్ళాలని చెప్పాను. ఈ రోజు సంపకం ఆంధ్రదేశంలో గుర్తుంచిగా!!"

బలిష్ఠులైన ఆ మోతగాళ్ళు కావిళ్ళను ఊన్చి ఎత్తుకున్నారు

వెలుపలి ద్వారం వైపుకు సాగిపోయారు. వాళ్ళకంటె ముందే సింహద్వారం చేరుకున్నాడు మదారి. పొంగివచ్చే కన్నీళ్ళకి చేతులు అడ్డుపెట్టుకుని కుప్పకూలిపోయాడు.

పారావారు ఆత్రుతగా అతని చుట్టూ మూగారు.

దుఃఖావేశంవల్ల మాటలు వెలువడనివాడిలాగా అంతా అయిపోతోంది తన్నట్లు చెయ్యి త్రిప్పాడు మదారి.

| ఇంకా వుంది |

ప్రకాశం సంచార వైద్యశాల పథకం : వెనుకగాథ

స్వర్గీయ ప్రకాశం 25 వ వర్ధంతి సందర్భంగా, ఆయన పేరుతో సంచార వైద్యశాలలను ప్రకటించడం, ప్రజలను మోసగించడమే. 1978 లో శ్రీ రాజనారాయన్, కేంద్ర ఆరోగ్యశాఖా మంత్రిగా నుండగా బ్రిటిష్ ప్రభుత్వంనుండి 327 భారీ వాహనాలను విరాళంగా పొందారు, దేశంలోని వైద్య కళాశాలలన్నింటికీ, ఒక్కదానికి 3-వాహనాల చొప్పున అందించారు. వాటిలో మన రాష్ట్రంలో నున్న 8 వైద్య కళాశాలలకు 24 వాహనాలందాయి. కన్ను, ముక్కు, చెవి, గొంతుక, స్త్రీ జననాంగ వ్యాధులు, శిశువైద్యం, వంటి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలకే గాక, కుటుంబనియంత్రణతో సహా [illegible] చికిత్స [illegible] ఏర్పాట్లు [illegible], అప్పు [illegible] వాటి విలువ ఒక్కొక్కటి రూ. 5.45 లక్షలు దానిమీదదిగుమతి సుంకం లేదు. నాటినుండి నేటికి పెరిగిన ధరలను పరిగణనలోనికితీసుకొంటే ప్రస్తుతం దాని విలువ రూ. 25 లక్షలుంటుంది.

మన రాష్ట్రంలో సగటున నెలకు 5రోజులు కూడా పల్లె ప్రాంతాలకు ఇవి పోవడంలేదు. పైగా ఇన్నేళ్ళుగా అవి ఆరుబయట ఎండకు, ఎండి, వానకు తడిసి తుప్పుపట్టిపోతున్నాయి. ఉద్దేశింపబడ్డ లక్ష్యానికి విరుద్ధంగా, అవి నిరుపయోగంగా పడి ఉండడానే, శ్రీ రాజనారాయన్ హయాంలో విరాళంగా యిచ్చిన ఆ వాహనాలకు, ధర చెల్లించవలసినదిగా బ్రిటిష్ ప్రభుత్వం, మన ప్రభుత్వాన్ని నిగ్గదీయడంతో, ఆ భారం ఎలా, ఎవరు భరాయించాలనే దాంట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య, మీమాంస ఏర్పడింది.

రాష్ట్రంలోని ఒక్క వైద్య కళాశాలకు కేటాయించబడ్డ మూడు వాహనాలు మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు అనుబంధించబడ్డాయి. రీ హాబిలిటేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పథకం క్రింద ఆ ప్రాథమిక ఆరోగ్య పథకాలకు ఒక్కోదానికి, రూ. 3 లక్షల కేటాయించారు. ఆ వాహనాలు నిలపడానికి వైద్యకళాశాలకు రూ. లక్షన్నర రూపాయలు కేటాయించారు. అయినా ఈ విధులనింతవరకూ మన రాష్ట్రంలో వాడుకొన్న పాపానపోలేదు. ఉన్న వాహనాలకు ఒక డిప్యూటీ సివిల్ సర్జను, డ్రైవరు మినహా, నర్సులు, కాంపౌండర్లు, డాక్టర్లు తదితర సిబ్బందిలేరు.

ఈ వాహనాలు ప్రస్తుతం ఒక్కొక్క ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోనే పనిచేయలేక చతికిల పడితే, రాష్ట్రంలో నున్న 24 వాహనాలు ఒక్కొక్కటి ఒక్క జిల్లా చొప్పున తిప్పుతామనడం, "ఉట్టికెక్కలేనమ్మస్వర్గానికెక్కినట్లుగాఉంటుంది' ఉన్న 24 వాహనాలలో 16 వాహనాలకు వారానికి 3 రోజులు తిప్పడానికికని సంవత్సరానికి రూ. 27.5 లక్షలు కావలదని అంచనావేసి ప్రయోగాత్మకంగా మూడు మాసాలకి రూ. 7 లక్షలు కేటాయించి ఏవో ఉడబొస్తున్నామనడం ప్రజలను మోసగించడం మాత్రమే కాగలదు.

24 వాహనాలు చిరకాలంగా పడి తుప్పుపట్టిపోతూంటే, వాహనాలు తయారవుతూన్నట్లు, పదిరోజుల్లో రాబోతూన్నట్లుగా ముఖ్యమంత్రి ప్రకటించడం, విడ్డూరం.

డాక్టర్ యలమంచిలి శివాజి



'స్వశక్తిపై ఆధారపడాలి' హరిజనులు

ఖమ్మం, మే 28 : రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ, ఆర్థిక కార్యక్రమాలను, ఇతర సహాయాలను హరిజనులు సద్వినియోగపరుచు కోవాలని పౌరసరఫరాల శాఖ సభ్యుడు శ్రీ ఎస్. చంద్రశేఖర్ ఉద్బోధించారు.

ఈనెల 20 వ తేదీన నేలకొండపల్లిలో అస్పృశ్యతా నివారణపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, అస్పృశ్యతను విడనాడాలని, హరిజనులు స్వశక్తిపై ఆధారపడటం నేర్చుకోవాలని కోరారు.

అభివృద్ధి పథకాలు సత్వరంగా అమలు కావడానికి అధికారులు కృషిచేయాలని శ్రీ చంద్రశేఖర్ కోరారు.

ముఖ్య అతిథి, ఖమ్మం సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. సత్యనారాయణ మాట్లాడుతూ, సాంఘిక, ఆర్థికన్యాయం జరగాలంటే కులరహిత సమాజం ఉండాలని అన్నారు.

ఈ సభలో శ్రీయుతులు సాంఘిక సంక్షేమ శాఖాధికారి శ్రీ వి. బండారు, జిల్లాఅభివృద్ధి శాఖాధికారి జి. సి. హెచ్. రాధాకృష్ణ,సర్పంచ్ శ్రీ కర్నాటి కృష్ణయ్య, పి. సత్యనారాయణరావు, కె. జగన్మోహనరావు దకిణామూర్తి మాట్లాడారు. తొలుత జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ మహమ్మద్ యూకూబ్ స్వాగతం చెప్పారు. అసిస్టెంట్ సాంఘిక సంక్షేమాధికారి శ్రీ ఆర్. కె. హెన్రీ వందన సమర్పణ చేశారు.

డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి శ్రీ చంద్రశేఖర్, శ్రీ సత్యనారాయణలు పూలమాలలు వేశారు.

అస్పృశ్యతా నివారణపై సంగీతల హరి నిర్వహించబడింది.

నేపథ్య గాయకులు జి. ఆనంద్, మిస్ శారద, గాయక రత్న వి. బండారు పాలొ వారు.

ఖమ్మంలో 'తెలుగుదేశం'

ఖమ్మం, మే 28 : ఇక్కడి చర్చి కాంపౌండ్, పాకబండ, ముస్తఫా నగర్‌లలోని పెక్కు మంది యువజన కార్యకర్తలు సమావేశమై శ్రీ కె. ఐ. పీటర్ సన్ నాయకత్వాన 'తెలుగు దేశం' పార్టీలో చేరారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన శ్రీ విల్లిరాజకుమార్ 'తెలుగుదేశం' పార్టీ లక్ష్యాలను ప్రతిగ్రామంలోను ప్రచారం చేయాలని కోరారు. శ్రీ పీటర్ మాట్లాడారు. శ్రీ అరుణకుమార్ వందన సమర్పణ చేశారు.

జంగారెడ్డిగూడెం బస్సు డిపోలో హెచ్.ఎస్.డి. పంపు

కొయ్యలగూడెం, మే 28 : పశ్చిమ గోదావరిజిల్లా జంగారెడ్డిగూడెం ఆర్ టి. సి బస్సు డిపోలో హెచ్. ఎస్. డి. కన్‌స్యూమర్ పంపునకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ డిప్యూటి సివిల్ మేనేజరు (సికింద్రాబాద్) శ్రీ వి. రాజామణి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. టి. సి. రీజినల్ మేనేజరు (విజయవాడ)శ్రీ పి. ఎస్. రంగన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ శాసన సభ్యుడు శ్రీ కీర్ల బ్రహ్మయ్య మాట్లాడారు. డిపో మేనేజరు శ్రీ బాపారావు సాగతం చెప్పారు.

చిత్తూరుజిల్లాలో త్రాగునీటి సమస్య

చిత్తూరు జిల్లాలో 20 సమితులలో మంచినీటిసౌకర్యంచేయాల్సిన గ్రామాలు 3212 ఉన్నాయి. వీటిలో నీటి సౌకర్యాలు లేని గ్రామాలు 1712కాగా, తీవ్ర నీటి ఎద్దడిగల గ్రామాలు 1500. వీటన్నిటికీ నీటి సౌకర్యం ఏర్పరచేందుకు 3.36 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అధికారులు అంచనా

జిల్లాలో వడే వర్షపాతం గత నాలుగైదు సంవత్సరాలుగా అత్యంత స్వల్ప వర్షపాతము కావడము బావుల లోతు 30 అడుగుల నుండి 70అడుగుల వరకు త్రవ్వడంవల్లనే బాగా పడిన సంవత్సరాలలో ఇలా తక్కువ లోతు త్రవ్విన బావులలో నీరు లభిస్తే లభించవచ్చును కాని తరచు అనావృష్టి కావడం మూలంగా తక్కువ లోతు బావులలో నీటి కొరత పుష్కలంగానే ఉంటుంది. ఈ ప్రాంతములో గొట్టపు బావి కాని, చేద బావి కాని 100 అడుగుల నుండి 120 అడుగుల వరకు లోతు పోయిన బావులే ఫలవంతమవుతున్నాయి.

1972వ సంవత్సరములో జిల్లాలో నీటి సౌకర్యము లేని గ్రామాల్ని సర్వే చేసి రెవెన్యూ గ్రామాలవారీగా ఒక జాబితాను తయారు చేసి, జాబితా ప్రకారం కొన్ని గ్రామాలకు మాత్రం మంచినీటి బావుల్ని త్రవ్వించడంజరిగింది. అయితే ఈజాబితా సమగ్రం కావందున మరలా 1980సంవత్సరంలో మరో సర్వే జరిపి మొదటిజాబితాలో నమోదు కాక నీటి ఎద్దడికి గురియైన గ్రామాల జాబితా తయారూ చేయడం ప్రభుత్వం "ఆ పూవల్" చేయడం జరిగింది. ఈ లిస్టు ప్రకారం 1972—80 నాటికి 431 రెవెన్యూ గ్రామాలు కాగా, 4వేలకు పైబడి శివారు ఉన్నాయి. జిల్లా స్థాయిన ఒక్క రెవెన్యూ గ్రామానికి 10 నగటు గ్రామాలుండగా, రాష్ట్ర స్థాయిలో సరాసరి 7శాతం గ్రామాలుంటాయి. చిత్తూరు జిల్లాలో ఈ గ్రామాలలో 50 మంది జనాభా కలిగినవి 11 శాతం కాగా, 200—499మంది జనాభాగల గ్రామాలు 32శాతం, 500—999 మందివరకు గల గ్రామాలు 63శాతం ఉన్నాయి. ప్రతి 250 జనాభాకు మంచినీటి సదుపాయం కల్గించాలని ప్రభుత్వ ఆకాంక్ష. అయితే ఈ రెండు లిస్టులు కూడా పరిపూర్ణం కాక పోవడంతో ప్రస్తుతం మరోజాబితా కూడా తయారవుతూ ఉంది. దీని మేరకు 3—4 కోట్ల మేరకు ఖర్చు కాగలదు. కాగా ప్రతి సంవత్సరము అనావృష్టిగా 30 లక్షలు మంజూరు చేయడంలో ఈ మొత్తం ఎటూ సరిపోక కావల్సిన గ్రామాల్లో ఏ స్వల్ప గ్రామాలకో సౌకర్యం చేయడానికి సరిపోతూ ఉంది. అయితే ఈ ఏడు మాత్రం ఆ 30 లక్షలతో పాటు, స్పెషల్ గ్రాంటు క్రింద అదనంగా మరో 25లక్షలు కేటాయించడం జరిగింది. ఈ నిధిని మే 20వ తేదీలోగా నీటి ఎద్దడి ఉధృతంగాగల తంబళ పల్లె, పుదనపల్లె, వాయిల్పాడు, చిన్నగొట్టిగల్లు చంద్రగిరి, పులిచర్ల సమితిలలో సమితికి 20 గొట్టపు బావుల వంతున, మిగతా 14 సమితిలలో 10 గొట్టపు బావుల వంతున మొత్తం 260 గొట్టపు బావులు త్రవించడానికి వినియోగిస్తారని జిల్లా అభివృద్ధి అధికారి తెలిపారు.

1972—80 సంవత్సరములోనే లిస్టులోని 431 రెవెన్యూ గ్రామాలలో 158 రెవెన్యూ గ్రామాలకు 1794 బోర్‌వెల్ మరియు కొన్ని బావుల్ని ఏర్పాటు చేశారు. అంటే 273 రెవెన్యూ గ్రామాలు జాబితా ప్రకారం ఇంకా వని జరగాల్సిఉంది. జిల్లాలో అన్ని సమితిలలోకెలాచిన్నగొట్టి గల్లు, తంబళ్లపల్లె, మదనపల్లె, వాయల్‌పాడు, చంద్రగిరి, పాడేపల్లి, పుంగనూరు తాలూకాలలో తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడిందని, ఈ సమితులలో కనీసం సమితికి 100 బోర్ వెల్స్ అయినా అత్యవసరంగా వేయించాలి ఉంటుందని జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. రామకృష్ణా రెడ్డి తెలియజేశారు. అంతేకాకుండా జిల్లాలో 4927 గొట్టపు బావులు ఉన్నాయని, వాటిలో 923 గొట్టపు బావులు చెడిపోయాయని, 229 గొట్టపు బావులు పరికరాల లోపం వలన మెకానిక్ సిబ్బంది వారి వంత లేకపోవడం వలన మరామత్తు కాక పోతున్నాయని శ్రీ రెడ్డి తెలిపారు.

— దాసరి కృష్ణారెడ్డి.

చెక్కలిలో ప్రకాశం వర్ధంతి

చెక్కలి, మే 28 : ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు 25వ వర్ధంతి సాహిత్య సాంస్కృతిక సమాజము ఆధ్వర్యాన చెక్కలి జూనియర్ కళాశాలలో ఆచార్య రోణంకి అప్పలస్వామి అధ్యక్షతనజరిగింది. ఈ సందర్భముగా ఆంధ్రకేసరి ధైర్యసాహసాలను స్వాతంత్ర్య సమరములో నిర్వహించిన పాత్ర, ప్రజల మనిషి ప్రకాశం పంతులు త్యాగాలను శ్రీ రోణంకి వివరించారు ప్రజల కోసమే జీవించిన ప్రకాశం పంతులు తన స్వార్థాని కేమీ మిగుల్చుకోలేకపోయారని, ఆ త్యాగ పురుషుని జీవితాన్ని నేటి యువతరం ఆదర్శంగా తీసుకోవలెనని శ్రీ ఆర్. పద్మనాభరావు ఉద్బోధించారు

డిగ్రీ కాలేజి లెక్చరరు శ్రీ బి శ్రీరాములు ప్రసంగిస్తూ, ఆంధ్రకేసరి ప్రకాశంగారికి తెనుగు ప్రజలు ఎంతో ఋణపడి ఉన్నారని ఆ రోజులలో అతనికి ఎదురిచ్చే జాతీయ, నాయకులు ఎవరూలేరనే చెప్పాలని, ప్రకాశంగారి ప్రజ్ఞను నేటి ఆంధ్రులు అనుసరించాలని ఉద్బోధించారు శ్రీ సిహెచ్. సింహాద్రి రావు వందన సమర్పణ చేశారు. (కం.)

చిట్టిగూడూరులో అంబేద్కర్ జయంతి

మచిలీపట్నం, మే 28 : ఇక్కడకు సమీపంలోని చిట్టిగూడూరులో— పామర్రు ఉప సర్పంచ్ శ్రీ వి. కోటేశ్వరరావు, శ్రీకాకుళం పి. జి. సెంటరు అధ్యాపకుడు శ్రీ జి. నాంచారయ్య, ఎ. జి. కళాశాల అధ్యాపకుడు శ్రీ పి. సుదీర్, రివల్యూషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ సిహెచ్. గోఖలే డా.అంబేద్కర్ 91వ జయంతి ఉత్సవంలో ప్రసంగించారు.

16న జరిగిన ఈ సభకు విజయవాడ ఎన్.ఆర్.ఆర్. అండ్ సి.వి.ఆర్. కళాశాల లెక్చరరు శ్రీ వై. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

సర్పంచ్ శ్రీ వి. మాధవరావు "బాబా సాహెబ్' బి. ఆర్. అంబేద్కరు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ప్రారంభంలో శ్రీ సిహెచ్. సుబ్బారావు స్వాగతం పలికారు. సభానంతరం శ్రీ సిహెచ్. వి. కృష్ణారావు వందన సమర్పణ చేశారు. (వి)

పామ్నూరులో హనుమజ్జయంతి

పామ్నూరు, మే 28 : గుంటూరు జిల్లా పామ్నూరు శ్రీ సూర్యలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో నేంచేసియున్న శ్రీఆంజనేయస్వామివారి దేవాలయములో హనుమజ్జయంతి జరిగింది.

ఈ సందర్భమున ఆంజనేయస్వామి చిత్రపాదాతలు శ్రీ కనిగల్పుల కోటయ్య కుమారుడు శ్రీ కనిగల్పుల ఆంజనేయులు శ్రీ స్వామివారికి సహస్రఘటాభిషేకకార్యక్రమం నిర్వహించారు

పదహారుమంది భక్తులచే సహస్రనామావళులు విశేష పూజలు, తీర ప్రసాద వినియోగములు జరిగాయి.

సాయంత్రము ఆశ్రమ వాసులు, విశ్వ హిందూ పరిషత్ సభ్యుల భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యనిర్వహణాధికారి శ్రీ కె. ఎన్. ప్రకాశరావు కార్యక్రమము నకు కావలసిన ఏర్పాట్లు చేయించారు.

శ్రీ ఆంజనేయస్వామివారికి శ్రీ వి. శ్రీరామమూర్తి 42అడుగుల గజమాల సమర్పించారు.

శ్రీ తాళా సుబ్రహ్మణ్యయ్య కుమారుడు శ్రీ లంకయ్య ఎంపబలచే శ్రీ సూర్య లింగేశ్వర స్వామివారి దేవాలయం ఎదుట జ్యోతిస్తంభం ప్రతిష్ఠించారు. (కం.)

పరిచయం

ప్రఖ్యాత ఆంజనేయశాస్త్రి

శ్రీ ఆంజనేయశాస్త్రిగారు చిన్నతనం నుండి సుశరీరముతో చిన్న చిన్న గేయ మాలికలను గానము చేస్తూ పెద్దల ఆశీస్సులు పొందుతుండేవారు. నాదస్వరములో

ఖ్యాతి గడించిన చింతలూరిపేట వాస్తవ్యులు కీ. శే. షేక్ చిన మపులానా సాహెబ్ గారి యొద్ద సంగీతాధ్యయనమును ప్రారంభించారు. లలిత సరోత్తమునందు వీరు ఆసక్తి చూపుతుండేవారు. సాహిత్య రచనలోని భావార్థములు గ్రహించి మంచి బాణీలను ఆయా పాటలకు కూర్చుచుండేవారు. సంగీత సాహిత్యములను మేళవించి స్వరపరచి గానం చేయుచుండుట వారికి గల అభిరుచి లేటతెల్లమగును. ఆకాశవాణి విజయవాడ కేంద్రం నుండి 1950 సం.ల నుండి లలిత, జానపద, భక్తిరంజని, సంగీత రూపక కార్యక్రమాలలో పాల్గొనుచున్నారు.

ఇప్పటి ప్రసిద్ధ గాయకులు గాన సుధాకర డాక్టరు శ్రీ మంగళంపల్లి బాలమురళీ కృష్ణగారి యొద్ద కొంతకాలం సంగీతాధ్యయనము చేసి ఉన్నారు. లలిత, శాస్త్రీయ సంగీతములందు శిక్షణ పొంది ఉండిరి.

శ్రీ ఆంజనేయశాస్త్రి కొద్దిపాటి రచనలు చేసి ఉండిరి. సాహిత్యాభిలాషి. మహా పండితులైన, దైవజ్ఞులు కీ. శే. కాశీ కృష్ణాచార్యులు వారు శ్రీ శాస్త్రిగారికి మధుర గాయకులు అని ఒక సభలో నుడివి ఆశీస్సులు పొందుట ముదావహము. ఆంధ్రప్రదేశములో తనిళనాడులోత్యాగరాయ గాన సభలలో పాల్గొని ఉన్నారు. కొంతకాలం నరసరావుపేట శ్రీనివాస సంగీత నృత్య కళాశాలలో ప్రధానాచార్యులుగా పనిచేసి ఉన్నారు. ప్రఖ్యాత సినీ దర్శకులైన శ్రీ ఎన్. రాజేశ్వరరావు గారి యొద్ద కొంతకాలం సంగీత సహాయకులుగా వారి యొద్ద శిక్షణ పొంది ఉండిరి.

ప్రస్తుతం గుంటూరు జిల్లా, చిలకలూరిపేట వాస్తవ్యులుగా ఉంటూ, సమీపంలో గల పసుమర్రు గ్రామమందుఉపాధ్యాయులుగా పనిచేయుచున్నారు.

—టి. మణిప్రసాదరావు

సమీక్ష

* వరకట్నం : ఇది ఆడపిల్లలను కన్న తల్లి దండ్రులపాలిట శాపంవంటిది. వర్ణాంతర వివాహాలు : వర్ణాంతర వివాహాలు ఆదర్శమైనవే కాక సమాజ పురోభివృద్ధికి నిదర్శనాలు. ప్రేమ వివాహాలు : ఈ కాలములో ప్రేమవివాహాలుసామాన్యమే.ఇద్దరూ ఒకరికొకరు ఇష్టపడి పెళ్లి చేసుకొంటారు కనుక వారి జీవితం సుఖంగా సాగుతుంది.

* నేటి నవలలు : వాస్తవానికి దూరముగాను, కలలకు దగ్గరగాను ఉన్నవి.

* నేటి రాజకీయాలు: వోట్లను నోట్లతో కొంటున్న నేటి రాజకీయాలలో ఒక స్థిరత్వమన్నది లేదు.

* నేటి ధరలు : నేటి ధరలు నానాటికి ఆకాశాన్ని అంటుతున్నాయి.

* నేటి విద్య : నేటి విద్య కేవలం సర్టిఫికెట్లను సంపాదించుకొనేందుకు తప్ప మరెందుకు పనికి రానిదిగా తయారైనది.

వి. రేశ్వరి, జమ్మలమడుగు.

* వరకట్నం : తల్లిదండ్రుల స్తోమతునుబట్టి వరకట్నం వుండాలి. లేకపోతే, స్త్రీకి ఆస్తి హక్కు కల్పించాలి.

* ప్రేమ వివాహాలు : మంచివి కావు. పెద్దలు చేసిన వివాహమే వివాహం.

* మన నవలలు : సంప్రదాయాలను విడనాడి, యువతీ యువకుల్లో వెర్రి మొర్రి చేష్టలకు నాందీ పలుకుతున్నవి.

* నేటి రాజకీయాలు :అస్తవ్యస్తంగా ఉన్నాయి.

* నేటి వెలలు : సగటు మనిషికిలండుబాటులో లేవు.

* నేటివిద్య : రాజకీయ రంగం లాగే, నేటి విద్యారంగం కూడా, అస్తవ్యస్తంగా ఉన్నది.

మేడపాటి గౌరీకుమారి, అటపాక.

ఆంధ్ర చిత్ర వారపత్రిక
11-6-82 తేదీ సంచిక

నటి కల్పన అయ్యగర్

4 రథలు
★ ఎందుకీ పలాయనం
★ సంఘం గెలిచింది - మనిషి ఓడిపోయాడు
★ అంతరార్థం
★ దెయ్యం

3 సీరియల్స్
★ ఎడబడుగులు
★ మనసు కథ
★ కాలం కరిచాక

వ్యాసాలు, శీర్షికలు, ఊహాల ఉయ్యాల, డాక్టర్ సలహాలు, బొమ్మలమహాభారతం, సినిమా విశేషాలు, ధర్మపథం మొ.

త్వరలో ప్రారంభం ప్రేమ దేవత
కొత్త సీరియల్ రచన : భీరెడ్డి శారదా అమ్మణరావ్

ఫాక్‌లాండ్స్‌పై ప్రయోగానికి బ్రిటన్‌కు అమెరికా ఆయుధాలు

వాషింగ్టన్, మే 28:

ఫాక్‌లాండ్స్ యుద్ధంలో ఉపయోగించడానికి అమెరికా బ్రిటన్‌కు అత్యంత ఆధునికమైన భారీదైన ఆయుధాలు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

బ్రిటన్‌కు వస్తురూపేణా, యుద్ధవ్యూహానికి సంబంధించిన సలహాలు మరియు సహాయం అందించాలని అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ నిర్ణయించిన విషయం తెలిసినదే.

అయితే వస్తురూపేణా సహాయం అంటే ఏమిటో అమెరికా అధికారులు వివరించడం లేదు. అర్జెంటీనాలో వున్న కొన్ని వేల మంది అమెరికన్ ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందనే భయంతో చేయనున్న సహాయాలు ఏమిటో పరోక్షంగా చెప్పడం లేదు.

అయితే దమదు సరఫరా-వుపయోగించే టాంకర్ విమానాలను బ్రిటన్‌కు ఇవ్వనున్నట్లు గత వారంలో అమెరికన్ అధికారులు రాయిటర్స్ వార్తా సంస్థకు చెప్పారు. ఈ టాంకర్లను అమెరికా ఇచ్చినందు వల్ల బ్రిటన్‌కి వున్న టాంకర్ల సర్వీసులే ఫాక్‌లాండ్స్ యుద్ధానికి తరలించే అవకాశం వుంటుంది. ఇవేగాక బోదిశాస్త్రాలను, ఇతర ఆయుధాలను కూడా వారు కోరితే సరఫరా చేయగలమని అమెరికన్ అధికారులు చెప్పారు.

ఇప్పుడు బ్రిటిష్ దళాలు ఫాక్‌లాండ్స్ రాజధాని స్టాన్లీ స్వాధీనం చేసుకోవడం ఎప్పుడైనా జరిగిపోవచ్చు. ఈ పరిస్థితిలో క్షిపణులనుండి ప్రయోగించే బోదిశాస్త్రాలను, బాంబులను, రాకెట్ లందుగుండు సామగ్రి వగైరాలను బ్రిటన్‌కు సరఫరా చేయనున్నట్లు అధికారులు చెప్పారు.

బ్రిటన్‌కు సరఫరా చేసే ఆయుధాలు కొన్ని వందలు మాత్రమే వుంటాయని అయితే సైడ్ వెండర్లవంటి భారీదైన ఆయుధాలను కూడా సమకూరుస్తున్నందువల్ల ఆయుధాల సరఫరా బాలాకర్చు కావచ్చునని ఒక అధికారి అన్నారు.

చాలా అధునాతనమైన ఎలక్ట్రానిక్ యుద్ధ పరికరాలు కొన్నిటిని కూడా సమకూరుస్తున్నట్లు అధికారులు చెప్పారు.

కొత్తగా కొన్న ఒక బ్రిటిష్ నౌకలో ఫాక్‌లాండ్స్ యుద్ధంలో దెబ్బతిన్న నౌకలను మరమ్మత్తు చేయడానికి కావలసిన సామగ్రిలన్నీ తిగిస్తున్నట్లు కూడా ఒక అధికారి చెప్పారు.

నాటోలో వున్న ఆయుధాలను బ్రిటన్ ఉపయోగించుకో గలదని అమెరికా నాటోకు అమెరికా ఆయుధాలు భారీ చేయగలదని తెలుస్తోంది.

అయితే ఇన్నిన్ని సమృద్ధిని ఇవి కేవలం తాత్కాలికం. పదంతులేనివి అమెరికా రక్షణమంత్రి కాస్పర్ వీన్‌బర్గర్ అంటున్నారు.

వాషింగ్టన్‌లో బ్రిటన్‌కు లభిస్తున్న స్వతంత్ర టెలివిజన్ సంస్థవారు జరిపిన ఇంటర్వ్యూలో ఆయుధాల సరఫరా తీరును ఆయన ఖండించారు.

వస్తురూపేణా సహాయం ఇవ్వాలన్న ప్రతిపాదన గురించి వివరాలు ఇవ్వడానికి కూడా నిరాకరించారు.

ఇది ఇలావుండగా బ్రిటన్ నౌకలు ఫాక్‌లాండ్స్ రాజధాని పోర్ట్ స్టాన్లీపైన ద్వీపం మధ్యవున్న డార్విన్ పట్టణంపైన దీవుల దండయాత్ర ప్రారంభించాయని బ్రిటిష్ వార్తా సంస్థ ప్రెస్ అసోసియేషన్ (పి ఎ) తెలిపింది.

సన్న 3 వేల మంది బ్రిటిష్ నౌకాదళ సైనికులు పారాట్రూపర్లు పోర్ట్ సానకార్లోస్‌నుండి పోర్ట్‌డార్విన్ వెళ్ళి ఎదురుదేరారని మరోవైపు పోర్ట్‌స్టాన్లీ వెళ్ళి బయలు దేరిందని ఈ సంస్థ తెలిపింది.

పారాట్రూపర్లను నౌకలు వదిలిన చోటు నుంచి మరొక చోటికి తరలించారని, అక్కడి నుంచి తెల్లవారగట్ల వారు ఫాక్‌లాండ్ సైనిక స్థానాలపై దాడి ప్రారంభించారని ప్రెస్ అసోసియేషన్ తెలిపింది.

అయితే యుద్ధం ప్రాణనష్టం వగైరాల గురించి రక్షణ మంత్రిత్వ శాఖకు వార్తలేమీ రావడం లేదని, ఆ యుద్ధం పెద్ద ఎత్తున సాగడం వల్ల తాము ఎక్కడి వున్నదీ అర్జెంటీనా వారికి తెలియకూడదనే ఉద్దేశ్యంతో గాని వార్తలు పంపుతూ ఇండికి పోవచ్చునని ఈ వార్తా సంస్థ విలేఖరి తెలిపారు.

ఈ దండయాత్రలో 105 మిలీమీటర్ల హోవిట్జర్లు, 81 మిల్లీ మీటర్ల మోర్టార్, 120 మిలీ మీటర్ల టాంకు విధ్వంసక శతఘ్నులు ఉపయోగిస్తున్నారని, విమాన వాహక నౌకలపైవున్న హారియర్ విమానాలు అస్సంప్షన్ సేనలపై 30 మిలిమీటర్ల శతఘ్నులతో కాల్పులు సాగించాయని, బాంబులు వేశాయని అయితే ప్రతిఘటన ఏ మేరకవున్నదో తెలియలేదని ఈవిలేఖరి తెలిపారు

ఈ సంస్థ విలేఖరి ఒక్కరికే రక్షణశాఖ అప్పుడప్పుడు వార్తలు ఇస్తోందని ఇతర విలేఖరులు చెపుతున్నారు.

లండన్‌లోని రక్షణశాఖ ప్రతినిధిని ఏ. ఎఫ్. పి. వార్తాసంస్థ విలేఖరి కలవగా పోర్ట్‌డార్విన్‌లో ఏం జరుగుతోందో తెలియదన్నారు.

హిమాచల్ ముఖ్యమంత్రి అక్రమాలు: బి. జె. పి. ఆరోపణ

సిమ్లా, మే 28

హిమాచల్ ముఖ్యమంత్రి శ్రీ రాంలాల్ విధానసభలో తన మెజారిటీని నిరూపించుకోనేందుకు అధికార దుర్వినియోగానికి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారు, రాష్ట్ర బి. జె. పి. లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ శాంత కుమార్ ఆరోపించారు.

శ్రీ రాంలాల్ అనుసరిస్తున్న అక్రమ చర్యల మూలంగా సిమ్లాలో ప్రతిపక్ష శాసన సభ్యులు ఆందోళన చెందుతున్నారని, ఇండిపెండెంట్ శాసనసభ్యులు ఇంద్రోంలో డైటికి వచ్చేందుకు భయపడుతున్నారని శ్రీ శాంతకుమార్ అధ్యక్షతన ఇక్కడ జరిగిన బి. జె. పి. లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ (ఐ) యేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తోడ్పడవలసిందిగా జనతా, ఇండిపెండెంట్ శాసనసభ్యులను కోరుతూ మరో తీర్మానాన్ని ఆమోదించారు

విధానసభ సమావేశాన్ని త్వరలో పిలువవలసిందిగా గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు శ్రీ రాంలాల్ ప్రభుత్వాన్ని ఏర్పడిన తరువాత నెలకొన్న అస్థిరత్వంపై తాను తమ విచారాన్ని వ్యక్తం చేసారు. మెజారిటీ తక్కువగా వున్నందున శ్రీ రాంలాల్ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేరని వారు తెలిపారు

ఎన్నికలలో గెలుపొందిన శాసన సభ్యులచే ఎటి ఆలస్యం లేకుండా ప్రమాణస్వీకారం చేయించాలని వారు గవర్నర్‌ను కోరారు. బి. జె. పి. అభ్యర్థులను గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపేందుకు రాష్ట్రం లో అన్ని జిల్లాలలో "ధన్యవాద సభలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించామని శ్రీ శాంత కుమార్ తెలిపారు. (హి. స.)

భారత్‌కు 200 కోట్ల డాలర్ల ప్రపంచ బాంక్ సహాయం

వాషింగ్టన్, మే 28

ప్రపంచ బాంకు నుండి భారతదేశానికి 1982 ఆర్థిక సంవత్సరం 200 కోట్ల డాలర్ల ధన సహాయం అందే అవకాశం ఉందని బాంకు అధికారుల ద్వారా తెలిసింది.

ఈ మొత్తంలో అంతర్జాతీయ అభివృద్ధి ఆసోసియేషన్ (ఐ డి ఎ) నుంచి 880 డాలర్లే అని భారతదేశానికి ఇంతకంటె ఎక్కువ అందింది కాని ఐ. డి. ఎ ప్రాజెక్టులకు అమెరికా ఇచ్చే నాణా ధనం బాగా తగ్గించినందువల్ల ఎక్కువ రావడానికి వీలు లేక పోయింది. మిగతా మొత్తాన్ని అంతర్జాతీయ పునర్నిర్మాణ అభివృద్ధి సంస్థ (ఐ. బి. ఆర్. డి) అడ్వాన్సు నుండి ఐ. డి. ఎ ఇచ్చే సొమ్ము మీద కొంత రాయితీ లభించింది. ఐ బి. ఆర్. డి మాత్రం 11 శాతం కంటె ఎక్కువగా వడ్డీ వేస్తుంది.

ఐ డి ఎ ఎల్ల వచ్చే ఋణం తగ్గిపోవడం వల్ల భారతదేశానికి దెబ్బే దీన్ని భర్తీ చేయడానికి ఇతర సంస్థల నుండి భారతదేశం ఎక్కువ వడ్డీతో ఋణాల తెచ్చుకోవలసి వస్తుంది

ప్రపంచ బాంకు మాజీ ప్రెసిడెంటు భారత ప్రభుత్వానికి 200 కోట్ల డాలర్ల సహాయం చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం అమొత్తం ఇవ్వడానికి ప్రపంచ బాంకు అంగీకరించినందువల్ల భారతదేశానికి ఇబ్బంది లేకుండా పోయింది. భారతదేశ ఆర్థిక విధానం అభివృద్ధిని సాధించడానికి సరియైన మార్గంలో వెళుతున్నందున ప్రపంచ బాంకుకి నమ్మకం కుదిరింది

భారత సహాయ కన్సోర్టియమ్‌లో 13 పారిశ్రామిక దేశాలు అంతర్జాతీయ ప్రాంతీయ బాంకింగు సంస్థలు ఉన్నాయి వచ్చే జూన్ 14 15 తేదీలలో పారీసులో ఈ కన్సోర్టియం సమావేశమై భారత దేశంతోని ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి వ్యూహాన్ని సమీక్షిస్తుంది.

ఈ పారీసు సమావేశం మరేమి పేచీలు లేకుండా ప్రశాంతంగానే ముగుస్తుంది. గత సంవత్సరంలో భారతదేశం ఆర్థికరంగాలలో ప్రశంసనీయమైన ప్రగతిని సాధించిందని బాంకు పెద అధికారి ఒకరు అన్నారు.

విద్యుచ్ఛక్తి, దొగ్గు, రవాణా రంగాలలో భారతదేశం అత్యున్నతస్థాయి సందుకుందని వ్యవసాయ రంగంలో కూడా గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన వర్ణించారు.

ఇంతవర్ష ప్రణాళిక అల్పాశతో కూడుకున్నట్టేదియినా దేశంలోని అంతర్గత వనరుల ఉపయోగాన్ని గుర్తించి ప్రణాళికలో ఆశాజనకమైన మార్పులు భారతదేశం చేసిందని అన్నారు.

జూన్ 7కు ఉస్మానియా ఓరియంటల్ టైటిల్ పరీక్షలు వాయిదా

హైదరాబాదు, మే 28:

ఉస్మానియా విశ్వ విద్యాలయంవారు 31 వ తేదీనుంచి నిర్వహించదలచిన ఓరియంటెల్ టైటిల్ పరీక్షలన్నీ వాయిదా వేశారు

ఈ పరీక్షలు జూన్ 7 వ తేదీనుంచి ప్రారంభిస్తారు పరీక్షల టైంటేబుల్ హాల్‌టికెట్లతో పంపిస్తారు తరువాత పరీక్షలు ఆయా కళాశాలలోనే జరుపాలి కూడా విశ్వ విద్యాలయం నిర్ణయించింది

బంగ్లాదేశ్‌కు లక్ష టన్నుల గోధుమ సహాయం

ఢాకా, మే 28:

బంగ్లాదేశ్‌లో తీవ్ర ఆహార కొరత ఏర్పడిన దృష్ట్యా భారత దేశం వెంటనే లక్ష టన్నుల గోధుమలు సరఫరా చేయడానికి నిర్ణయించింది. భారత విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇటీవల ఢాకా వచ్చిన పుడు బంగ్లాదేశ్ సైనిక పాలకుడు శ్రీ ఎర్షాద్‌కు ఈ విషయం తెలిపారు. గత మార్చిలో ప్రపంచ ఆహార కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు మంచి భారత దేశం బంగ్లాదేశ్‌కు లక్ష టన్నులను పైగా గోధుమను పంపింది. ఇదిగాక ఇవ్వడం లక్ష టన్నులు పంపుతామని ఢాకాలోని భారత హై కమీషనర్ వివరించారు.

పోస్టులో శుభలేఖ 14 ఏండ్లు ప్రయాణం

నాసిక్, మే 28:

ఒక పెండ్లి శుభలేఖ 19-7 జూన్ 22న చంద్రాపూర్‌లో పోస్టు చేయబడింది. అది ఇక్కడ ఈ నెల 18న బట్వాడా అయింది. అంటే 14 ఏండ్లు 10 మాసాలు ప్రయాణించింది రెండు పట్టణాల మధ్యదూరం 65 కిమి

లక్ష్మణ్ తాగి పెరు పోస్టుచేసిన అసాటి పెండ్లి కూతురు ఇప్పుడు పిలుగుడు పిల్ల తల్లి

సభలు-సమావేశాలు

సాయంత్రం 6 గంటలకు ఆర్ట్ గాలరి (కళాభవన్)లో సాంస్కృతిక వేదిక ఏర్పాటైన సమావేశం జరుగుతుంది. శ్రీ దివాకర్ వేంకటా ప్రధాని అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రంలో మంత్రులకే రక్షణ కరువైంది: వెంకయ్య నాయుడు

తాడేపల్లిగూడెం, మే 28:

ఆర్డీపీ రేటు పెంచితే ప్రతిపక్షాలన్నీ కలసికట్టుగా ఉద్యమం నడిపితీరుతామని రాష్ట్ర బి.జె.పి నాయకుడు శాసన సభ్యుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు హెచ్చరించారు.

ఇక్కడకు 10 కిలో మీటర్ల దూరంలోగల చేబ్రోలు గ్రామంలో ఇటీవల ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, రాష్ట్రంలో పరిపాలన స్తంభించిందని. కాంగ్రెస్ (ఐ) కులతత్వాలతో ముడా తత్వంతో సతమతమై పోతున్నదని దేశంలో శాంతి భద్రతలు తరువై నాయని ఆయన ఆరోపించారు.

రాష్ట్రంలో 7 అరెస్టులను దోపిడీలు. 12 మంది స్త్రీలను పోలీసు స్టేషనులోనే మానభంగం వంటివి జరగడమే కాక చివరికి కాంగ్రెస్ (ఐ) మంత్రులకు కూడా రక్షణ లేకుండా పోయిందన్నారు.

ఇందిరా కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలన 156 రేపు ప్రమాదాలు జరిగాయని, షెడ్యూల్డ్ కులాలవారిపై 226 శాతం దౌర్జన్యాలు పెరిగిపోయాయని కమిషన్ రిపోర్టు పేర్కొన్నదని, జీవితంతమైన పరిస్థితులను అందిస్తామన్న ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ చేసిన వాగ్దానం గాలిలో కలిసిపోయిందనీ. శ్రీ వెంకట్రామ్ మంత్రి వర్గం అవినీతిలో మునిగి ఉందని సింగరేణి కాలరీస్‌లో కోటి 42 లక్షల కుంభకోణం, హైదరాబాదులో భూ ఆక్రమణలు. సిమెంట్ కుంభకోణం గల విషయంలో పరస్పర ఆరోపణలు చేసుకోవడం చూస్తుంటే ఇదేనా మీ ఎంతమైన పరిపాలన అని ప్రశ్నించుకోవాలి వస్తున్నదని ఆయన అన్నారు.

భూ ఆక్రమణలలో సంబంధం ఉన్నవారిపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి వర్గానికి బడ్జెట్ సమావేశం జరిపే ధైర్యం లేదని ఆయన అన్నారు

సభకు నారాయణపురం గ్రామ సర్పంచ్ శ్రీ గున్నం రామచంద్రరావు అధ్యక్షత వహించగా జిలా బి జె పి అధ్యక్షుడు శ్రీ పి రామరాజు, కార్యదర్శి శ్రీ వై. డి. కృష్ణయ్య కూడా హాజరైనారు.

సుప్రీం కోర్టులో బాంబు భయం: విమానాలలో ఉగ్రవాద బాంబులు

న్యూఢిల్లీ, మే 28

ఈ రోజు ఉదయం 10 30 గంటకు సుప్రీంకోర్టు టెలిఫోన్ ఎక్సేంజ్‌కు ఒక అజ్ఞాత వ్యక్తి ఫోన్‌చేసి 6 బంబర్ కోర్టులో ప్రేలుడు పదార్థం ఉంచబడిందని హెచ్చరించాడు.

ఈ సమాచారం ఢిల్లీలోని అధికారులకు అందింది. ఆ సమయంలో ఆ కోర్టులో పెట్రోలియం న్యాయమూర్తి శ్రీ ఓ. చిన్నప్ప రెడ్డి ఒక కేసును విచారిస్తున్నారు

వార్త అందిన వెంటనే శ్రీ చిన్నప్ప రెడ్డి తదితర కోర్టు అధికారులు, న్యాయవాదులూ ఆ కోర్టు గదిని ఖాళీచేసి వెళ్ళిపోయారు

సాధారణ కార్యక్రమం మరో కోర్టు హాలు లంచిలభవనిన తరువాత కోర్టు విన్నారి రవ కోర్టును ఖాళీగా గాలించారు కాని ఏమీ కనిపించలేదు. ఈ లోపున పోలీసులువచ్చి ప్రేలుడు పదార్థాలు కిగుగొనే యంత్రంతో తిరిగిగాలింపు జరిపారుకాని ఏమీదొరకలేదు

ఈ రోజు ఉదయం అజ్ఞాత వ్యక్తుల నుండి హెచ్చరికలు అందిన మీదట ఢిల్లీ విమానాశ్రయం నుండి ఇయలు దేరవలసిన రెండు విమానాలను ఖాళీగా గాలించారు.

ఒక విమానం బొంబాయికి, మరో విమానం హైదరాబాద్‌కు బయలుదేరవలసిన తరుణంలో ఈ హెచ్చరికలు అందాయి

వెంటనే ఈ విమానాల పరిసరాలకు రాక పోకలను నిరోధించి గాలింపు ప్రారంభించారు. విమానాలలో ఏమీ దొరకకపోవడంతో విమాన ప్రయాణీకులను కూడ ఖాళీగా గాలించడం జరిగింది.

మంగళవారంనాడు ఏతికాపజార్ వైగల ఎయిర్ కండిషన్ యంత్రం క్రింద 28 డెనమైట్ స్టిక్స్ కనుగొనబడిన నాటినుండి ఢిల్లీలోని అన్ని కార్యాలయాలకు హుంకరిక్కి బాంబుహెచ్చరికలు చేయటం ఒక పేడుకగా తయారైందనిపిస్తున్నది.

ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆకాశవాణి భవన్, సర్దార్ పటేల్ భవన్‌లలో బాంబులు పెట్టబడ్డాయని అందిన హెచ్చరికలు అన్నీ బూటకాలేనని తేలింది. అయితే ఢిల్లీ దర్శనీ స్టేషన్ వద్ద మాత్రం ఒక పాసికి బాంబు కనుగొనబడింది.

అజ్ఞాత వ్యక్తుల నుండి అందుతున్న ఈ హెచ్చరికలు పోలీసులకు ఒక పెద్ద సమస్యగా పరిణమించాయి ఉత్తర హెచ్చరికలని అలక్ష్యంచేసే అవకాశం లేనందున అరకోటి ప్రాణాలు పణంకొని గాలింపులు జరుపవలసి వున్నందున పోలీసు యంత్రాంగం నత్తనడక నడుస్తోంది.

భజన్‌లాల్ పుష్పక విమానంలో ఇంకా ఇద్దరికి స్థానం

చండీఘడ్, మే 28:

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ భజన్‌లాల్ తమ మంత్రివర్గంలో మరో ఇద్దర్ని చేర్చుకున్నారు వారిలో శ్రీ లచ్మన్‌దాస్ ఇండిపెండెంటు, శ్రీ జగదీశ్ మెహతా కాంగ్రెస్ (ఐ) సభ్యుడు. ఇద్దరికీ సహాయమంత్రి పదవులు ఇచ్చారు.

గవర్నర్ శ్రీ జి. డి. తపసే వారిద్దరిచేత పదవీ స్వీకార ప్రమాణం చేయించారు.

ఇంతకు ఈ ఇద్దరి చేరికతో మంత్రివర్గం బలం 21 కి పెరుగుతోంది శ్రీ భజన్‌లాల్ నిన్నటి 18 మంది మంత్రులతో (తనుకాక) మంత్రివర్గాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో 12 మందికి కాబినెట్ హోదా, ఆరుగురికి సహాయ మంత్రిహోదా ఇచ్చారు

ఈరోజు చేరిన శ్రీ లచ్మన్‌దాస్ మంత్రివర్గంలో చేరిన 8వ ఇండిపెండెంట్, మొన్న ఏప్రిల్‌లో గెలిచిన మొత్తం ఇండిపెండెంట్ల సంఖ్య 12

కాంగ్రెస్ (ఐ) 36 స్థానాలు గెలుచుకుంది. మంత్రివర్గంలో చేరిన 8 మంది ఇండిపెండెంట్లు. ఒక లోక్‌దళ్ సభ్యునితో కలిసి ఇం.కాం. బలం 45 కు పెరుగుతోంది. సభాపతి స్థానం స్వీకరించవున్న జనతా (జె) సభ్యుడు రాంసింగ్ కూడా మన్న కాంగ్రెస్(ఐ)లో చేరారు. మొత్తం శాసన సభలో సభ్యుల సంఖ్య 90 ఇందులో ఒక సానం ఖాళీగా ఇంకా ప్రకటించలేదు. 46 మంది సభ్యులతో ఇప్పుడు కాంగ్రెస్(ఐ)ని నురక్షితమైన స్థితికి చేర్చారు శ్రీ భజన్ లాల్.

కాంగ్రెస్ (ఐ)ని మరింత సుస్థితం చేయడానికి ఇంకో 14 శాఖలు తనే అట్టిపెట్టుకున్నారు. వీటి వెంట మరోసారి మంత్రివర్గ విస్తరణ జరగవచ్చు.

ఢిల్లీలో 20 వేల ఎకరాలు స్వాహా

న్యూఢిల్లీ, మే 28:

న్యూఢిల్లీలో ప్రభుత్వం ఆధీనంలో వున్న 20 వేల ఎకరాల భూమిని సమాజ వ్యతిరేక శక్తులు కొన్ని చట్ట విరుద్ధంగా ఆక్రమించుకొన్నాయి. ఈ భూమి విలువ వందకోట్లకన్నా అధికంగా వుంటుందని అంచనా.

చట్ట విరుద్ధంగా ఆక్రమించుకున్న ప్రభుత్వ భూమిని తిరిగి చేయించటానికి కొన్ని నెలల నుండి ఇప్పటి వరకు ఢిల్లీ పరిపాలనా యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకొనలేదు.

ఈ ఆక్రమ భూ ఆక్రమణల విషయమై ఆక్రమించబడిన ప్రభుత్వ భూమిని తిరిగి చేయించటానికి ప్రయత్నాలు చేస్తానని లెఫ్టినెంట్ గవర్నర్ ఎన్ని ప్రకటనలు చేసినా ఫలితం లేకపోయిందని తెలిసింది. దీనికి కారణం ఈ భూ ఆక్రమణదారులు ఢిల్లీ పరిపాలనా యంత్రాంగము లోని ఉన్నతాధికారులతో, పోలీసు ఉన్నతాధికారులతో సంబంధం కలిగి వుండటమేనని అంటున్నారు, ఈ చట్ట విరుద్ధ భూ ఆక్రమణదారులకు రాజకీయ నాయకుల అండదండలు కూడ వున్నాయని చెప్పుకుంటున్నారు.

అన్నిటికన్నా అధికంగా ఢిల్లీ అభివృద్ధి సంస్థ 13 వేల ఎకరాల భూమిని చట్ట విరుద్ధంగా ఆక్రమణ చేసినట్లు తెలుస్తోంది. భారత రాజధాని నగరంలో ఈ భూ ఆక్రమణ అధికంగా వుంది. అయితే యమునా నది దాటాక ఇది ఇంకా ఎక్కువయింది.

యమునా నది దాటిన తర్వాత వున్న భూభాగంలో డి. డి. ఎ. 365 భూముల్లో పార్కు, స్కూళ్ళ వగైరా నిర్మించే ముద్దేశంతో వుండగా ఇందులో 216 భూభాగాలు ఆక్రమించబడినాయి.

ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఈ భూఆక్రమణల సంబంధంలో ఢిల్లీ నగర పాలక సంస్థ, రైల్వేవిభాగం వారు ప్రముఖ పాత్ర వహిస్తారు. ఆక్రమణలను అరికట్టేందుకు చట్టాల్ని ఇంకా కట్టుదిట్టం చేస్తున్నారు. ఢిల్లీలో మూడువేలకు పైగా మందిరాలు, గురుద్వారాలు, మసీదులు. చర్చిలు ఈ ప్రభుత్వ భూములపైనే నిర్మించినట్లు ఒక సర్వే ద్వారా తెలిసింది. రింగ్ రోడ్ పై డి. డి. ఎకు చెందిన 12 ఎకరాల భూమిపై ఒక గురుద్వార్ నిర్మించారట. ఈ ఆక్రమణ దారులకు వెనుక రాజకీయ హస్తం వుండటం వలన ఏమీ చేయలేకపోతున్నారు. (హిం.)

ప్రతిజిల్లా కేంద్రంలో సంగీత పాఠశాల: మంత్రి వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 28:

ప్రతిజిల్లా కేంద్రంలోను ఒక సంగీత పాఠశాల ప్రారంభించనున్నట్లు సాంస్కృతిక శాఖమంత్రి శ్రీ రామకృష్ణంరాజు తెలిపారు. అయితే ఈ పాఠశాలల కోసం స్థానికంగా నిధులు కూడా సేకరిస్తామని శుక్రవారం ఆయన ఇక్కడ విలేకరులకు చెప్పారు

నిజామాబాద్, ఎరంగల్, గుంటూరులలో సంగీత పాఠశాలలను సంగీత కళాశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఐదు సంగీత కళాశాలలు వున్నాయి.

జంట నగరాలలో రవీంద్ర భారతి మాదిరి ప్రభుత్వ ఆడిటోరియాలు మరికొన్ని నిర్మించనున్నట్లు మంత్రి చెప్పారు. వీటి నిర్మాణానికి స్థలాలను ఒక సంఘం నిర్ణయిస్తుందని తెలిపారు.

స్పోర్ట్స్ కౌన్సిల్

స్పోర్ట్స్ కౌన్సిల్‌లో డబ్బు దుర్వినియోగం గురించి తమకు ఎట్టివిర్యాదు లేదని, కౌన్సిల్ అధ్యక్షుడు కార్యదర్శి మధ్య సయోధ్య కుదిరిందని అన్నారు. అయితే వీరిరువురిని మార్చేది లేదని అన్నారు. ఈ వ్యవహారం విషయమై విచారణ జరిపించేది లేదని చెప్పారు.

వీరేశలింగం

రాజమండ్రిలో సంఘ సంస్కర్త కందుకూరి వీరేశలింగం ఇంటిని స్వాధీనం చేసుకొని, స్మారకంగా అభివృద్ధి చేయడానికి చట్టబద్ధమైన చిక్కులు ఏర్పడ్డాయని, వాటిని 15 రోజులలో అధిగమించగలమని అన్నారు.

ప్రపంచ ద్వితీయ తెలుగు మహాసభల నిర్వహణలో అవకతవకలపై దిలీసుఖ్‌రాం విచారణసంఘం దర్యాప్తు పూర్తికావస్తున్నదని రాసున్న శాసనసభ సమావేశంలో ఈ దర్యాప్తు నివేదిక సమర్పిస్తామని అన్నారు.

విటమిన్-బి 12 లోపాన్ని ఇడ్లీలు నివారిస్తాయి

బెంగుళూరు, మే 28:

నిత్యం ఇడ్లీ తినే శాకాహారులకు విటమిన్-బి12 లోపంరాదు,

రోజూ 75 గ్రాములు నుంచి 150 గ్రాముల బరువు గల ఇడ్లీలను తింటే రోజూ కావలసిన విటమిన్-బి12 లభిస్తుందని బరోడాలోని ఎం. ఎస్ విశ్వవిద్యాలయం ఆచార్యులు వర్షాషా. జడ్. జె. పరేఖ్‌లు పరిశోధించి ఈ విషయం తెలియచేశారు.

ట్రక్కు, రైలు ఢీ: ముగ్గురి మృతి

అహ్మదాబాద్, మే 28:

సూరత్ సమీపంలో ఉధ్నా, తల్సాస్ స్టేషన్ మధ్య లెవెల్ క్రాసింగ్‌వద్ద ఒక ట్రక్కును హౌరా ఎక్స్‌ప్రెస్ ఢీ కొనడంతో ట్రక్కులో ప్రయాణం చేస్తున్న ముగ్గురు మరణించారు.

సైదాపూర్ వ్యవసాయ కూలీలపై పోలీస్ దౌర్జన్యాలు

హైదరాబాద్, మే 28:

భువనగిరి తాలూకా సైదాపూర్ గ్రామంలో పోలీసుల దౌర్జన్యాలు పేరిగిపోయాయని ఏ కారణం లేకుండానే వ్యవసాయ కూలీలు 27 మందిని పోలీసులు అరెస్టు చేసి వారిని హింసిస్తున్నారని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (బి. పి. డి. అం) ఒక ప్రకటనలో ఆరోపించింది.

వేతనాలు పెంచాలని కోరుతూ కూలీల సంఘం నాయకత్వంలో వ్యవసాయ కూలీలు మే 22న ఉరేగింపు జరిపారని. పోలీసుల సహాయంతో ఈ ఉరేగింపును చెదరగొట్టేందుకు ధూస్వాములు ప్రయత్నించారని. వారి నాయకులను పోలీసులు అరెస్టు చేశారని బి. పి. డి. అర్. పేర్కొన్నది. 23 న 150 మంది పోలీసులు గ్రామంలో ప్రవేశించి గ్రామస్థులకు భయభ్రాంతులను చేశారని, 9 మంది మహిళలతో సహా 19 మంది వ్యవసాయ కూలీలను అరెస్టు చేశారని. బుధవారం పోలీసు స్టేషన్‌లో వారిని హింసించారని తెలియ చేసింది.

మహిళలను పోలీసులు దారుణ హింసలు పెడుతున్నట్లు తెలిసిందని బి. పి. డి. అర్. పేర్కొన్నది

12 మందిని మాత్రమే అరెస్టు చేశామని పోలీసు అధికారులు తప్పుడు ప్రకటనలు చేసి మభ్యపెడ జూస్తున్నారని సంస్థ తెలియజేసింది.

అరెస్టు చేసిన తారాదేవి పేరటనే మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలని, సైదాపురంలో నియమించిన పోలీసు దళాలను వెంటనే వెనక్కి వేయాలని బి. పి. డి. అర్. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

సి.పి.ఐ. నాయకుల ఖండన

భువనగిరితాలూకా సైదాపురం గ్రామములో మే 21 వ వ్యవసాయ కార్మికుల ఉరేగింపుపై పోలీసు జరిపిన దాడులను, గాలిలో కాల్పులు జరుపడాన్ని భువనగిరి తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి కె. వీరారెడ్డి సహాయకార్యదర్శి బి. రాంచంద్రయ్య ఒక సమష్టి ప్రకటనలో ఖండించారు.

ఈ ఉరేగింపును చెదరగొట్టడానికి ముందుగా కొంతమంది రౌడీలు ఎస్. ఐ. యాదగిరిగుట్ట పోలీసులకు తెలువగా ఉరేగింపుని చిన్నాభిన్నం చేసి ఇటీవల యాదగిరిగుట్ట లో వి ఎం. మల్లయ్య సత్రంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కొంపాలిమజలు అనే మూడు సంవత్సరాల అమ్మాయి అక్కడికక్కడే మరణించగా దీనిపై చేయబడిన కారును ఒక ప్రయివేటు డ్రైవరు సహాయంతో లీసుకొనివెళ్లి వ్యవసాయ కార్మికుల ఉరేగింపుపై ఎస్. ఐ. దాడిచేయవలసిన అవసరం ఎందుకు వచ్చిందని వారు ప్రశ్నించారు.

ఇక్కడ స్త్రీలు, పురుషులు పోలీసులు తమపై జరుపుతున్న దాడులను వివరిస్తూ గత కొద్దిరోజులలోనైనా పోలీసులనాడు తప్పించుకున్నాము కాని ఈ నాడు కొందరి గ్రామస్థుల సహాయముతో పోలీసులు చేస్తున్న దాడులు తప్పించుకోలేక పోతున్నామని మాట్లాడుటానికి జనం భయకంపితులై యున్నారన్నారు. ఈ రకంగా భయానక పరిస్థితి నెలకొనటానికి దారితీసిన పరిస్థితి పైన స్త్రీలపై, జరిపిన చిత్రహింసలపైన ప్రభుత్వం వెంటనే మెజిస్ట్రీరియల్ విచారణజరిపి. అందుకు బాధ్యులైన ఎస్.ఐ పై చర్య తీసుకోవాలని వెంటనే గ్రామములోనుండి పోలీసు క్యాంపు ఎత్తివేసి ప్రజలలోయున్న భయంకర పరిస్థితిని తొలగింపు చేయాలని వారుకోరు. యాదగిరిగుట్ట పరిధిలో గల గ్రామం ప్రజలను హింసించి ఎస్. ఐ. వసూలు చేసిన వేలాది రూపాయల లంచాలపై వివరాలను తెలుసుకోనేందుకు ప్రతిపక్ష నాయకుల చేత శాసనసభ నడిచిన ఒక కమిటిని వేసి ప్రభుత్వం విచారణ జరిపించి ఎస్. ఐ. చర్యలపై సమగ్ర దర్యాప్తుజరపాలని తాలూకా కమ్యూనిస్టుపార్టీ ప్రభుత్వానికిడిమాండుచేసింది.

విద్యావంతులైన హరిజన, గిరిజనులకు చిన్న చిన్న పారిశ్రామిక వాడల ఏర్ప

సినీమా కబుర్లు

'సూపర్ మాన్'లో కథానాయకుడిగా క్రిష్టఫర్ రీవ్

సాహస కథా చిత్రం 'సూపర్ మాన్-2'

ప్రేక్షకులలో ఉత్సుకత, గగుర్పాటు కలిగించే అత్యంత సాహస కృత్యాలతో నిండిన అంగ చిత్రాలు ఎన్నో వచ్చాయి. ఇదివరలో సూపర్ మాన్-1, విడుదలయింది. ఇప్పుడు సూపర్ మాన్-2. రాజధానిలోని సంతోష్ థియేటరులో చూపిస్తున్నారు. ప్రపంచ అధిపత్యానికై రాక్షస శక్తులకు దొరికిన విలన్ ముఠాను సూపర్ మాన్-2 ధైర్యంగా ఎదుర్కొని పోరాడి విజయం సాధించడం ఇందులో కథా వస్తువు.

సూపర్ మాన్‌గా క్రిష్టఫర్ రీవ్, లాయిస్‌లేన్‌గా మార్గట్ కిడర్, విలన్ ముఠాకు చెందిన లెక్స్‌లూథర్‌గా గీనీహాక్మన్ తదితరులు నటించారు. చిత్రానికి దర్శకుడు - రిచర్ డ్ డొనర్, నిర్మాత-పియర్ స్పెంగ్లర్, కెమెరా-థామస్ పింక్టర్, కథ-మెరియోపిజో.

ఇది టెక్నికలర్ చిత్రం, వార్నర్ బ్రదర్స్‌వారి సమర్పణ.

కలహాల కాపురం

విజయమాధవి సినీ ఎంటర్‌ప్రయిజెస్ వారి నవ్వుల చిత్రం "కలహాల కాపురం" జంటనగరాలలోని సుదర్శన్, కృష్ణ, కృష్ణమహల్, అలంకార్ థియేటర్లలో విడుదలయింది. ఇది ఒక అక్కచెల్లి హృద్య కథా చిత్రం. ప్రేక్షకులకు విసుగు కలిగించకుండా చివరి వరకు సరదాగా వినోద కాలక్షేపం ఇస్తూ హాయిగా నవ్విస్తుంది.

ముగింపులో ఒక చిన్న "క్లైమాక్స్" ఇతివృత్తం కూడా అసలు కథకు సరిపోయేలా జోడించారు. చంద్రమోహన్, జయసుధ, రావుగోపాలరావు, ప్రభాకర్‌రెడ్డి తదితరులు నటించిన ఈ చిత్రానికి దర్శకుడు — కె. వాసు. నిర్మాత వడే షోర్, సమర్పణ - వడే శోభ నాద్రి, నిర్వహణ - వడే రమేశ్.

బందిపోటు

విప్లవ సింహం

సత్యామూవీస్, వేణూమూవీస్ వారి సమర్పణగా "బందిపోటు విప్లవ సింహం" సు రాజధానిలోని సుదర్శన్ 70, మీరా, సత్యం, శ్రీదేవి, పార్క్ థియేటర్లలో లక్ష్మీఫిలిమ్స్ వారు విడుదల చేశారు.

యువ విప్లవకారులు ఆవేశపరులై సాగినున్న దౌర్జన్యకాండను వరనిస్తూ రమ అనే యువకుడు గ్రామీణులను సంఘటితపరచడం, విప్లవకారుల నెదుర్కోవడం, చివరిలో వారు పట్టుబడడం ఈ చిత్రం కథావస్తువు. విప్లవ కారుడుగా చిరంజీవి, వారి నెదిరించిన దీపుడుగా మాజీ సైనికోద్యోగి రముగా రజనీకాంత్. విప్లవకారుని ప్రియురాలుగా శ్రీప్రియ తదితరులు నటించారు.

దర్శకుడు — ముత్యరామన్, నిర్మాత - పి. శ్రీనివాసరావు.

'సూర్జహాన్'ను వేధిస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వం

ప్రఖ్యాత వేనద్యగాయని మధుర వాణి శ్రీమతి నూర్జహాన్‌ను పాకిస్తాన్‌లో మత దురహంకార ప్రభుత్వం వేధిస్తున్నతీరును బొంబాయిలోని భారత కల్యాణ్‌మంచ్ నిశితంగా విమర్శించింది. ఆమె "సంగీతం నాఆరాధన" అని ప్రకటించినందుకు ఎన్నోఅవమానాలు పాలవుతున్నది.

ఆమెను ముస్లిం మతంనుంచి వెలివేశారు. ముస్లింల స్మశాన వాటికలో ఆమెను సమాధి చేయరాదని శాసించారు. ఆఖరుకు అంత్యక్రియల ప్రార్థనలు కూడా జరుపరాదని హెచ్చరించారు. పైగా ఇటీవల ఆమె భారత సందర్శనకు వచ్చినప్పుడు పాకిస్తాన్ పౌరులు ఆమె ఇక్కడ పాడకూడదని షరతు పెట్టారు.

ముస్లిం మతతత్వవాదులు వ్యాయాన్ని, ధర్మాన్ని ఎలా అణచివేస్తున్నారో ఇది నిరూపిస్తున్నదని కల్యాణ్‌మంచ్ కోశాధికారి సాదాశివాతిలారీ విందూలాల్ సూచిస్తున్నారు.

ఎ. సి. థియేటర్లలో ఉక్కతో మగ్గుతున్న ప్రేక్షకుల అగచాట్లు

హైదరాబాద్, మే 28

ఇండస్ట్రియల్‌లోని కొన్ని ఎయిర్ కండీషన్ సినిమా థియేటర్లలో ప్రేక్షకులు ఉక్కపోసి సతమతమౌతున్నారనీ, థియేటర్ యజమానులు చేసున్న దగాయే ఇందుకు కారణమని నగర యూత్ కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ భువనేశ్వర్ ఏనకా పోలీసు కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు.

సినిమా ఆరంభం కావటానికి ముందు ఎ. సి. యంత్రాలను పని చేయించి సినిమా మొదలైన కొద్ది కాలానికి వాటిని ఆపుచేస్తున్నారనీ, అలాగే ఇంటర్ వల్‌లోనూ, సినిమా చివర ఎ. సి. యంత్రాన్ని పనిచేయించి ప్రేక్షకులకు భ్రమ కలిగిస్తున్నారనీ, సినిమా చూచినవారితోనేవో ప్రేక్షకులు ఉక్కతో మగిపోతున్నారనీ ఆయన అన్నారు.

ఈ విధంగా ప్రేక్షకులను దగా చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్య తీసుకోవాలని తాము కమిషనర్‌ను కోరామనీ, ఈ వ్యవహారాన్ని పరిశీలించగలమని కమీషనర్ హామీ యిచ్చారనీ శ్రీ భువనేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

జైల్‌సింగ్ ఆరోగ్య పరిస్థితి మెరుగు

న్యూఢిల్లీ, మే 28:

అనుమతి నంచి బయటకు వెళ్లి కొద్దిసేపు గడిపి రావడానికి కేంద్రమంత్రి శ్రీ జైల్‌సింగ్‌కు విన్న ఉపయం అనుమతి లభించింది. ఈ నెల 10వ తేదీన ఆయన ఇక్కడి అఖిలభారత ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేరారు. అప్పట్నుంచి చికిత్స పొందుతున్నారు.

శ్రీ జైల్‌సింగ్ తన కార్యాలయంలో గంటసేపు గడిపారు. కొన్ని పత్రాలు చూశారు. కేంద్ర సచివాలయం సమీపాన బంగ్లా సాహెబ్ గురుద్వారా సందర్శించారు. సాయంత్రం తమ వార్డుగదిలో పడక కుర్చీలో విశ్రాంతి తీసుకుంటూ తాము స్వస్థులు కులాసాగా ఉన్నామని శుక్రవారం సాయంత్రం తమను ఆసుపత్రినుంచి పంపివేస్తారని తెలిపారు.

శ్రీ జైల్‌సింగ్ మూడువారాల పాటు తమ కార్యాలయంలో లేఖలు ఎవరు చూచుకోవడానికి వైద్యులు అనుమతించారని శ్రీ జైల్‌సింగ్ విలేకరులకు చెప్పారు. అయితే ఈ మూడువారాల పాటు ఆయన ఆరోగ్యం జాగ్రత్తగా పరిశీలిస్తూ ఉంటారు.

కొత్త రకం కలరా టీకా

న్యూఢిల్లీ, మే 28

ఇప్పటివున్న టీకా మందుకంటే సమర్థవంతమైన, దీర్ఘకాలిక పటిమం ఉండే కలరా వ్యాధి నిరోధక వాక్సిన్ త్వరలో తయారయే అవకాశాలు గోచరిస్తున్నాయి. "అండర్ స్టాండింగ్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్" సంస్థలో ఇందుకు సంబంధించిన పరిశోధనలు ఒక కొలిక్కి వస్తున్నాయి.

ప్రస్తుతం కలరా నిరోధక ఇవ్వబడుతున్న టీకా మందు వల్ల పూర్తి రక్షణ చేకూరడం లేదు పైగా దాని ప్రభావం ఆరు నెలల వరకే ఉంటుంది.

పి హెచ్ డి

కాకతీయ యూనివర్సిటీ కెమిస్ట్రీ లెక్చరర్ పి. స్వామి చిన్నయ్య కరీంనగర్ తిమ్మాపూర్ గ్రామంలో వివాహమాడారు. బంధు మిత్రులు, అధికారులు హాజరయి వధూవరులను ఆశీర్వదించారు.

విశాఖలో అగ్గి ఇటుకల కర్మాగారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 28:

85 లక్షల వ్యయంతో విశాఖపట్నంలో నిర్మించబడుతున్న ఆంధ్రప్రదేశ్ రిఫ్రాక్టరీస్ కర్మాగారానికి 29న కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ నారాయణ్‌దత్ తివారీ శంకుస్థాపన చేయగలరు

ఈ కర్మాగారంలో అధిక ఉష్ణాన్ని తట్టుకోగల అగ్గి ఇటుకలను తయారు చేస్తారు. ఉక్కు కర్మాగారాలు, విద్యుత్ నంచే కొలిమిలు మున్నగు వాటి కర్మాగారాలలో ఈ ఇటుకలు వాడబడతాయి.

పరిశోధనపై పేడిమిని తట్టుకోగల యిటుకలను ప్రయత్నం విదేశాలనుండి దిగుమతి చేసుకుంటున్నారని, ఇకపై ఆ అవసరం ఉండదనీ సంస్థ చైర్మన్ శ్రీ జి. ఆర్. అగర్వాలా ఇక్కడ జరిగిన ఒక వార్తా గోష్ఠిలో వివరించారు. సమిష్టి రంగంలో ప్రారంభమైన ఈ సంస్థలో ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు భాగస్వామ్యం ఉంది.

తమ సంస్థ విశాఖ ఉక్కు ఫాక్టరీ అవసరాలను రాష్ట్రంలోని యితర ఫాక్టరీల అవసరాలనూ తీర్చ గలదని శ్రీ అగర్ వాల్ అన్నారు. కర్మాగారంలో ఆదిలో 500 మందికి ఉపాధి లభించగలదని పూర్తి ఉత్పాదక శక్తి అందుకున్నప్పుడు 1500 మందికి ఉద్యోగాలు లభించగలవని ఉద్యోగుల సంఖ్యలో స్థానికులకే ప్రాధాన్యత యిస్తామని శ్రీ అగర్వాల్ వెల్లడించారు.

ఎ. సి. థియేటర్లలో ఉక్కతో మగ్గుతున్న ప్రేక్షకుల అగచాట్లు

హైదరాబాద్, మే 28

ఇండస్ట్రియల్‌లోని కొన్ని ఎయిర్ కండీషన్ సినిమా థియేటర్లలో ప్రేక్షకులు ఉక్కపోసి సతమతమౌతున్నారనీ, థియేటర్ యజమానులు చేసున్న దగాయే ఇందుకు కారణమని నగర యూత్ కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ భువనేశ్వర్ ఏనకా పోలీసు కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు.

సినిమా ఆరంభం కావటానికి ముందు ఎ. సి. యంత్రాలను పని చేయించి సినిమా మొదలైన కొద్ది కాలానికి వాటిని ఆపుచేస్తున్నారనీ, అలాగే ఇంటర్ వల్‌లోనూ, సినిమా చివర ఎ. సి. యంత్రాన్ని పనిచేయించి ప్రేక్షకులకు భ్రమ కలిగిస్తున్నారనీ, సినిమా చూచినవారితోనేవో ప్రేక్షకులు ఉక్కతో మగిపోతున్నారనీ ఆయన అన్నారు.

ఈ విధంగా ప్రేక్షకులను దగా చేస్తున్న యాజమాన్యాలపై కఠిన చర్య తీసుకోవాలని తాము కమిషనర్‌ను కోరామనీ, ఈ వ్యవహారాన్ని పరిశీలించగలమని కమీషనర్ హామీ యిచ్చారనీ శ్రీ భువనేశ్వర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భారత పరిశ్రమలు ప్రాజెక్ట్‌ల్లో పెట్టుబడికి నౌరూ సంసిద్ధత

న్యూఢిల్లీ, మే 28:

భారత దేశంలో ప్రాజెక్టులు, పరిశ్రమలలో తమ మిగులు నిధులు పెట్టుబడి పెట్టేందుకు నౌరు సంసిద్ధతవ్యక్తం చేసింది.

"ఆకాశవాణి"కి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో నౌరూ అధ్యక్షుడు శ్రీ హమ్మెల్ డి రాంరు మాట్లాడుతూ భారత దేశంలో ఇంకా ఎక్కువ పోటీలు అవసరమని, ఇందుకు పెట్టుబడి పెట్టడానికి తాము సిద్ధమని అన్నారు. తమ దేశం మిగులు నిధులు పెట్టుబడికి వరిన మార్గాల కోసం నౌరూ అన్వేషిస్తున్నదనీ, భారత దేశం ఇందుకు సరైన ప్రదేశమనీ, అందు భావిస్తున్నామని ఆయన చెప్పారు.

నౌరు ప్రపంచంలోకెల్లా అతి చిన్న దేశం. ఆస్ట్రేలియా సమీపంలో పసిఫిక్ సముద్రంలో వున్న ఈ ద్వీపం వైశాల్యంలో, జనాభాలో (ఏడువేలు) చిన్నదయినా, భాస్వరం గనుల కారణంగా తలసరి ఆదాయంలో ప్రపంచంలోని అతి సంపన్న దేశాలలో ఒకటిగా భావించవలసి వుంటుంది. భాస్వరం ఒకేసారి ఎగుమతి మంచి లభిస్తున్న ధనం ప్రయోజనకరంగా వినియోగించడం ఈ దేశానికి ఒక సమస్య.

నౌరూను పరమాన దేశంగానే పరిగణించాలని ఆ దేశాధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఉత్పత్తి రేటు (జి. యన్. పి) ఎక్కువయినప్పటికీ ఆసియన్ డెవలప్‌మెంట్ బాంక్, ఇతర ఆర్థికసహాయ సంస్థల్లో తమకు సభ్యత్వం లభించేందుకు భారతదేశం తోడ్పడాలని ఆయన కోరారు.

21 మంది మంత్రుల ఓటమి

న్యూఢిల్లీ, మే 28:

నాలుగు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రులు చాలా మంది ఓటమి పాలయినారు. హర్యానా ఎన్నికలు బెంగాలులో ఇది మరింతగా ప్రస్ఫుటమైంది.

మొత్తం 21 మంది మంత్రులు ఓటర్ల విశ్వాసం కోల్పోయారు వీరిలో 11 మంది ఇటీవలకాలి హర్యానాలో నియమితులయిన మంత్రి వర్గంలోనివారే అంటే ఆ మంత్రి వర్గంలో మూడింట రెండు వంతులమంది మంత్రులు ప్రజా విశ్వాసం కోల్పోయారన్నమాట.

ఇక పోతే అధికారం పట్టిన బెంగాలులో లెఫ్ట్ ఫ్రంటు మంత్రులు కూడా ఎన్నికల్లో ఓడిపోయారు గత లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంలో పనిచేసిన ఆర్థికమంత్రి డా॥ అశోక్ మిత్రను రాష్ట్ర హోం వ్యవహారాల మంత్రి అయిన శ్రీ సుదర్శన్ నాయర్ కూడా ఓడిపోయారు

హిమాచల్ ప్రదేశ్ కాబినెట్ మంత్రులు ఏడుగురిలో ఇద్దరు ఓడిపోయారు. పంచాయతీ శాఖ సహాయమంత్రి పరోక్షిత్ కూడా ఓటమి చవిచూశారు.

కేరళలో పూర్వపు కరుణాకరన్ మంత్రి వర్గంలో ఆరోగ్య యాత్రా శాఖల మంత్రి అయిన శ్రీ సుదర్శన్ నాయర్ కూడా ఓడిపోయారు

నౌరూ అధ్యక్షునికి ఢిల్లీలో వీడ్కోలు

న్యూఢిల్లీ, మే 28:

ఢిల్లీలో రెండు రోజుల పర్యటనానంతరం నౌరూ అధ్యక్షుడు హమ్మెల్ డిరాంరు కొచ్చిన కు బయలుదేరివెళ్లారు ఇక్కడి విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఆయనకు ఘనంగా వీడ్కోలు చెప్పారు

త్రివిధ దళాల తరఫున ఆయనకు 21 సార్లు తుపాకులు పేల్చి వందన మర్పించబడింది. ఆయన వారం రోజులు పర్యటించేందుకు మనదేశం వచ్చారు.

సార్జా అధినేత ఢిల్లీ ఆగమనం

న్యూఢిల్లీ, మే 28:

షార్జా పాలకుడు షేక్ సుల్తాన్ మహమ్మద్ ఎల్ కాసిమీకి ఇక్కడి మనస్వాగతం ఇవ్వబడింది. ఆయన 12 రోజులపాటు వుంటారు.

ఉపరాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా స్వయంగా స్వాగతం పలికారు.



బలం పుష్టికి డాక్టర్ మల్లెస్

డా॥ ఎం. పి. సెక్స్

స్పెషలిస్టును సంప్రదించండి. వీరు బలహీనతకు నిష్ణాతులైన చికిత్స చేయుదురు. గత 15 సంవత్సరాలుగా వీరి పేటెంటు మందులతో రంగంలో గణనీయమైన సేవను చేసియున్నారు. వీరిని సంప్రదించి కొత్త జీవితమును కొత్త శక్తి బలాన్ని పొంది దాంపత్య జీవితాన్ని సుఖమయం చేసుకోండి.

హైదరాబాద్ క్లినిక్

వెంకటేశ్వరా క్లినిక్స్ దర్శన్. నారాయణగుడ, హైదరాబాద్. ఫోన్: 63449.

వేళలు ఉదయం 10 నుండి 1 గంట సాయంత్రం 5 నుండి 8 గంటలు

పాండిచేరి ప్రభుత్వము

సాంఘిక సంక్షేమ శాఖ

వికలాంగుల జనభా సేకరణ

వికలాంగులకు విన్నపము

ఈ కేంద్రపాలిత ప్రాంతములోగల వికలాంగుల జనాభా సేకరణకు పాండిచేరి ప్రభుత్వము ఉద్దేశించినది.

వికలాంగులైన వ్యక్తులు తమపేర్లను తమనివాసములకు దగ్గరిలోని బాల్వాడి/ఆంగన్‌వాడి సెంటర్‌లో లభించు ఫారములను పూర్తి చేసి తమపేర్లు రిజిస్టరు చేసుకొనవలెను.

డైరెక్టర్

సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటు.

No. Infor/4045/SE(T) Advt/82

UPSC Advt. No. 22

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

MINISTRY OF AGRICULTURE
1. One Sr Res Offcr (Animal Ecologist), Forest Res Instt & Colleges, Dehra Dun.
Pay : Rs 1100-1600, Age : Not exceeding 40 yrs. EQ : (i) 2nd Cl M.Sc. Deg in Zoology or Botany etc. or eqv. (ii) About 5 yrs exp in the field of wildlife Ecology in a University, a res Orgn or a National Park.
2. One Sr Extension Methods Offcr, Central Plant Protection Trg Instt, Hyderabad.
Pay : Rs. 1100-1600 Age : Not exceeding 40 yrs. EQ : (i) 2nd Cl Deg in Agri followed by Post-grad in Agril Extension/Extension education. (ii) 5 yrs pract exp in Agril Extension or Farm Information Work in the field or in the Extension Education Deptt of an Agril College/University.
3. One Jr Scientific Offcr (Toxicology), D'te of Plant Protection, Quarantine & Storage.
Pay : Rs. 700-1300. Age : Not exceeding 35 yrs. EQ : (i) A recog medical qual. OR B.V.Sc. or M.Sc. (Bio-Chemistry) or eqv. (ii) 3 yrs Lab exp in Pathology or Pharmacology or Bio-Chemistry.
4. One Surveillance Offcr, D'te of Plant Protection, Quarantine & Storage, Faridabad.
Pay : Rs. 650-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) M.Sc. Deg in Zoology or Entomology or Botany with specialisation in Plant Pathology or eqv & 2 yrs exp in the Central Plant Protection Field. OR B.Sc Deg with Zoology or Botany as one of the subjects/B.Sc. (Agri) Deg or eqv with a certificate of advanced trg from the Plant Protection Trg Instt, Hyderabad & 4 yrs exp in the Plant Protection field. (ii) Sound knowledge of pests of Agril importance.
5. One Sr Asstt (Sheep Breeding), Office of the Dir, Central Sheep Breeding Farm, Hissar. (Resvd for SC).
Pay : Rs. 550-900. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg in Veterinary Sc/Animal Husbandry or eqv. (ii) About 2 yrs exp of working on a sheep farm.
MINISTRY OF DEFENCE
6. One Scientist 'C', Def Metallurgical Res Lab, Hyderabad, Res & Dev Orgn.
Pay : Rs. 1100-1600 Age : Not exceeding 30 yrs. EQ : (i) 2nd Cl Master's Deg in Chemistry or eqv (ii) 4 yrs exp in the field of Metallurgical analysis using sophisticated instruments such as atomic absorption/emmission spectrometers, gas analyzers etc. Ability to independently standardize, repair & maintain above equipments & to modify them to suit spl metallurgical R. & D needs.
7. Four Sr Design Offcrs, Gr II (Construction), Naval Hqrs. (1 post resvd for ST failing unresvd).
Pay : Rs. 700-1300. Age : Not exceeding 35 yrs. EQ : Deg in Naval Architecture or eqv.
8. Four Jr Design Offcrs (Construction), Naval Hqrs. (1 post each resvd for SC & ST).
Pay : Rs. 650-1200 Age : Not exceeding 30 yrs. EQ : Deg in Naval Architecture (pref 1st Cl) or eqv.
MINISTRY OF EDUCATION & CULTURE
9. One Cameraman (Movie), Central Instt of Indian Languages, Mysore.
Pay : Rs. 550-900. Age : Not exceeding 30 yrs. EQ : (i) Dip in Cinematography with specialisation in Movie/T.V. Camera operation from a recog Instn. (ii) 2 yrs professional exp.
MINISTRY OF HEALTH & FAMILY WELFARE
10. One Asstt Dir (Pathology), C.L.T.R.I. Chingleput.
Pay : Rs. 1100-1800+NPA on the following rates : 1 to 3 stages—Rs. 300, 4 to 6 stages—Rs. 350, 7 to 9 stages—Rs. 400, 10 to 12 stages—Rs. 450, 13 to 14 stages—Rs. 500 P.M. Age : Not exceeding 45 yrs. EQ : (i) A recog medical qual. (ii) Post-grad quals in Pathology. (iii) At least 3/5 yrs work in a respons position connected with the speciality for P.G. Deg/Dip holders respectively.
11. One Production Manager. (Resvd for SC).
Pay : Rs. 1100-1600. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg or eqv. (ii) Dip in Printing & allied trades with spl emphasis on photo-lithography from a recog Tech Instn or eqv. (iii) About 7 yrs pract exp in a supervisory capacity in a printing Orgn of repute having offset presses.
12. One Jr Analyst (Microbiology), Central Food Lab, Calcutta, D.G.H.S. (Resvd for SC).
Pay : Rs. 650-960. Age : Not exceeding 35 yrs. EQ : (i) Master's Deg in Microbiology, Bio-Chemistry or Bacteriology or Bachelor's Deg in Food Tech with specialisation in Microbiology or Bacteriology or eqv qual. (ii) About 2 yrs exp of res in a Lab in assaying & Testing in the field of Microbiology or Bacteriology.
MINISTRY OF HOME AFFAIRS
13. Eight Sr Geographers, Office of the Registrar General, India. (2 & 1 posts are resvd for SC & ST respectively).
Pay : Rs. 650-960. Age : Not exceeding 30 yrs. EQ : Master's Deg in Geography, OR Master's Deg in Economics with Honours Deg in Geography or eqv.
14. One Translation Offcr, Central Translation Bureau, Official Language Deptt.
Pay : Rs. 650-960. Age : Not exceeding 35 yrs EQ : (i) 2nd Cl Master's Deg in Hindi or 2nd Cl Master's Deg in English with Hindi as an elective subject at Deg stage or 2nd Cl Master's Deg in Sanskrit with Hindi & English as elective subjects at Deg stage or eqv. (ii) About 3 yrs exp of translation work from English to Hindi & vice-versa out of which at least 1 yr exp shd be that of supervision & vetting of translation.
MINISTRY OF INFORMATION & BROADCASTING
15. One Educational Adviser, Films Divn. (Resvd for SC).
Pay : Rs. 840-1200. Age : Not exceeding 50 yrs. EQ : (i) Master's Deg or eqv Honours Deg. (ii) About 3 yrs exp of teaching and/or educational admn. (iii) Trg and/or exp in the field of audio-visual education pref in the production & use of films & film strips. OR Exp of dramatics, incl writing and/or production of plays. (iv) Sound knowledge of at least one Indian language.
MINISTRY OF LAW, JUSTICE & COMPANY AFFAIRS
16. One Asstt Registrar, Income-Tax Appellate Tribunal.
Pay : Rs. 650-1200. Age : Not exceeding 40 yrs. EQ : (i) Deg in Law or eqv. (ii) 3 yrs administrative exp in a respons capacity in a Govt or Semi-Govt Orgn or Commercial concern of repute. Promotion Prospects : As Dy. Registrar (Rs. 1100-1600).
MINISTRY OF SHIPPING & TRANSPORT
17. One Dy Dev Adviser.
Pay : Rs. 2250-2500. Age : Not exceeding 50 yrs. EQ : (i) Deg in Civil Engg or eqv. (ii) At least 15 yrs exp in a respons capacity in various branches of Civil Engg particularly in port planning & construction.
MINISTRY OF SUPPLY & REHABILITATION
18. Two Asstt Dirs (Physical) (Civil), National Test House, Calcutta.
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Physics (Pure or Applied) or Chemistry (Pure or Applied or Industrial) or Deg in Chemical Tech or Deg in Civil Engg or eqv. (ii) 3 yrs exp in a recog testing Lab dealing with testing & evaluation of Cement & allied products, timber or building & road materials or sanitary appliances or fire fighting appliances or refractory materials or heat insulating materials.
19. Two Asstt Dirs (Physical) (Textile, Rubber & Plastics), National Test House, Calcutta. (1 post resvd for ST failing unresvd).
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Physics (Pure or Applied) or Master's Deg in Chemistry (Pure or Applied or Industrial) or Deg in Textile Tech or Deg in Rubber & Plastic Tech or Deg in Chemical Tech or eqv. (ii) 3 yrs exp in testing of Textiles/Rubber/Plastic/Paper/Leather & their products.
20. Two Asstt Dirs (Mech), National Test House, Calcutta.
Pay : Rs. 700-1300. Age : Not exceeding 40 yrs. EQ : (i) Master's Deg in Physics (Pure or Applied) or Deg in Mech Engg or Metallurgy or eqv. (ii) 3 yrs exp in Mech testing of Engg materials of diverse types & acquaintance with modern methods of engg measurements.
MINISTRY OF RURAL RECONSTRUCTION
21. One Asstt Dir (Livestock Products).
Pay : Rs. 700-1300. Age : Not exceeding 35 yrs. EQ : Master's Deg in Microbiology or in Veterinary Sc with specialisation in Microbiology or eqv. (ii) 3 yrs exp in a respons capacity in Physical, Chemical or Microbiological analysis relating to Assay of Meat & Meat Food Products.
DEPARTMENT OF CULTURE
22. One Asstt Anthropologist (Cultural), Anthropological Survey of India.
Pay : Rs. 650-1200. Age : Not exceeding 30 yrs. EQ : (i) Master's Deg in Anthropology or eqv with evidence of specialisation in Cultural Anthropology. (ii) About 1 yr res exp in the field of Cultural Anthropology.
NOTE : Must be prepared to undergo extensive tours.
23. One Exhibition Offcr, National Museum, New Delhi.
Pay : Rs. 550-900. Age : Not exceeding 30 yrs. EQ : (i) Master's Deg in History with spl knowledge of Indian antiquities or eqv. (ii) Dip in Museology of a recog Instn. OR 2 yrs exp in a museum of a standing or a comparable Instn (iii) Exp of arranging exhibitions in a museum of standing or Instn. (iv) Exp of interpretation of Museum materials to Public.
EMPLOYEES STATE INSURANCE CORPORATION
24. Sixty Asstt Regional Dirs/Managers Gr I/Dy Accounts Offcrs/Section Offcrs. Posts are interchangeable. (9 & 5 posts resvd for SC & ST respectively 2 posts resvd for SC failing for ST & 1 post resvd for ST failing for SC).
NOTE : A screening Test may be held, if considered necessary by UPSC.
Pay : Rs. 650-1200 Age : Not exceeding 35 yrs. Relaxable for Govt. Servants & Employees of the E.S.I.C. EQ : (i) Deg or eqv (ii) About 5 yrs exp in a respons capacity in a Govt. or Quasi-Govt Orgn or Public Body or Insurance Company or Scheduled Bank Important. The Screening Test if considered necessary, will be held at the following centres. Agartala, Ahmedabad, Allahabad, Bangalore, Bhopal, Bombay, Calcutta, Chandigarh Cochin, Cuttack, Delhi, Dispur (Gauhati), Hyderabad, Jaipur, Jammu Lucknow, Madras, Nagpur, Panaji (Goa), Patna, Srinagar & Trivandrum subject to change depending on the circumstances & at the discretion of the UPSC. The date for the test would be announced later if necessary. Travelling & other out of pocket expenses for appearing for the written test will have to borne by the candidates themselves. Candidates are requested to intimate in the candidates' attendance sheet their choice of Centre in which they would like to appear for the test, if considered necessary. No subsequent request for change of Centre will be entertained. While sending the attendance sheet they shd also submit 2 identical copies of their recent photographs (size 5cm x 7cm) approximately. The attendance sheet is enclosed with the information for candidates (Annexure 1).
GOVT. OF GOA, DAMAN & DIU
25. One Asstt Agril Offcr, Gr I, Forest Agril Deptt. (Resvd for ST failing unresvd).
Pay : Rs. 650-1200 Age : Not exceeding 30 yrs. EQ : (i) Master's Deg in Agri or eqv. (ii) 2 yrs exp in Agri res/Dev work/Extension work.

CORRIGENDUM

One Chief Inspector of Boilers and Smoke Nuisances, Labour Department, Delhi Administration, Delhi. Reference Commission's Advt. No. 5 item No. 6 published on 30.1.82. It is notified for general information that the qualifications prescribed are not relaxable at the Commission's discretion. Other conditions remain unchanged

CLOSING DATE FOR RECEIPT OF APPLICATIONS : June 28, 1982 (July 12, 1982 for candidates abroad and in the Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North-Eastern region, Ladakh Division of J & K State & Sikkim).

- For application forms, write to Secretary, Union Public Service Commission, New Delhi-110011 with unstamped self-addressed envelope (23 x 10 cms) giving name of posts, item & Advt. No. or obtain from counter of (a) UPSC, New Delhi on working days; (b) University Employment Bureaux; (c) Secretary, State Public Service Commissions; (d) Office of the Union Territories Administration at Port Blair, Aizawl, Pondicherry, Panaji, Itanagar & Asstt Employment Officer, Kavaratti or from (e) Station Directors, All India Radio, Simla, Leh, Port Blair, Kohima, Imphal, Agartala Aizawl, Pasighat, Tezu, Tawang, Jeypore, Panaji, Silchar, Gauhati & Calicut. For details of posts, candidates may refer to Weekly Employment News also.
- Candidates belonging to SC/ST may also apply for Caste Certificate forms along with application forms.
- Age on 28.6.1982 (age concession for displaced persons, SC, ST & Govt. servants unless stated otherwise).
- Qualifications relaxable for the above posts at Commission's discretion.
- Fee in Crossed Indian Postal Orders for Rs. 8 (Rs. 2 for SC & ST) to be enclosed with application. Candidates abroad may pay fee to Indian Embassy and forward the receipt issued by the Embassy along with the application. Such candidates may apply on plain paper, in respect of recruitment to the posts otherwise than on the basis of examination, if printed application forms are not available. The fee should in no case be enclosed with request for application forms

COMBINED DEFENCE SERVICES EXAMINATION

CORRIGENDUM

Reference Commission's advertisement No. 20 published in newspapers in their issue dated 15th May, 1982, the age limits indicated for Short Service Commission (Non-Technical) course may be read as under "Male candidates born after 1st July, 1960 and before 2nd July, 1964 and NOT Male candidates born after 1st July, 1960 and before 2nd July, 1962 only eligible"

davp 500(71)/82

తమాషా నిజాలు

బోరాన్‌లో తివాచీలు అల్లుతూనే కమరీ ఇబ్రహీం రషీద్ వ్యాపారం కాస్తుగా పెరిగిపోయింది. అతను కొన్ని పాత తివాచీల మీద నాణ్యమైన పూర్వ ప్రదాని అన్వర్ సాదత్ పేర్లు పేశాడు. సాదత్ ఇస్రాయిల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని వ్యతిరేకించే వారంతా ఈ తివాచీలను కొనుక్కుని, వాటి మీద కసితీరా కాళ్ళు తుడుచుకుంటున్నారట.

★ ★ ★

టెస్సీ పత్రికకి 1966 మేలో ఫీజీనుంచి ఒకా విడ ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరంలో తాను ఆ పత్రిక ప్రచురించిన 673వ సంబంధ క్రాస్‌వర్డ్ పజిల్‌ని ఎట్లకేలకు పూర్తి చేయ గలిగానని మహా సంబర పడిపోతూ తెలియజేసింది. ఈ పజిల్‌ను ఆ పత్రిక 1932 ఏప్రిల్‌లో ప్రచురించింది.

పశువుల కాపరి మృతి

నల్గొండ, మే 28:

నల్గొండజిల్లా మోత్కూరు తాలూకా గోనబండ కొత్త పల్లి గ్రామంలో అంజయ్య (12) పశువుల కాపరి కరెంటు స్తంభం తగిలి తగలడంతో అక్కడికక్కడే మరణించారు.



'రంగూన్ రాజా'లో కమలహాసన్

రంగూన్ రాజా

శ్రీ ఆలయమ్మన్ క్రియేషన్స్‌వారి రంగులచిత్రం "రంగూన్ రాజా" బెస్తల జీవితాలకు సంబంధించిన కథ. సముద్ర తీరాన గుడిసెలు వేసుకొని రోజు సముద్రంలోకి నావలలో వెళ్లి చేపలు పట్టితెచ్చి కంట్రాక్టర్ దోపిడీకి గురయ్యే అమాయక బెస్తల దయనీయ గాథను ఇందులో వాస్తవంగా చిత్రించారు. నాటువడవలకు, ఆధునిక మర వడవలకు మధ్య పోటీమూలంగా పాత పద్ధతికి అలవాటు పడ్డవార

నేడు 50 వ రోజు

రోజూ ఉదయం ఆటలు

కంటి ఫిలింస్

మల్లెపందిరి

కలర్ లక్ష్మీఫిలింస్

రచన దర్శకత్వం బృందావన్

నిర్మాత చల్లపెంటయ్య మేనా గోపాలరెడ్డి సమర్పణ రమేష్‌నాయుడు

కెమెరా రూపాఫిలింస్ సంతకల్లు సంగీతం శ్రీలక్ష్మీనాథ్ సికింద్రాబాద్

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి — హైదరాబాద్

రోజూ ఉ. 11-45 వి. ఆట.

— వైజాం: శ్రీ లక్ష్మీచిత్ర.

నేడే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

సుమధురసంగీతం

కె.రాజేశ్వరరావు

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు

సుభాష్ ఎ/సి—హైదరాబాద్ 110-0 2-30 6-00 9-00

ప్యారడైజ్ ఎ/సి—సికింద్రాబాద్ 11-30 3-00 6-30 9-30

తిరుమల ఎ/సి— చాదర్‌ఘాట్ 11-30 2-30 6-00 9-00

అమరావతి 70 ఎంఎం ఎ/సి— లకిడికాపూల్ ఉదయం 11 గంటలకు.

జెమిని ఎ/సి - వరంగల్

శ్రీదేవి పాలమూర్ (ఉదయం ఆటలు మాత్రమే)

ఎన్.టి.ఆర్. నటించిన

శ్రీలక్ష్మీనిలయం

— సుదర్శన్ ఫిలిమ్స్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు

తారకరామా లో: ఉ. 11—15, 2—30, 6—15, 9—00

రాజేశ్వర్ లో: ఉ. 11—00, 2—15, 6—15, 9—15

మీరా, సత్యం లలో: ఉ. 11—45, 2—45, 6—45, 9—45

శ్రీదేవి లో: ఉ. 12—00, 3—00, 6—45, 9—30

శోభన & రామా లలో: ఉ. 11—15, 2—15, 6—15, 9—15



ఖర్చుకు వెరవద్దు

తారకరామా రాజేశ్వర్ శ్రీదేవి శోభన

మీరా శ్రీరమణ సత్యం రాధిక

రామా అలంకార్ కిన్నెరసాని వినోదా

అశోక్ నటరాజ్ డీలక్స్

అడ్వాన్సు బుకింగ్: అన్ని థియేటర్లలోను ప్రతి ఆటకు ఒక గంట ముందుగా. ఇవ్వబడును. — వైజాం: రాజ్యలక్ష్మి.

లక్షరూపాయల పాలఫ్యాక్టరీ నెయ్యి స్వాహా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే 28 : విజయవాడలోని పాల ఫ్యాక్టరీలో సుమారు లక్ష రూపాయలు విలువైన నెయ్యి గల్లంతయిన ఉదంతం తెలియవచ్చింది.

ఈ కుంభకోణంనకి సంబంధించి నలుగురు ఉద్యోగులను సస్పెండ్ చేశారని కూడా తెలిసింది.

గత ఏడాది డిశంబరు నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు గల మధ్య కాలంలో ఒక లక్ష 5 వందల 40 రూపాయల విలువయిన నెయ్యి, లెక్కల మేరకు తరుగు తేలిందని తెలిసింది.

మార్కెటింగ్ ఆఫీసరు, ఆడనపు ఛార్జ్, అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసరు, ఇటీవలే పదోన్నతి చోటికి బదిలీ అయిన అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసరు, సేల్స్ అసిస్టెంట్ సస్పెండ్ అయినవారిలో ఉన్నారని తెలియవచ్చింది.

సేల్స్ అసిస్టెంట్ క్రిందనే ఈ సరుకు ఉంటుందని, నగరంలోని డిపోలకు నెయ్యి అమ్మకానికి పంపే బాధ్యతలు నిర్వహిస్తుంటారని, కొంత కాలంగా ఇక్కడ తరుగు అక్కడ నుంచి, అక్కడ తరుగును ఇక్కడ నుంచి భర్తీ చేస్తూ ఇది బయటపడకుండా చూసుకుంటూ వస్తున్నాడని, కొద్ది రోజుల క్రితం ఈ బండారం బయటపడి చివరకు లెక్కలు తేల్చారని తెలిసింది.

సేల్స్ అసిస్టెంట్ తాను ఈ తరుగునకు బాధ్యుడనని అంటూ వ్రాతపూర్వకంగా యాజమాన్యానికి తెలియజేసి ఉన్నారని, రు. 10 వేలు సొమ్ముకూడా ఫ్యాక్టరీకి జమచేశారని తెలిసింది.

పాల ఫ్యాక్టరీ యాజమాన్యం తమ పై హోదాలపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుస్తోంది.

సేల్స్ అసిస్టెంట్ తానే బాధ్యుడనంటూ వ్రాసి యిచ్చి, కొంత డబ్బు కట్టాక అతడిపై ముగ్గురు అధికారులను సస్పెండ్ చేయడం సిబ్బందిలో కొందరికి నిరుత్సాహం కలిగిస్తున్నదని కూడా తెలిసింది.

మార్కెటింగ్ ఆఫీసరు కొద్ది రోజులుగా సెలవులో ఉన్నారుట.



ఎంతటి అదృష్టం!

విజయవాడలో రైవిన్ కాలువ పై విజయటాకీస్ సమీపాన గల ఈ వంతెన ఇన్ని సార్లు పత్రికలకు ఎక్కడం విశేషమే. ప్రమాదకరమైన ఈ వంతెన పైన రిక్షాలు, స్కూటర్లు, సైకిళ్ల మీద పోయే వారు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్ల వలసిందే. అయితే నగర పాలక సంస్థకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా లేక పోవడం అన్నిటికన్నా విశేషం.

అవినీతికి హద్దులు లేవు

న్యూయార్క్, మే 28 :

ప్రభుత్వ ఉద్యోగాలలో అవినీతి అనేది విశ్వవ్యాప్తమైన పరిణామం. దానికి హద్దులూ లేవు. అమెరికాలో గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఓక్లహామా రాష్ట్రంలో అవినీతిపై ప్రస్తుతం దర్యాప్తు సాగుతున్నది. గత పది నెలల్లో 185 మంది నేరం రుజువైంది. మోసం, పన్నుల ఎగవేత వీరిపై ఆరోపణలు దాదాపు అందరూ తమ నేరాన్ని కోర్టులో అంగీకరించి శిక్షలు పొందారు. మరో పంద మంది పై ఇంకా కేసులు పెట్టవలసి వుందని ఒక ప్రభుత్వ న్యాయవాది చెప్పారు.

అమెరికాలో, ప్రభుత్వ ఉద్యోగాలలో అవినీతి చాలా సాధారణ విషయం పౌరులు కూడా ఈ అవినీతిని పెద్దగా పట్టించుకోరు. ఒకప్పుడు స్థానిక అధికారులు అవినీతికి పాల్పడుతూనే వచ్చారు. ఈ నాలుగేళ్లలో 77 కౌంటీలు (పాంతాలు) వున్నాయి ప్రతి కౌంటికి ముగ్గురు కమీషనర్లతో కూడిన బోర్డు పరిపాలన సాగిస్తుంది.

ఈ కమిషన్ నిర్ణయాలకు ఎదురు లేదనే చెప్పాలి. వివిధ వధశాలకు సామగ్రి సప్లయి చేసే వారి నుంచి పర్సెంటేజి లెక్కన లంచాలు తీసుకోడం మామూలు జిల్లా ప్రభుత్వ ప్రాంతాలకూ బట్టల కూడా తమ అవసరాలకు కమిషనర్ మీద ఆధారపడాలి ఓటింగు ద్వారా కమిషనర్లు ఎన్నికవుతారు కాబట్టి వారిని అదుపులో పెట్టేవారే లేదనవచ్చు.

ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (యఫ్.బి.ఐ). ఇంటర్నల్ రెవెన్యూ సర్వీసు చేతులు కలిపి ప్రస్తుతం ఓక్లహామా అవినీతి కేసులను దర్యాప్తు చేస్తున్నది. ఇదేకాక తాలీయంగానే జరిగింది. ఒక కలవ సప్లయిదారు గురించి రెండు సంస్థలకు సంబంధాలు వున్నాయి. వ్యాపారిని పిలవకపోతే ఆమె తన నేరాన్ని అంగీకరించడమేగాక, అవినీతి పరులైన అధికారులతో భవిష్యత్తులో తన సంభాషణలన్నీ టేపురికార్డు చేయడానికి కూడా అంగీకరించింది. అలాగే ఇతర సప్లయర్లు సహకరించారు.

గత వేసవిలో పదిమంది అధికారులపై తొమ్మిదిలో కేసులు పెటినపుడు తొమ్మిదిమంది నేరం అంగీకరించారు. ఒకరు మాత్రం ఒప్పుకోలేదు. జడ్జి అతనికి 20 ఎళ్ళ జైలు శిక్ష విధించారు.

దానితో అవినీతిపరులైన అధికారులు తప్పించుకోలేరు అని తర్వాత కేసు మోపబడిన ప్రతి అధికారి నేరాన్ని అంగీకరిస్తూ తక్కువ శిక్షతో బయటపడ్డారు. ఇలామంది అధికారులు ముందుగానే రాజీనామా చేశారు. కమీషన్ల రాజీనామాలవల్ల అనేక కౌంటీల్లో పదవులు జరిపి కొత్త వారిని ఎన్నుకున్నారు.

'తెలుగుదేశం' అన్ని వర్గాలకి ప్రాతినిధ్యం వహించలేదు'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మే28: ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంపార్టీ పెట్టవలసిన అవసరం కన్పించడంలేదని, ఆ పార్టీ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రతినిధిగా నిలబడలేకపోవచ్చునని జనతా పార్టీ ప్రధానకార్యదర్శి పార్లమెంటు సభ్యుడు శ్రీ రవీంద్రవర్మ అనుమానం వెలిబుచ్చారు.

తమిళనాడు ఎక్స్‌ప్రెస్‌లో ఢిల్లీ నుంచి వచ్చిన శ్రీ వర్మ రైల్వేస్టేషనులో వద్ద కార్యకర్తలతోమాట్లాడుతూ జూన్ 2వ వారంలో కోస్తాజిల్లాల్లో పర్యటిస్తామని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో సెప్టెంబరు అక్టోబరులో ఎన్నికలు జరుగగలవని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఎన్నికలకు రాష్ట్రంలో పార్టీని సిద్ధంచేయాలని ఆయన కోరారు. 1985నాటికాంగ్రెస్ (ఐ)కి జనతా మాత్రంజాతీయప్రత్యామ్నాయం కాగలదని శ్రీ వర్మ చెప్పారు.

భవిష్యత్తులో విలీన రాజకీయాలకున్నస్తి చెప్పవలసినపరిస్థితులు వస్తాయని నొక్కి చెప్పారు.

రాష్ట్రపతి ఎన్నికలో సమిష్టి అభ్యర్థి గురించి అడిగిన ప్రశ్నకుఇంతవరకు ఆ విషయం ఆలోచించలేదని శ్రీ వర్మ అన్నారు. నెలాఖరులో జరిగే పార్టీ జాతీయకార్యవర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకోవడతాయని ఆయన చెప్పారు.

నగర పార్టీ అధ్యక్షుడు శ్రీ వై. వి. రామమంతరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీ టి. కె. చిన్నచంద్రపాల్ పలువురు కార్యకర్తలు స్వాగతం చెప్పారు.

తెలుగుదేశం అవసరం: డి.వి.ఎస్. రాజు వివరణ

తాడేపల్లిగూడెం, మే 28 : ప్రస్తుత కాలమాన పరిస్థితిని చూసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతిలో అవినీతి అంచనాలు పెచ్చు పెరిగిపోయాయని, తెలుగుదేశం పరిశీలకులుగావ్యవహరిస్తున్న సినీ నిర్మాత శ్రీ డి.వి.ఎస్. రాజు తాడేపల్లిగూడెంలో తెలుగుదేశం కార్యకర్తలు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటూ తెలియజేశారు.

తెలుగుదేశం జిల్లా అర్గనైజర్ మాజీ శాసనసభ్యుడు శ్రీ కుంటముక్కల బుచ్చిరాయుడు (కొవ్వూరు) మాట్లాడుతూ అక్షరక్రమములో ఆంధ్ర రాష్ట్రము మొదటిదే అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలలో మాత్రం వెనుకబడియున్నదని, ప్రభుత్వం తరపున భారీపరిశ్రమలు ఏపీ ఆంధ్రరాష్ట్రములో లేవని, దీని కారణంగానే నిరుద్యోగ సమస్య పెద్ద సమస్యగా ఉన్నదని, అన్నారు. ఉన్న నదీ జలాలను సరిగా వినియోగించుకోలేకపోతున్నామని ఎస్కేపేటు, స్లాసింగ్ లేకుండానే పోలవరం ప్రాజెక్టుకింకుస్థాపన జేయడం ప్రభుత్వం ప్రజలను మోసంచేయడమే నని ఆయన విమర్శించారు. ఆంధ్రమంత్రుల వ్యయాలు బడ్జెట్‌లో 10 కోట్లువరకూ దుర్వినియోగపరుస్తున్నారని ఆయన ఆలోచించారు. పశ్చిమ గోదావరి జిల్లా కనీ ఎస్ శ్రీ కె. రామకృష్ణంరాజు (నరసాపురం), తాడేపల్లిగూడెం తాలూకా కన్వీనరు శ్రీ కర్రి సీతారామయ్య, తణుకు తాలూకా కార్యకర్త శ్రీ సోమరాజు, ఇంకా అన్ని వర్గాలకు చెందిన కార్యకర్తలు ఉపన్యసించారు. (కం.)

కామందుల పెద్దమనే గ్రామకర్తలు - కర్షకుల ఆత్మబలమే శ్రీరామరక్షలు

సురేష్ ఎంటర్‌ప్రైజెస్ అతిత్వరలో!

గ్రామకర్షకులు

అమెరికాపై అర్జెంటైనా అలక

న్యూయార్క్, మే 28 :

ఫాక్‌లాండ్స్ వివాదంలో బ్రిటన్‌కు అమెరికా మద్దతు ఇస్తున్నందుకు నిరసనగా వాషింగ్టన్ కేంద్రంగావున్న ఇంటర్ అమెరికన్ డిఫెన్స్‌బోర్డ్ (అమెరికా ఖండంలో వివిధ దేశాల మధ్య రక్షణకు సంబంధించిన సమస్యలు చెలరేగినప్పుడు మండలి) నుంచి తన సైనిక ప్రతినిధి వర్గాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు అర్జెంటైనా ప్రకటించింది.

ఏనాడూలేని అమెరికా సైనిక శిక్షణ వంతనుంచి తమ సైనిక అధికారులను ఉపసంహరిస్తున్నట్లు కూడా అర్జెంటైనా విదేశాంగమంత్రి తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం వున్న వివిధ సంబంధాల గురించి పునరాలోచన జరుగుతున్నట్లు ఆయన చెప్పారు.

వెనక్కి తిరిగి వచ్చిన విమానం

బొంబాయి, మే 28 :

గల్ఫ్‌లోషార్జాకు బయలుదేరిన విమానం సాంకేతిక లోపంమూలంగా 65 నిలకే తిరిగి వెనక్కి వచ్చేసింది. అందులో 117 మంది ప్రయాణీకులున్నారు అంతా క్షేమంగా వున్నారని ఎయిర్ ఇండియా ప్రతినిధి చెప్పారు.

అరుణ్ శౌరీకి వరల్డ్ ప్రెస్‌రివ్యూ సత్కారం

న్యూయార్క్, మే 28 :

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ అరుణ్ శౌరీ ఈ ఏడాది "అంతర్జాతీయ సంపాదకుడు"గా వరల్డ్ ప్రెస్ రివ్యూ గుర్తించింది. ఈ మాస పత్రిక ఈ సత్కారం గురించి ప్రకటిస్తూ శ్రీ శౌరీ వ్రాయించిలో కెల్లా అతి విశాలమయిన ప్రజాస్వామ్యంలో పత్రికారచనలో సాహసం చొరవ స్వేచ్ఛాపాలితు పాతుల దర్యాప్తు దోరణులను ప్రవేశపెట్టారని ప్రశంసించింది.

శ్రీ శౌరీ స్వయంగా దర్యాప్తు చేసి బయట పెటిన కుంభకోణాలలో అంతులేని పన్ను, న్యాయమూర్తుల బదిలీ, తగల్పూరు కళ్ళకు అంధులను చేయడం ఈ మూడు ముఖ్య అయినవిగా ప్రెస్ రివ్యూ పేర్కొన్నది.

ఇటీవలే ఎక్స్‌ప్రెస్‌కు చెందిన శ్రీ ముల్గాంకర్‌కు స్టేట్స్‌మాన్‌కు చెందిన శ్రీ విషాట్ సింగ్‌కు మారో నలుగురు విదేశ జర్నలిస్టులకు ఈ గౌరవందక్కింది.



Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna. Phones : 36992, 35867.